ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారం, డిసెంబర్ 22, 2001

11శా. స. VI స. వాల్యూం -- III నంబరు -- 4

శకసంవత్సరము - 1923, పుష్యం - 1

*SATURDAY, THE 22th DECEMBER, 2001*

**11 L.A. VI S. VOL-- III No. 4**
**1 - paush , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము : నాల్గవరోజు )
## శనివారము, డిసెంబర్ 22, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

---

**22.12.2001**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా కార్యక్రమము
7. లఘు చర్చ

    వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురించి

-------

## సభా కార్యక్రమము

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding failure of State Government in offering minimum support price to agriculture produce and resolving the problems pertaining to farming community, Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding failure of State Government in offering minimum support price to agriculture produce and resolving the problems pertaining to farming community and Adjournment Motion given notice of by Sri K.Chandrasekhara Rao and others regarding failure of State Government in offering minimum support price to agriculture produce and resolving the problems pertaining to farming community have been dis-allowed.

SRI K.R. SURESH REDDY: It is a very important issue, Madam.

మేడమ్ స్పీకర్: ఈ అంశం షార్ట్ డిస్కషన్‌క్రింద ఆల్‌రెడీ ఎజెండాలో ఉన్నది. సభ్యులందరూ సహకరిస్తే మనం షార్ట్ డిస్కషన్ క్రింద డిస్కస్ చేయవచ్చు. క్వశ్చన్ అవర్ 9.30కు అవుతుంది, 304 మరియు రూల్ నంబర్.74 క్రింద డిస్కషన్ అయిపోయిన తరువాత మనం దీనిని కూడా ఈరోజు డిస్కస్ చేయవచ్చు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ): షార్ట్ డిస్కషన్ క్రింద ఈరోజు ఈ సబ్జక్ట్ ఎట్లా వస్తుంది? మేము ఎంతో బాధపడి ఈ ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ నోముల నరసింహయ్య: ఇది అత్యవసరమని అఖిలపక్ష సమావేశంలో కూడా చెప్పాము.

MADAM SPEAKER: It is very much there in the Agenda. Let us discuss.

( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు ''చెరకు పంటకు సహాయధర ప్రకటించాలి'', '' రైతుల ఆత్మహత్యలన్నీ సర్కారీ హత్యలే'', ''స్వర్ణాంధ్రప్రదేశ్ బూటకం, మరణాంధ్రప్రదేశ్ నిజం'' మొదలగు వాక్యాలు వ్రాసి ఉన్న ప్లేకార్డ్స్ డిస్ప్లే చేశారు )

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: ఎజెండాలో నాలుగు రోజులనుండి ఉంది. వారు చాలా మొండి వైఖరి అవలంభిస్తున్నారు.

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం): అధ్యక్షా, మేము రెడీగా ఉన్నాము, డిస్కస్ చేద్దాము...............................

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు): రైతులకు ఇచ్చే మద్దతు ధర విషయంపై కూడా మీరు ఇలా కేకలు వేస్తే ఎట్లా? ఛీఫ్ విప్‌గారు తాము రెడీగా ఉన్నామని చెబుతున్నారు, ఎజెండా ప్రక్కనపెట్టి డిస్కస్ చేద్దాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల): అధ్యక్షా, This issue has been agitating the minds of all the Members. మొదటిరోజునుండి ఇది ఎజెండాలో వస్తోంది, లిస్ట్ అవుతోంది. ఏ రోజూ డిస్కషన్‌కు మాత్రం రాలేదు. ఈ విధంగా ప్రతిరోజు జరుగుతోంది కాబట్టి ఇంత ముఖ్యమైన సమస్యపట్ల మనం స్పందించటంలేదని ప్రజలు అనుకోవటానికి అవకాశం ఉన్నది. మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. కనుక 304, కాల్ ఎటన్షన్‌లు వెనక్కు నెట్టి క్వశ్చన్ అవర్, జీరో అవర్ అయిన వెంటనే ముందుగా దీనిపై డిస్కస్ చేద్దాము. టైమ్ మిగిలితే మిగిలినవి టేకప్ చేయవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ''మీ ఇంటికి వస్తే ఏమి ఇస్తావు, మా ఇంటికి వస్తే ఏమి తెస్తావు'' అనే పద్ధతిలో ఇది ఉన్నది. నిన్న కాల్ ఎటన్షన్ తీసుకోమంటే కాదని, మెంబర్స్ రైట్ అని అన్నారు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: నిన్న శుక్రవారం, ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ ఉంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నిన్న శుక్రవారం, ఈరోజు శనివారం, మాకు అవన్నీ తెలుసు. మొత్తం ఎజెండాను మనం ఫిక్స్‌చేసుకున్నాము. ఈ సబ్జెక్ట్స్ నిన్న మాట్లాడాలని అనుకున్నాము, వేరే సభ్యులు అందుకు కాదని వేరే అంశాన్ని మాట్లాడారు. నేను ఆర్గ్యూ చేస్తే ఎందుకు అలా ఆర్గ్యూ చేస్తావని అన్నారు. నిన్నటి 304, కాల్ ఎటన్షన్‌లు ఈరోజు ఎజెండాలో వచ్చాయి. ఈ రోజు కూడా తీసుకోవద్దంటున్నారు. ఉన్న ఎజెండాకు కట్టుబడి ఉండండి. లేదంటే ఇప్పుడు హౌస్ ఎడ్‌జర్న్ చేయండి. అందరం కలసి మరొకసారి సమావేశమై ఏ సబ్జెక్ట్ ఎప్పుడు డిస్కస్ చేయాలో నిర్ణయిద్దాం. ఛైర్‌లో ఉన్నవారు ఫర్మ్‌గా ఒక డెషిషన్ తీసుకోవాలి. బి.ఎ.సి. ఎజెండా మాకు సప్లై చేశారు. ఆ ఎజెండాలో ఏయే సబ్జెక్ట్‌లు ఏవిధంగా వస్తాయో ఉన్నది. ఒక ఎజెండా అనుకున్న తరువాత దానికి కట్టుబడకుండా ప్రతిసారీ క్వశ్చన్ అవర్‌ను హరిస్తుంటే ఎట్లా? మీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోండి. రోజూ ఈవిధంగా చేయటం సరైన పద్ధతి కాదు. రాజశేఖరరెడ్డిగారికి, నరసింహయ్యకు నా రిక్వెస్ట్ ఏమంటే ప్రొటెస్ట్, మిగిలినవన్నీ ఒక పద్ధతి ప్రకారం చేయాలి. క్వశ్చన్ అవర్ ముందు కండక్ట్ చేసుకోవాలి. కనీసం క్వశ్చన్ అవర్‌నైనా సద్వినియోగం చేసుకోవాలి. కాన్‌స్టిట్యుయెన్సీలకు సంబంధించిన విషయాలు, ప్రజలకు సంబంధించిన విషయాలు ఎన్నో ఉన్నాయి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: కాంగ్రెస్ పార్టీవారికి ఎట్లా నడుచుకోవాలో వేరేవారు చెప్పాల్సిన అవసరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఎన్నో అవకతవకలు జరిగాయి, వాటిని అడగాలి. అవన్నీ డిస్కస్ చేయకుండా చేస్తున్నారు. క్వశ్చన్ అవర్ ముందు తీసుకోండి, ఆ తరువాతనే మిగిలినవి ఏవైనా ఎలౌచేయండి. ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ కూడా క్వశ్చన్ అవర్ తరువాతనే ఉండేట్లు నిర్ణయం చేస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రికల్): రాజశేఖరరెడ్డిగారు, ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. సభా సమయం వృథా అవుతుందని వారు చెప్పారు. ''అందరూ శాఖాహారులే, కాని రొయ్యలకట్ట మాయం అయినది''. మీరు ఇచ్చిన రూలింగ్ ప్రకారం, It is clearly mentioned in the Rules book. రైతులకు కనీస మద్దతు ధర కల్పన విషయంలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఇది చాలా ప్రాధాన్యత కలిగిన విషయం. 304, కాల్ ఎటన్షన్‌లు కూడా ప్రాధాన్యత కలిగినవే. రైతులకు సంబంధించిన విషయానికి ముఖ్య ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నది. తమరు ఒక నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండటానికి సిద్ధంగా ఉన్నాము. అయితే రైతులకు కనీస మద్ధతు ధర కల్పన విషయానికి ముఖ్యమైన ప్రజా ప్రాధాన్యత ఉందనే విషయాన్ని గమనించండి.
ఉ.8.40

మేడమ్ స్పీకర్: మొదటి గంటలోపల అంటే తొమ్మిదిన్నరకల్లా క్వశ్చన్ అవర్ అయిపోవాలి. కాని అలా అయిపోవడం లేదు. తొమ్మిదిన్నర నుండి సింగిల్ స్లిమెంటరీలు తీసుకున్నప్పటికీ క్వశ్చన్ అవర్ పూర్తయ్యేటప్పటికి పది గంటలు దాటిపోతున్నది.రూల్ 74కు 20 నిమిషాలు, 304కు 45 నిమిషాలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆవిధంగా జరగడం లేదు. మనం నిర్ణయించుకున్న ప్రకారం కేటాయించిన టైమ్ లోపల పూర్తి చేసుకున్నట్లయితే షార్ట్ డిస్కషన్స్ కూడా వచ్చివుండేవి ఏ ఇస్యూకు ఎంత టైమ్ తీసుకోవాలన్నది మనం ఐడెంటిఫై చేసుకున్న ప్రకారం సభ్యులందరూ సహకరించినట్లయితే అజెండా ప్రకారం పూర్తి చేసుకోగలుగుతాము. కాబట్టి అందరూ అజెండా పూర్తి చేసేవిధంగా సహకరించవలసిన అవసరముంది.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రజా సమస్యలను లేవనెత్తినప్పుడు సమాధానం చెప్పడానికి గవర్నమెంటు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఇప్పుడూ చెబుతున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజశేఖర రెడ్డి గారు ఎమ్.ఎస్.పి. కావాలని అడిగారు. వారడిగిన విధంగా దానిని అజెండాలో ఉంచడం జరిగింది. దానిని అజెండాలో ఉంచినప్పటికీ అది చర్చకు రావడం లేదంటే ప్రతిరోజూ పది నిమిషాలో, పావుగంటో అడ్జర్న్‌మెంట్ మోషన్ కోసం పట్టుపట్టడం వల్ల అజెండాలో పొందుపరచినప్పటికీ రాకపోవడం వల్ల ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. కాబట్టి గౌరవ సభ్యులందరూ అజెండాకు కట్టుబడి ఉన్నట్లయితే ఏ రోజు అజెండా కార్యక్రమాలు ఆ రోజుకు చర్చకు వచ్చే అవకాశముంటుంది. పైగా ఇక్కడ ఒక టెక్నికల్ పాయింట్ ఏమిటంటే నిన్న గౌ.ప్రతిపక్షనాయకులు శ్రీ రాజశేఖం రెడ్డి గారు గౌ.సభ్యులు శ్రీ ఇంద్రసేనారెడ్డి గారికి పోలీసులు ఇచ్చిన గులాబి పువ్వును సభలో ప్రదర్శించినప్పుడు దానికి గౌ.సభాధ్యక్షురాలి అనుమతిని తీసుకున్నారా అని అభ్యంతరం వ్యక్తం చేశారు. గౌ. రాజశేఖర రెడ్డి గారికి సభా సాంప్రదాయాలు, రూల్స్ అన్నీ బాగా తెలుసు కాబట్టి ఆ విధంగా అభ్యంతర పెట్టారు. ఆవిధంగా అన్నీ తెలిసిన వారు మొన్న తమ సభ్యులు సభలో ప్లే కార్డ్స్ ప్రదర్శించడానికి తమ అనుమతి తీసుకోలేదు. ఈరోజు కూడా వారి సభ్యులు తమ అనుమతి లేకుండా సభలో ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తున్నారు. తెలియకుండా తప్పు చేస్తే ఫరవా లేదు కాని తెలిసుండీ తప్పు చేయడం అనేది చాలా తప్పు. ఇక ఈ ఎమ్.ఎస్.పి. ఇస్యూ అనేది గత మూడు రోజుల నుండి అజెండాలో వస్తూనే ఉంది.దానిమీద డిస్కషన్‌కు గవర్నమెంట్ కూడా సిద్ధంగా ఉంది. అయితే దాని మీద వారికి ఇంటరెస్ట్ లేదని క్లియర్‌గా తెలుస్తూనే ఉంది. అజెండాలోని ఇస్యూ మీద మళ్లీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం అనేది సాంప్రదాయాలకు విరుద్ధం. ఈ విధంగా ప్రతిరోజూ క్వశ్చన్ అవర్‌ను టేకప్

చేయకుండా ఉండడం కోసం రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించడం మంచిపద్ధతి కాదు. క్వశ్చన్ అవర్ తరువాత ఈ ఎమ్.ఎస్.పి. టేకప్ చేద్దామని తమరు నిర్ణయిస్తే దానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తమరు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాం.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత నా ఛేంబర్స్‌లో ఫ్లోర్ లీడర్లతో చర్చించి నిర్ణయం తీసుకుందాం. నౌ క్వశ్చన్ నెం.1577 మినిస్టర్ ఫర్ ఆర్ అండ్ బి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నెల్లూరు ప్రధాన బైపాస్ రోడ్డును మలేసియా కంపెనీ వేయుట

ప్రశ్న నెం.21 (1577)

శ్రీ కె.కోటేశ్వర రావు ( మధిర) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నెల్లూరు మెయిన్ బైపాస్ రోడ్డును వేసే పనిని జాతీయ రహదార్ల అథారిటీ బి.ఓ.టి.ద్వారా మలేషియా కంపెనీక ఇచ్చిన మాటవాస్తవమేనా?

ఆ) రోడ్లను వేయడానికి సదరు కంపెనీకి భూమిని అప్పగించుటలో భారత జాతీయ రహదార్ల అథారిటీ (ఎన్.హెచ్.ఎ.ఐ) విపరీతమైన జాప్యం చేస్తున్నమాట వాస్తవమేనా?

ఇ) అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):**

అ) అవునండీ. అయితే దరిమిలా ఈ పనిని రద్దుచేయడమైనది.

ఆ) లేదండీ. సదరు కంపెనీకి ఎన్.హెచ్.ఎ.ఐ. భూమిని స్వాధీనం చేసే విషయంలో ఎట్టి జాప్యం జరగలేదు. వాస్తవానికి సదరు కంపనీ అవసరమైన అంశాలను సమీకరించుకోలేకపోయింది. వారు 15-4-2001 తేదీ నాటికి పనిని ప్రారంభించగలమని వాగ్దానం చేశారు. అయితే వారు ఆ తేదీ నాటికి పనిని ప్రారంభించలేదు. అందుచేత ఆ పనిని రద్దుచేయడమయినది.

ఇ) అవసరంకాగల భూమిని నెల్లూరు ఆర్ అండ్ బి (ఎన్.హెచ్. డివిజన్), ఇ.ఇ., ఎన్.హెచ్.ఎ.ఐ. వారికి అప్పగించటం జరిగింది. ఎన్.హెచ్.ఎ.ఐ. వార్షిక ప్రాతిపదికన బి.ఓ.టి.పై 4 లేన్‌ల కాజ్‌వేని నిర్మించాలని ఈ ప్రతిపాదనలను మార్చుచేసింది. టెండర్లను పిలవడమైనది. అవి ఎన్.హెచ్.ఎ.ఐ.కి 7-1-2002వ తేదీ నాటికి అందవలసి ఉన్నది.

శ్రీ కె.కోటేశ్వర రావు: అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ నెల్లూరు బైపాస్ రోడ్డు వర్క్‌ను మలేసియా కంపెనీకి ఇచ్చి దరిమిలా క్యాన్సిల్ చేశామని చెప్పారు. ఆ పనికి తిరిగి టెండర్స్ కూడా పిలవడం జరిగిందని చెప్పారు. ఆ పనికిఅవసరమైన భూమిని స్వాధీనం చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఈ పనిని ప్రారంభించి పూర్తి చేసిన తరువాత దానికి సెపరేట్‌గా టోల్ వసూలు చేస్తారా లేక ఇన్ని సంవత్సరాలుగా బి.ఒ.టి. క్రింద టోల్ వసూలు చేసే కార్యక్రమాన్ని తీసుకోబోతున్నారా? తడ నుండి దాదాపు రు700 కోట్లతో సెకండ్ రోడ్డును చేపట్టి దానిని కూడా బి.ఒ.టి. క్రిందకు తీసుకువచ్చి టోల్ వసూలు చేస్తారా లేక

నీటన్నిటికి కలిపి టోల్ వసూలు చేసే ఆలోచన ఏమైనా ఉందా లేక ఎక్కడికక్కడ టోల్ వసూలు చేసే కార్యక్రమాన్ని చేసట్టే ఆలోచన ఉందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, ఈ వర్క్‌కు గతంలో రు.85 కోట్లతో ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ప్రస్తుతం దానిని రివైజ్ చేసి కాజ్‌వేస్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేసి రు.146 కోట్లకు టెండర్లను పిలవడం జరిగింది. 3 సంవత్సరాలు కన్‌స్ట్రక్షన్ పీరియడ్‌గా ఇవ్వడం జరిగింది. దీనికి టెండర్స్ కాల్‌ఫోర్ చేశారు.ఈ నెలలో టెండర్లను రిసీవ్ చేసుకోవలసి ఉంది. ఈ వర్క్ మీద మన కంట్రోల్ ఏమీ ఉండదు. ఇది National Highways Authority of India వారి ఆధీనంలో ఉంటుంది. ఈ ఇన్‌ఫర్మేషన్ వారి నుండి తెప్పించి ఇవ్వడం జరిగింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు)ః అధ్యక్షా, నెల్లూరులో బైపాస్ రోడ్డుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ బైపాస్ రోడ్డు మాత్రమే కాకుండా పెన్నా రివర్ మీద సెకండ్ బ్రిడ్జి నిర్మించవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఉన్నటువంటి బ్రిడ్జి చాలా పాతది. అది 1956లో నిర్మించబడినట్టిది. దానికి దాదాపు 6.63 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునే సామర్థ్యం ఉంది. కాని సోమశిల రిజర్వాయర్ నుండి నీరు రావడం ప్రారంభమైన తరువాత వర్షాలు, వరదల వల్ల వచ్చిన నీరంతా ఈ వారధిని తాకుతూ ప్రవహించడం వల్ల అది బలహీనమైపోయే ప్రమాదం ఏర్పడింది. గతంలో ఆ బ్రిడ్జి మీద ప్రతి రోజూ ఐదు నుండి పది టన్నుల లోడ్‌సామర్థ్యం గల లారీలు ప్రయాణం చేసేవి. అటువంటిది ఈనాడు 20 నుండి 60 టన్నుల లోడ్ సామర్థ్యం గల లారీలు ప్రయాణం చేయడం వల్లనూ ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల ఆ బ్రిడ్జి పూర్తిగా తూట్లు పడిపోయి మరింత బలహీనపడి పోయింది. it is the very high time. కాబట్టి అక్కడ రెండవ బ్రిడ్జి కూడా నిర్మించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా నేషనల్ హైవే-5 మీద ఉన్నటువంటి పెన్నా బ్రిడ్జి రోడ్డు కొంత కట్ అయిపోయినందువల్ల నెల్లూరు నుండి ఇతర రాష్ట్రాలతో ఉన్న రోడ్డు సంబంధాలు కూడా తెగిపోయాయి. ప్రక్కనే ఉన్న ఒరిస్సా రాష్ట్రంతో రోడ్డు సంబంధం గల రోడ్లలో ఇదిఒక్కటే నడిమధ్యన ఉన్నటువంటి రోడ్డు. దానిని టేకప్ చేయవలసిన అవసరముంది. దానికి కావలసిన జంగిల్ క్లియరెన్స్, టెక్నికల్ క్లియరెన్స్ కూడా ఇచ్చారు. అయితే ఈరోజు వరకు కూడా ఆ రోడ్డును ఇంకా ప్రారంభించలేదు. కాబట్టి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఈ రోడ్డును పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని మనవి చేస్తున్నాను.
ఉ 8.50

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)ః అధ్యక్షా, బైపాస్ రోడ్స్, అదే విధంగా ఫోర్ లైన్స్ ఏర్పాటు చేస్తున్న సందర్భంలో చాలా ప్రాంతాలలో ఇళ్లు కట్ చేస్తున్నాం . దీని వల్ల నష్టపోతున్న వారిలో కాస్త ధనికులున్నారు, మరి కొంతమంది పేద ప్రజానీకం కూడా వున్నారు. ఇప్పుడు శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వరకు వేస్తున్న ఫోర్ లైన్స్ రోడ్ వల్ల రణస్థలి, శ్రీకాకుళం లలో చాలా ఇళ్లు పోతున్నాయి. అందుకు గాను ఇళ్లు పోయిన ధనికులకు కాంపెన్సేషన్ ఇస్తున్నారు. అదే విధంగా ఇళ్లు పోయిన పేద ప్రజలకు ఆల్టర్‌నేటివ్‌గా సీలింగ్ భూములు లేదా ల్యాండ్ అక్వైర్ చేసి గాని సైట్స్ ఇవ్వవలసిన అవసరం వుంది. ఈ విధంగా ఇచ్చే ప్రపోజల్ గతంలో కూడా ప్రభుత్వం వద్ద వుంది. కావున ఆర్ అండ్ బి మంత్రిగారు ఇళ్లు పోయిన పేద ప్రజలకు సైట్స్ ఇచ్చే విషయంలో చర్యలు తీసుకుంటారా? లేదా? దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, వివేకానందరెడ్డి గారు అడిగిన బ్రిడ్జి కూడా రూ.146 కోట్లు ఖర్చు చేస్తున్న బైపాస్ రోడ్స్ క్రిందే వస్తుంది. రేపు పిలుస్తున్న టెండర్స్‌లో దీన్ని ఇన్‌క్లూడ్ చేశారు. సూర్యనారాయణ గారు పేదలకు ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేయడం గురించి అడిగారు. ప్రభుత్వ పక్షాన వారిని ఫెసిలిటేట్ చేసి, ఎవ్వరికీ నష్టం కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః అధ్యక్షా, రణస్థలిలో అదే విధంగా మీ నియోజకవర్గమైన ఎచ్చెర్ల లో రెండు సార్లు ఇళ్లను కట్ చేశారు. మొదటిసారి చేస్తే వాళ్లు రెక్టిఫై చేసుకున్నారు, మళ్లీ ఇపుడు ఫోర్ లైన్స్ వస్తున్నందున ఇళ్లను కొట్టేయడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో బాగా డబ్బున్న వారికి కాంపెన్సేషన్ ఇవ్వవచ్చు, లేదా వాళ్లే ఏదైనా ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేసుకుం టారు. కాని పేదప్రజలకు, ముఖ్యంగా కాకా హోటల్స్ వారు ఈవిధంగా ఇళ్లు పోవడం వల్ల చాలా దెబ్బ తింటున్నారు. అటువంటి వారికి సైట్స్ ఇచ్చే ప్రతిపాదన గతంలో కూడా వుంది కాబట్టి దీన్ని గురించి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, పట్టా భూములున్న వారికి, పక్కా ఆస్తులు వున్న వారికి ప్రభుత్వ పరంగా కాంపెన్సేషన్ ఇస్తున్నాం . రోడ్ వైడెనింగ్‌లో ఇళ్లు పోయిన పేద ప్రజలు నష్టపోకుండా వారికి ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేస్తున్నాం.

## నగరంలోని దేవాలయాల ఆస్తులను లీజు కిచ్చుట

ప్ర. సెం . 22(2868)

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) – గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) నగరంలోని ఆవులమంద, సోమసుందరం వీధి, మహంకాళి వీధి, జనరల్ బజార్, రాణిగంజ్, టోబాకో బజార్, పాన్ బజార్, కలాసి గూడ మొదలగు ప్రదేశాలలో వున్న దేవాలయాల ఆస్తులను నామమాత్రపు మొత్తాలపై కౌలుకు ఇస్తున్నందువల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతున్న విషయం నిజమేనా?
ఆ) అయితే, ఆ విషయంలో తీసుకంటున్న చర్య ఏమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి . శివరామరాజు):**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. కె. లక్ష్మణ్ః మేడమ్ స్పీకర్, జంటనగరాలలో నడిబొడ్డులో గల జనరల్ బజారు ప్రాంతంతోబాటు దాదాపు 16 చోట్ల కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు, 12వేల చదరపు అడుగులకు పైగా వున్నటువంటి ఈ దేవాలయాల స్థలాలకు సంబంధించి నామమాత్రపు అద్దె వసూలు చేస్తున్నారంటే కాదని మంత్రిగారు చెప్పారు. వాస్తవంగా నగరంలో దేవాదాయ శాఖకు సంబంధించి మొత్తం 1100 ఆలయాలుంటే అందులో 900 ఆలయాలకు ఈనాడు వెయ్యి కోట్ల రూపాయల ఆస్తులున్నాయి. ఈ జనరల్ బజారు, ఆవులమంద వీధి తదితర 16ప్రాంతాలలో వున్నటువంటి 1339 చదరపు అడుగులలో 19 గృహాలు, మూడు దుకాణాలుంటే, వాటికి నామమాత్రపు అద్దెగా నెలకు కేవలం రూ. 4700లు మాత్రమే వసూలు చేస్తున్నారు. ఈరోజు ఆ ఆస్తులు కొన్ని కోట్ల రూపాయల విలువైనవి. 12వేల చదరపు అడుగులకు పైగా వున్నటువంటి ఈ స్థలానికి రూ.70వేలు మాత్రమే వస్తోంది. ఇటీవల సుప్రీంకోర్టు ఈ విషయానికి సంబంధించి స్పష్టమైన తీర్పు, ఆదేశాలు ఇచ్చింది. దాని మేరకు అద్దె పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? లేదా? లేకపోతే ఎంతో విలువైన ఆస్తులకు సంబంధించి వంద రూపాయల అద్దె తీసుకునే విషయం హైదరాబాదు నగరంలో సాధ్యమేనా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, లక్ష్మణ్‌గారు చెప్పిన ఏరియాలో మహంకాళీ టెంపుల్, లక్ష్మీనారాయణస్వామి టెంపుల్ మరియు వేణుగోపాలస్వామి టెంపుల్ అనే మూడు టెంపుల్స్ వున్నాయి. వీటి ఆస్తిపాస్తులు 11 ప్రదేశాలలో వున్నాయి. ఈ 11 ప్రదేశాలలో గౌరవ సభ్యులు చెప్పిన దానికంటె ఇంకా ఎక్కువగానే అద్దె వస్తోంది. అద్దె గొప్పగా వస్తోందని నేను అనడం లేదు. ఖచ్చితంగా నామమాత్రపు అద్దె వస్తోంది. సిటీలో షేబొడ్డున వున్న ఆస్తుల ద్వారా మీరు చెప్పినట్లు కొన్ని వేల కోట్ల రూపాయలు అద్దె రూపేణా రావాలి. 11 ప్రదేశాలలో రెసిడెన్షియల్ -డొమెస్టిక్ పర్పస్ కోసం వుపయోగించే వారినుంచి నెలకు రూ. 9006లు, కమర్షియల్ పర్పస్ వారి నుంచి రూ. 9310లు నెలకు అద్దె వస్తోంది. డొమెస్టిక్ పర్పస్‌కు సంబంధించి 44మంది ఆక్యుపెంట్స్, కమర్షియల్ పర్పస్‌కు సంబంధించి 89మంది మొత్తం 133 మంది ఆక్యుపెంట్స్ వున్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి లీజుకు ఇచ్చే పద్ధతిలో వారినుంచి మొత్తం రూ.99,00,316లు వస్తోంది.

గౌరవ సభ్యులకు నేను సవినయంగా మనవి చేసేదేమంటే లక్ష్మీనారాయణస్వామి టెంపుల్‌కు 1996లో రూ.40,658 వచ్చింది, 1999లో అది రూ.53,931లకు పెరిగింది. ఈ టెంపుల్‌కు 1996లో రూ. 40,658లు వస్తే, 1999-2002 కాలంలో మూడు సంవత్సరాలకు ఒకసారి లీజుకు ఇచ్చే పద్ధతిన అది రూ.74వేలకు పెరిగింది. అదేవిధంగా మహంకాళీ టెంపుల్‌కు సంబంధించి ఆనాడు రూ. 5,865లు వస్తే ఈరోజు అది రూ. 12,669కు పెరిగింది. అలాగే వేణుగోపాల స్వామి టెంపుల్‌కు 1996లో రూ. 46,517లు వస్తే ఈరోజు అది రూ. 87,136 వరకు వచ్చింది. అతి తక్కువగా పెంచుకుంటూ మూడు సంవత్సరాలకు ఒకసారి లీజుకు ఇచ్చే పద్ధతి వల్ల ఈరోజు మొత్తం రూ.99,00,316లు వస్తోంది.

ఈ సిటీలో వున్న దేవాదాయ శాఖ ఆస్తిపాస్తులు సరిగా లెక్కవేసుకుంటే రాష్ట్రంలో వున్న అయిదు జిల్లాల కన్న ఎక్కువ ప్రాపర్టీసే వున్నాయి. బంజారాహిల్స్, రోడ్ నెం .12లో గల నరసింహ స్వామి టెంపుల్‌కు వున్నటువంటి 47 ఎకరాలకు సంబంధించి నేను ఒకసారి పర్సనల్‌గా విజిట్ చేస్తే, ఆనాడు రెవెన్యూ డిపార్టుమెంటు వారు, ఎండోమెంట్స్ డిపార్టుమెంటు వారు ఆ భూమికి సంబంధించి తగవులాడుకున్నారు. మా రికార్డుల్లో వున్న లెక్కల ప్రకారం టెంపుల్ ల్యాండ్ 47 ఎకరాలని ఎండోమెంట్స్ వారంటే, కాదు 37 ఎకరాలు మాత్రమే అని రెవెన్యూ వాళ్లు అన్నారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ సెక్రటరీ – రెవెన్యూ డిపార్టుమెంట్ , కమీషనర్–ఎండోమెంట్స్, హైదారాబాదు జిల్లా కలెక్టర్, సంబంధిత ఆర్‌డిఓ, సికింద్రాబాదు, హైదరాబాదు నగరాలకు చెందిన 16మంది ఎంఆర్‌ఓలు, మా అసిస్టెంట్ సెక్రటరీతో నేను సెక్రటేరియేట్‌లో ఒక మీటింగును ఏర్పాటు చేయడం జరిగింది. కొంత టైము ఇస్తే రెవెన్యూ వాళ్ల ల్యాండ్ ఎంత వుంది, ఎండోమెంట్స్ వాళ్ల ల్యాండ్ ఎంత వుంది అన్న దాన్ని కాలిక్యులేట్ చేసి ఖచ్చితమైన లెక్కలు చెబుతామన్నారు.

ఉ. 9.00

ఎందుకంటే మీరందరూ మీ మీ నియోజక వర్గాలను పర్యవేక్షిస్తే ఈ శాఖకు జరుగుతున్న అన్యాయం బయటపడుతుంది. సికింద్రాబాదులోని అంజలి టాకీస్ మాదే. దానికి రు.11,100లు ఇస్తున్నారు. సీతారామ్‌బాగ్‌లో 26 ఎకరాలుంది, గుడిమల్కాపూర్‌లో పదకొండు ఎకరాలుంది, మాదన్నపేటలో 1100 ఎకరాలుంటే, నేను మా కమీషనరుగారు విజిట్ చేస్తే అక్కడ ఒక్క సెంటు భూమి కూడా మిగలలేదు . వెంకటేశ్వర టెంపుల్‌లో ముగ్గురు అర్చకులు ఉంటే వారికి రు.1000లు జీతం . వారు ఏనాడూ జీతాలు పుచ్చుకున్న పరిస్థితి లేదు. అలా ఎందుకు జరుగుతుంది? కారణమేమంటే వాటిని అన్నింటిని ఇతను అమ్మేశాడని, మాతో తిరుగుతున్న ఒకతనిని చూపించాడు. అది మీ తాతగారిదా? లేక నీకు పురాతనంగా వస్తే అమ్మేశావా? కారణమేమిటి? అని అడిగాము. మా డిపార్ట్‌మెంట్ చాలా బీద డిపార్ట్‌మెంట్. దాని గురించి ఎవరూ పట్టించుకోరు. ప్రశ్నలు వేస్తారు. నీవు అసెంబ్లీనో, సెక్రటేరియట్‌నో అమ్మితే అందరూ కలిసి ఫైట్ చేస్తారు, మా డిపార్ట్‌మెంట్ చాలా చిన్నది. ఈ విషయంలో అందరూ సహకరిస్తే కృతజ్ఞతలు తెలుపుతాను. నేను విజిట్‌కు వెళుతున్నానని ఎమ్.ఎల్.ఎలకు ఫోన్ చేసి చెబితే, మాకు పనుందని వారు సహకరించలేదు. కాని లక్ష్మణ్‌గారు మాతో సహకరించి తిరగడం జరిగింది. మీరంతా శ్రద్ధ వహిస్తే

రు.1000 కోట్లు కాదు, వేల కోట్ల రూపాయలు వస్తాయి. హైదరాబాదులో చాలా పెద్ద వారు దేవస్థానం ల్యాండ్సును ఆక్రమించుకొని ఉన్నారు. అందరూ సహకరించినట్లయితే ఒక్క రూపాయి కూడా నష్టం లేకుండా దేవాదాయ శాఖకు సంక్రమించే ఏర్పాట్లు జరుగుతాయి. అందరూ సహకరించాలని మీ అందరికీ నమస్కారం పెడుతున్నాను.

## అన్ని మండలాలలో పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయుట

ప్ర. సెం .23(1629)

సర్వశ్రీ కె.జయరామ్(సింగనమల), రమేష్ రాథోడ్ (ఖానాపూర్), డి.వి. బాలవర్ధన్‌రావు(గన్నవరం), ఎన్.స్వామిదాస్ (తిరువూరు), పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ), శ్రీమతి ఆర్.శోభ (మదనపల్లి) – గౌరవనీయులైన హోంశాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ.రాష్ట్రంలోని అనేక మండలాలలో పోలీసు స్టేషన్లు లేని విషయం వాస్తవమేనా?
ఆ. అయితే రాష్ట్రంలోని అన్ని మండలాలలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది?

**హోం శాఖా మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్)**

అ. లేదండి. రాష్ట్రంలోని ఈ క్రింది ఎనిమిది మండలాలు మినహా అన్ని ఇతర మండలాలలో పోలీసు స్టేషన్లు ఉన్నాయి.

1.మోపిదేవి, పెదపరుపుడి, కృష్ణాజిల్లా

2.యద్దనపూడి, కొరిసపాడు, ప్రకాశం జిల్లా,

3.నిజాం సాగరు, నిజమాబాదు

4.కాశినాయిన మండలం, కడప జిల్లా

5.లక్ష్మీనరసిపేట మండలం, శ్రీకాకుళం జిల్లా

6. చిన్నగడ్డలి మండలం విశాఖపట్టణం జిల్లా

ఆ. మిగిలిన మండలాలలో దశల వారీగా పోలీస్ స్టేషన్లు ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ డి.వి.బాలవర్ధన రావుః అధ్యక్షా, కొన్ని పోలీస్ స్టేషన్స్ అద్దె భవనాలలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. వాటికి శాశ్వత భవనాలు నిర్మాణం చేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా?

SMT. R.SOBHA: Madam Speaker, I would like to know from the Hon'ble Minister for Home as to what is the cost of expenditure that is going to be incurred for the establishment of a police station at Mandal level, whether toilet facilities are being provided in each and every police station for ladies and whether lady police personnel are being appointed at least at the level of Police Constable in the police stations at Mandal level. Thank you, Madam.

శ్రీ పి.జగన్మోహన్‌రావు(బొబ్బిలి)ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో రాష్ట్రంలోని ఎనిమిది మండలాలలో మినహా అన్ని ఇతర మండలాలలో పోలీస్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. బొబ్బిలిలో ఉన్న పోలీస్ స్టేషన్ మున్సిపాలిటీకి సంబంధించింది. దాని గురించి వారు మెన్షన్ చేయలేదు. అది వారి దృష్టిలోకి వచ్చిందా, లేదా? బొబ్బిలి మండలంలో రూరల్ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరుతున్నాను.

డా.ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి(అలంపూర్)ః అధ్యక్షా, రాజోలి పోలీస్ స్టేషన్‌ను హోమ్ మినిస్టరుగారు వచ్చి ఇనాగరేషన్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు శ్రద్ధ వహించి ఒక జి.ఒ. ద్వారా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. ఆరోజున మంత్రిగారికి పెద్దయెత్తున స్వాగతంచెప్పారు. వారు పబ్లిక్ మీటింగ్‌లో పోలీస్ స్టేషన్‌కు సంబంధించి పూర్తి స్టాఫ్ ఇస్తామని, ఫుల్‌ఫ్లెడ్జ్డ్‌గా ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాని దురదృష్టవశాత్తు పోలీస్ స్టేషన్ నామ మాత్రంగా ఉండి పోయింది. ఇప్పటికీ ఎఫ్ఐఆర్‌లన్నీ శాంతినగర్‌లో చేస్తున్నారు. ఇంతవరకు స్టాఫ్ ఇవ్వలేదు. వారం రోజుల క్రితం స్టాఫ్ ఇచ్చే ప్రసక్తే లేదని, నిధులు లేవని అన్నారు. కాబట్టి ఆ పోలీస్ స్టేషన్‌లో ఫుల్‌ఫ్లెడ్జ్డ్ స్టాఫ్‌ను, మిగతా సౌకర్యాలు కలిగిస్తారా?

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః నా నియోజకవర్గం సొంతబొమ్మాళి మండలంలోని ప్రధాన కేంద్రంలో 1996లో పోలీస్‌స్టేషన్‌ను మంజూరు చేస్తూ ప్రారంభం చేయడం జరిగింది. కాని ఇంతవరకు సబ్ ఇన్‌స్పెక్టర్ కాని, పోలీసులు కాని భవనాలు కాని సమకూర్చలేదు. ఇప్పటికి ఆరు సంవత్సరాలైంది. అన్ని ఏర్పాట్లతో పూర్తిగా మంజూరు చేసి పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయమని మీద్వారాహోమ్‌మంత్రిగారిని కోరుతున్నాను.శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, రాష్ట్రంలో మండల వ్యవస్థ ప్రవేశ పెట్టిన తరువాత ఆనాడు ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయం వాస్తవమైనప్పుడు, ఈ నిర్ణయం వల్ల ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు లేక నాలుగు గ్రామాలు ఏర్పాటు చేయవలసి రావడం నిజమేనా? పోలీస్ స్టేషన్‌లో ఉండవలసిన కాని స్టేబుల్సు సంఖ్య ఎంత? నాకు తెలిసినంత వరకు పదిహేడు మంది ఉండాలని అనుకుంటున్నాను. కొన్ని పోలీస్ స్టేషన్‌లలో అంతమంది లేకపోవడం నిజమేనా? రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లలో పోలీస్ కానిస్టేబుల్స్ సంఖ్య ఎంత? ఈ చర్యల వల్ల ప్రతి మండలానికి పోలీస్ స్టేషన్ పెట్టినందువల్ల రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగైందా? దీనికి సంబంధించి ప్రతి మండలంలో పోలీస్ స్టేషన్‌కు బిల్డింగ్, దానికి కావలసిన సిబ్బంది ఉండడం లేదని మేము ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. వెంకటగిరి మండలం, రాపూర్ నియోజక వర్గానికి మధ్యలో ఉన్న సైదాపురం మండలంలో పోలీస్ స్టేషన్ బ్లాస్ట్ అయింది. గత ఎన్నికలలో దానికి సంబంధించి బిల్డింగ్ శాంక్షన్ చేస్తామని కమిట్ కావడం జరిగింది. కాని ఇప్పటికి కూడా అని చిన్న అద్దె భవనంలోనే నడుస్తుంది. దానికి కావలసిన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.ప్రకాశ్ రెడ్డి (నర్సంపేట)ః నర్సంపేట పట్టణానికి మండల సివిల్ పోలీస్ స్టేషన్ ఉంది. దాని పరిధి ఎక్కువ కావడం వల్ల ఆ పట్టణాన్ని మెయిన్‌టెయిన్ చేయడం ఇబ్బందిగా ఉంది. అందువల్ల పనిభారం ఎక్కువ అవుతుంది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పెట్టాలనే ప్రపోజల్సు గవర్నమెంట్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దానిని ఎప్పటిలోగా క్లియర్ చేస్తారో తెలియ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్ రావు(బుగ్గారం)ః అధ్యక్షా, ధర్మపురి మండలం హెడ్ క్వార్టర్ చాలా పురాతనమైనది. ఆ పోలీస్ స్టేషన్ నిజాం పరిపాలనలో కట్టారు. అది ఊరి మధ్యలో ఉంది. సాయంత్రం వెళ్లాలంటే అక్కడ చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి దానిని బయటకు మార్చే ప్రయత్నం చేయాలి.

ఉ. 9.10

శ్రీ టి .దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్, శ్రీ బాలవర్ధన్‌గారు మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న పోలీసు స్లేషన్లకు రెంటెడ్ బిల్డింగ్సు, పక్కా బిల్డింగ్సుకు సంబంధించిన వివరాలు అడిగారు . మొత్తం పోలీసు స్టేషన్లు రాష్ట్రంలో 1572 వున్నాయి . గవర్నమెంటు బిల్డిగ్సులలో 479 వున్నాయి . పోలీసు హౌసింగు కార్పొరేషన్ ఈ మధ్య కాలంలో 799 బిల్డింగ్సును కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేసింది . అదర్ డిపార్టుమెంటల్ బిల్డింగ్సులలో 68 వున్నాయి . ఇంకా కొన్ని అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి . 120 పోలీసు స్టేషన్స్ తప్ప ఇవన్ని ప్రైవేటు బిల్డింగ్సులో వున్నాయి . మిగతావి అన్ని గవర్నమెంటు బిల్డింగ్సులో వున్నాయని మీద్వారా

మనవి చేస్తున్నాను . శ్రీమతి ఆర్ . శోభగారు మాట్లాడుతూ లేడీ పోలీసు స్టేషన్స్ మరియు అందులో వుండే లేడీ పోలీసు కానిస్టేబుల్స్ గురించి అడిగారు . ఇప్పుడు నా దగ్గర లేడీ పోలీసు కానిస్టేబుల్స్ సంఖ్యా వివరాలు లేవు . అయినా, మేము వారి సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేస్తాము . ఈ రిక్రూట్మెంటులో లేడీస్‌కు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి రిక్రూట్మెంటు చేస్తున్నామని తెలియచేస్తున్నాను . శ్రీ జగన్‌మోహన్‌రావుగారు మాట్లాడుతూ, బొబ్బిలి గురించి తెలియచేశారు – ఏమి ప్రాబ్లమ్ లేదు . అది పరిశీలిస్తాము . నేను రిపోర్టు తెప్పించుకుని పరిశీలిస్తానని తెలియచేస్తున్నాని . రాజోలు గురించి అడిగారు . నేను కూడా వెళ్లాను . వాస్తవంగా అక్కడ ఇనాగరేషన్ కూడా చేశాము . పోలీసు స్టేషన్స్‌లో వున్న పర్సెనల్‌ను డివైడ్ చేసుకుని అక్కడ శాంతానగర్, రాజోవలు వారు షేర్ చేసుకుంటున్నారు . ఫుల్‌ఫ్లెడ్జ్ స్టాఫ్ కావాలని అడుగుతున్నారు . కొంత మాన్ పవర్ తక్కువగా వుండడం వల్ల చేయలేదు . ఇమ్మిడియేట్‌గా పరిశీలించి, ఆ ఇష్యూను రిజాల్వు చేయడం జరుగుతుంది . శ్రీ అచ్చన్నాయుడుగారు వారి కాన్‌స్టిట్యుయెన్సి కి సంబంధించి అడిగారు . అక్కడ ఆల్‌రెడి ఒక పోలీసు స్టేషన్ వుంది . శాంక్షన్ అయింది కాని, స్టాఫ్ లేదు అన్నారు . నేను ఒకసారి వెరిఫై చేస్తాను . అవసరాన్ని బట్టి ప్రొవైడ్ చేస్తాము . శ్రీమతి రాజ్యలక్ష్మిగారు మాట్లాడుతూ, లా అండ్ ఆర్డర్ ఇంప్లిమెంటేషన్ గురించి మరియు అనేక విషయాలు అడిగారు . వారు సెపరేట్‌గా అడిగితే బాగుంటుంది . ఎందుకంటె, ఇది చాలా లెంథి క్వశ్చన్ వుంది .

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి (వెంకటగిరి)ః– సిబ్బంధిని ఇస్తున్నారా లేదా? ....

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః– మేము స్ట్రెంత్ వుంటె తప్ప పోలీసు స్టేషన్లు ఓపెన్ చేయలేదు . కంపల్‌సురిగా అన్ని పోలీసు స్టేషన్లలో స్టాఫ్ వుంది . అయితే కొన్ని పోలీసు స్టేషన్లలో 60 – 70 మంది సిబ్బంది వున్నారు . ఒక్కొక్క దాంట్లో 15 మంది వున్నారు . అవసరాన్ని బట్టి వున్నారు . అందువల్ల వేరియేషన్ వస్తుందని తెలియచేస్తున్నాను . శ్రీ ప్రకాష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల గురించి అడిగారు . చాలా ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతూ వున్నాయి – వాస్తవమే . రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు అవసరం వుంది . పెంచడటనికి ప్రయత్నం చేస్తామిని తెలియచేస్తున్నాను . శ్రీ రత్నాకరరావుగారు మాట్లాడుతూ కాన్‌స్టిట్యూయెన్సికి సంబంధించి స్పెసిఫిక్ ఇష్యూ అడిగారు . అది కూడా నేను వెరిఫై చేస్తాను .

## నెల్లూరులోని వక్ఫ్ ఆస్తి దురాక్రమణ

ప్ర . నెం . 24(3565)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి, ఎస్ . ఉదయభాను(జగ్గయ్యపేట), ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్), డా. జి . చిన్నారెడ్డి( వనపర్తి), కె . ప్రభాకరరెడ్డి (తంబళ్లపల్లి) – గౌరవనీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, వక్ఫ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నెల్లూరులోని బారాసాహిద్ దర్గాకు చెందిన ఆరు ఎకరాల వక్ఫ్ ఆస్థి అక్రమ ఆక్రమణల క్రింద ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ విషయంలో ఏమి చర్య తీసుకున్నారు?

**అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, వక్ఫ్ శాఖ మంత్రి ( శ్రీ ఎన్‌ఎండి . ఫరూఖ్)**

అ) లేదండి .

ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు .

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా సునాయాసంగా లేదు, ఈ ప్రశ్నకు తావు లేదు అన్నారు . వాస్తవానికి బారాసాహిద్ దర్గా దగ్గర భక్తులకు తావు లేదు . అదండి పరిస్థితి . దాదాపు 16 1/2 ఎకరాలు స్థలాన్ని హైకోర్టు, సుప్రింకోర్టును ఆశ్రయించి కొంతమంది ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు . దీనికి మొత్తం కారణం కూడా వక్ఫ అధికారులే . కింది కోర్టు నుంచి సుప్రీం కోర్టువరకు జరిగిన కేసుల్లో కనీసం లాయర్‌ను కూడా పెట్టకుండా దర్గా స్థలాన్ని వారి అధీనం చేయడానికి ప్రతీ దాంట్లో లాలూచీ పడ్డారు . అందుకే మీ దృష్టికి తీసుకువస్తున్నాను . నెల్లూరు పట్టణంలో వక్ఫ ఆస్తులన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ లాండు గ్రాబింగు స్పెషల్ కోర్టు కూడా అధికారులను ఆదేశిరింది . అధికారులు వక్ఫ ఆస్థుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్జిమెంటు లో వుంది . ముఖ్యంగా ఈ బారాసాహిద్ దర్గా స్థలం దాదాపుగా 50 సంవత్సరాల నుంచి కోర్టు లిటిగేషన్‌లో వుంది . దాదాపు 1944 నుచి 1994 వరకు ఇది కోర్టు లిటిగేషన్‌లో వుంది . కనీసం ఎడ్వకేటును కూడా పెట్టకుండా వుండె పరిస్థితి వుంది . దాంట్లో, సుప్రిం కోర్టులో 4 ఎకరాల స్థలం అయితే కోర్టు ఖర్చుల కింద జమచేసుకున్నారు వారు . కొన్నట్లుగా కాగితాలు పుట్టించి కోర్టు ఖర్చుల కింద 8 ఎకారాలలో 4 ఎకరాలు వారి అధీనంలో చేసే పరిస్థితి వుంది . ఈ దర్గా దాదాపు 200 సంవత్సరాల చరిత్ర కలిగి వుంది . ఇస్లాం మత గ్రంథాలలో చూస్తేఖల్సా యుద్ధంలో పోరాడిన 10 మంది మహవీరుల సమాధులు వున్నాయి . ఈరోజు కూడా 14వ శతాబ్ది చరిత్రలో వుంది . ఈరోజు కూడా అక్కడ సమాధులు వున్నాయి . రికార్డు ప్రకార చూస్తే, 1794లో మొదటిసారిగా ఆర్కాట్ వాహిజ్ నవాబ్ ఒక ఫర్మానాను విడుదల చేశారు . అందులో 17 ఎకరాలు ఈ దర్గాకు 1976లో ఒకసారి, 1912లో ఒకసారి, 1876లో బ్రిటిషు ప్రభుత్వం దర్గాకు సంబంధించిందని ఉత్తర్వులు – జీవోలను ఇవ్వడం జరిగింది . ఈ స్థలం దర్గాకు సంబంధించింది అని మొహర్రంలో దర్గాలో రొట్టెల పండుగను జరుపుకుంటారు . ఆ పండుగకు ప్రతిష్టాత్మకంగా, మన దేశం నలు మూలల నుంచి, సౌదీ అరేబియా, పాకిస్తాన్, బంగ్లాదేష్ నుచి భక్తులు వస్తారు . అక్కడ నజరానాలు చెల్లించకుని, మొక్కులు తీర్చుకునే పరిస్థితి వుంది . ఈ వేడుకలో మత విబేధాలు లేకుండా, హిందువులు, ముస్లింలు అందరూ కలిసి, సోదర భావంతో జరుగుతూ వుంది . ఈ రొట్టెల పండుగకు దాదాపు 2 లక్షల మంది వచ్చి 4 రోజులు అక్కడే వుంటారు . అక్కడ వున్న స్థలం చాలక చాలా ఇబ్బంధులు పడుతున్నారు . అంతేగాకుండా, బక్రీద్, రంజాన్ సమయంలో కూడా ముస్లిము సోదరులు 15 వేల వంది ప్రార్థనలు చేసుకునే స్థలం కూడా అదే . అటువంటి స్థలం ఈరోజు పరుల అధీనం అయితే, ఎవరూ ఏ మతం వారు హర్షించరు . ఉమ్మడి రాష్ట్రం అయిన మద్రాసులో 1917లో కుడా జీవో ఇష్యూ చేశారు – ఈ స్థలం బారాసాహిద్ దర్గాకు సంబంధించిందని ఇచ్చారు . ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా 1963 మే 2వ తేదీన ఒక జీవో ఇష్యూ చేస్తూ, 16 .39 సెంట్లు దర్గా స్థలమని ధృవీకరించారు . అయినా కూడా అవినీతపిరులు – వక్ఫ అధికారులు వల్ల వరి అసమర్థత వల్ల ఇది కొంతమందికి దారాదత్తం అయింది . అటువంటి పరిస్థితి వుంటె మంత్రిగారు లేదు అంటున్నారు . ఈ ప్రశ్నకు తావు లేదు అంటె చాలా అన్యాయం అయిన విషయం . కబ్జాదారులకు కోర్టులో పరిహారం చెల్లించుకుంటారో తెలియదు . ఆ స్థలాన్ని ఏ విధంగా కాపాడుకుంటారో మంత్రిగారు తెలియచేయాలని ప్రార్థిస్తున్నాను .

శ్రీ ఎన్ .ఎండి . ఫరూఖ్ : గౌరవసభ్యులు చెప్పినట్లు 16 . 39 ఎకరాల భూమి బారాసాహిద్ దర్గాకు చెందింది . 1993లో మొట్టమొదటిసారిగా వక్ఫ అధికారులు ఈ భూమి మాది అని, ప్రైవేటు వ్యక్తులు మాది అని కోర్టులో కేసులు వేయడం జరిగింది . లోయర్ కోర్టులో ఓడిపోయాము,. హైకోర్టులో ఓడిపోయాము . సుప్రింకోర్టులో కూడా ఓడిపోయాము . 13 . 39 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులదని సుప్రింకోర్టు నిర్దారించింది . కాని, గౌరవసభ్యులు ఈరకంగా చెప్పడం మంచిది కాదు . ప్రభుత్వ పరంగా జరిగేది కాదు . మూడు ఎకరాలు మాత్రమే దర్గాకు సంబంధించింది . రొట్టెలు పండుగ పెద్ద ఎత్తున అన్ని కులాల వారు వచ్చి అక్కడ చేస్తున్నారు . ఆ స్థలం అంతా సుప్రిం కోర్టు ప్రవైటు వ్యక్తులకు ఇచ్చినా సరె, అలాగే వుండాలని అందరూ కోరుకుంటున్నారు . సుప్రింకోర్టులో గెలిచారు కాబట్టి, మాకు దానికి సమానంగా వక్ఫ ఆస్థులను ఇవ్వమని వక్ఫ

అధికారులను వారు అభ్యర్థించారు  అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .   ఇది సుప్రీంకోర్టులో జరిగింది .  మనం చేసింది కాదు .  1973లో అప్పటి ప్రభుత్వం చేసింది .   అప్పటి హుడా ఛైర్మన్, అప్పటి మంత్రి ఎవరు వున్నారో  వారు బాధ్యులు .  నేను కాదు బాధ్యుణ్ణి .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :  ఇది మతం, భక్తి శ్రద్ధలకు సంబంధించిని  విషయం .  ఇది మాకు సంబంధం – మీకు సంబంధం అని కాదు .

ఉ.9.20

ఇది నాకు సంబంధం అయినదనో, మీకు సంబంధం అయినదనో  నేను అనడం లేదు. 1963లోనే రెండు జి.వొలు మన ప్రభుత్వం ఇచ్చింది.

ఒక గౌరవ సభ్యుడు : కోర్టులో ఓడిపోయారు.

శ్రీ  ఆనం వివేకానంద రెడ్డి : కోర్టులో ఓడిపోయారు అని ఊరుకుంటే ఎట్లా? వక్ఫ్ బోర్డుకు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉందా, లేదా? కనీసం వారు అడ్వకేట్‌ను పెట్టలేదు. అడ్వకేట్స్ లేకపోతే ఓడిపోక, గెలుస్తారా? మేడమ్ మీరయినా చెప్పండి. అడ్వకేట్ లేకపోవడం వల్ల, అవతలి వారు వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ''మాది'' అన్నారు. దానిని ఖండించి, బ్రిటిష్ వారు ఇచ్చారు, మెద్రాస్ వారు కూడా ఇచ్చారు, గవర్నమెంట్ జి.వొ ఇచ్చింది, అటువంటిది ఎందుకు కొన్నారు అనే పద్ధతిలో ఆ స్థలాన్ని అడిగే అడ్వకేట్ లేకపోతే ఎట్లా?

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్: వారికి ఎంత ఆవేదన ఉందో, నాకూ అంతే ఉంది. కానీ సుప్రిం కోర్టు డైరెక్షన్ ఉంది. నేనేం చెయ్యాలి?

మేడమ్ స్పీకర్: సుప్రిం కోర్టు డెసిషన్ అంటున్నారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: సుప్రిం కోర్టు కానీ స్వర్గం కానీ ఏదయినా కానీ అక్కడ మాత్రం రక్తపాతం జరుగుతుంది. గోడ లేకపోతే మేము కట్టాము. టి.డి.పి, సి.పిఎం, అందరం, మత గురువులు, అర్చకులు అంతా వచ్చి మా చేతులతో మేము గోడ కట్టాము.  ఇంత టెన్షన్ ఉండే చోట, సుప్రింకోర్టులో తీర్పు వచ్చినంత మాత్రాన చెయ్యలేకపోయాము అంటే అన్యాయం. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించాలి. వారితో నెగోషియెషన్స్ చేసి దానికి బదలాయింపుగా వేరే స్థలం ఇచ్చి వెంటనే ఆ స్థలాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉంది. కొన్ని లక్షల మంది విశ్వాసానికి సంబంధించినది.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్: అధ్యక్షా, నేను  కూడా అంగీకరిస్తున్నాను. 12 ఎకరాలు కాంపెన్‌సేషన్‌గా ఇస్తామంటే వారు రు. 7 కోట్లు అడిగారు. వక్ఫ్ బోర్డు వద్ద అంత డబ్బు లేదు. ఆల్టర్‌నేటివ్ సైట్ కోసం నెగోషియేట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి నిర్ణయిస్తాము. గతంలో వక్ఫ్ బోర్డ్ బలహీనంగా ఉండేది. ఇప్పుడిప్పుడే స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. తప్పకుండా ఈ విషయం పరిశీలించి, ముఖ్యమంత్రిగారితో చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటాము.

## పశువుల ఆసుపత్రులలో మందులు లభ్యంకాకుండుట

ప్ర. నెం. 25 (2879)

శ్రీ డి.వి. బాలవర్ధన రావు – గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని పశువు ఆసుపత్రులలో సాధారణ మందులు లభించడం లేదనే విషయం నిజమేనా?
ఆ) పశువుల యజమానులు ప్రతి మందు కోసం ప్రైవేటు మందుల దుకాణాలకు వెళ్లాల్సివస్తున్న విషయం కూడా నిజమేనా?
అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ నిమ్మల క్రిష్టప్ప)**

అ) లేదండీ. రాష్ట్రంలోని పశువుల ఆసుపత్రులలో పశువుల సాధారణ మందులు తగినన్ని లభ్యంగా ఉన్నాయి. 5.12.1990 తేదీ గల ఆహార, వ్యవసాయ (ఎహెచ్.11) శాఖ, ఎంఎస్. నెం. 749 జి.వొ ప్రకారం ఈ శాఖ రాష్ట్రంలోని వివిధ పశువుల ఆసుపత్రులకు మందుల కొనుగోలు కోసం ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయించడానికి నియమ నిబంధనలను పాటిస్తున్నది. అంతే కాకుండా, ప్రభుత్వం ఒక ప్రోత్సాహక చర్యగా పశువుల ఉచిత చికిత్సా శిబిరాల నిర్వహణ కోసం ప్రతి జన్మభూమి కార్యక్రమం క్రింద మందుల కొనుగోలుకు ప్రతి గ్రామ పంచాయతీకి రు. 1000 చొప్పున బడ్జెటును కేటాయిస్తున్నది. ఈ చర్య ఎంతో విజయవంతమయింది.

ఆ) అప్పుడప్పుడు లైఫ్‌సేవింగ్ మందులు ఆసుపత్రులలో అందుబాటులో ఉండడం లేదు. అవి అత్యవసరమైనప్పుడు అట్టి మందులను మాత్రమే ప్రైవేటు మందుల దుకాణాల నుండి కొనుగోలు చేయవలసిందిగా యజమానులను కోరడమవుతుంది.

ఇ) పరిస్థితులను ఆధారంగా చేసుకుని అవసరమైనప్పుడు పశువుల మందుల కోసం బడ్జెటు కేటాయింపును పెంచడమవుతుంది.

శ్రీ డి.వి. బాలవర్ధన రావు: అధ్యక్షా, ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో గల పశు సంపద భారతదేశంలో రెండవ స్థానంలో ఉంది. ముఖ్యంగా పాడి గేదెల విషయంలో రెండవ స్థానంలో, మేకలు, గొర్రెల విషయంలో రెండవ స్థానంలో, పౌల్ట్రీకి సంబంధించి మొదటి స్థానంలో ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గల ఆర్థికాభివృద్ధిలో ఈ పశు పోషణ అనేది ఎక్కువ ప్రాధాన్యత వహిస్తుంది. 70 శాతం సన్నకారు, చిన్నకారు రైతులు దీని మీద ఆధారపడి, స్వయం ఉపాధి కల్పించుకుంటున్నారు. కానీ పశు వైద్యం చేసే వారి కొరత ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో కేంద్రాలకు సంవత్సరానికి రు. 9 వేల మందులు కొంటున్నారు. వెటర్నరీ హాస్పటల్స్‌కు రు. 25 వేలు, డిస్పెన్సరీలకు రు. 12 వేలు, పాలీక్లినిక్స్‌కు రు. 40 వేలు ఇవ్వడం జరుగుతోంది. మందుల రేట్లు పెరగడం వల్ల, బలహీన వర్గాల వారు వారి పశువులకు జబ్బులు వస్తే, చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. గ్రామీణ పశు వైద్యశాలలలో మందులు ఎక్కువగా సరఫరా చెయ్యడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, వెటర్నరీ పాలిక్లినిక్స్‌కు రు. 40 వేలు, వెటర్నరీ హాస్పటల్స్‌కు రు. 25 వేలు, డిస్పెన్సరీలకు రు. 12 వేలు, విలేజ్ హెల్త్ సెంటర్స్‌కు రు. 9 వేలు ఇస్తున్నాము. ఇవి కాకుండా అదనంగా ప్రతి జన్మభూమి కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీకి రు. 1000 చొప్పున ఇస్తున్నాము. ఆ రకంగా రు. 2 కోట్లకు పైగా ఇస్తున్నాము. డీవార్మింగ్‌కు ప్రతి జన్మభూమిలో రు. 2 కోట్లు కేటాయించడం జరుగుతుంది. అది కాకుండా ఇప్పటి పరిస్థితులలో క్వార్టర్లీ బడ్జెట్ వినియోగంలో ఉంది కనుక ఎక్కడయినా అత్యవసర పరిస్థితి వస్తే, ఒక పద్దు నుంచి మరొక పద్దుకు ఉపయోగించే అవకాశం ఈ సంవత్సరం ఇచ్చారు. ఎక్కడయినా అత్యవసరమైన పరిస్థితి ఉంటే అక్కడకు మందులు సప్లయ్ చేసే అవకాశం ఉంది. 10 శాతం డిస్ట్రిక్ట్ రిజర్వ్ విధానం క్రింద మెడిసిన్స్ అవైలబుల్‌గా ఉంటాయి. అవి కూడా ఉపయోగించుకుని అత్యవసర పరిస్థితులలో వాడుకునే అవకాశం ఉంది.

శ్రీ గద్దె బాబూరావుః అధ్యక్షా, చాలా కాలం క్రితం కేటాయించిన బడ్జెట్. జిల్లా హెడ్ క్వార్టర్స్, విలేజెస్‌లో డిస్పెన్సరీలలో ఇప్పుడు మందుల రేట్లు పెరిగినందు వల్ల మందులు చాలడం లేదు. జన్మభూమిలో వెటర్నరీ క్యాంపులను పెట్టారు. అందరికీ తెలుసు. అది 100 శాతం విజయవంతం అయింది.ఒక్కొక్క పంచాయతీ జోన్‌లో కానీ, హ్యాబిటేషన్స్‌లో కానీ పెద్దవయినా, చిన్నవయినా రు. 1000 మాత్రమే ఇస్తున్నారు. అది చాలడం లేదు. జన్మభూమిలో ఈ కార్యక్రమం సక్సెస్ అయింది కనుక బడ్జెట్‌ను ఎక్కువ చెయ్యాలి. జన్మభూమి ఎప్పుడు వస్తుందా అని పశువులను తీసుకువెళ్లాలి అనే స్పందన ఎక్కువగా ఉంది. కనుక జన్మభూమిలో దీనికి నిధులు పెంచుతారా? గొర్రెలు కానీ పశువులేవయినా 300, 400 చొప్పున ఒక చోటకి రావాలంటే ఇబ్బందిగా ఉంటోంది. 300 లకు మించి ఉంటే, అక్కడికే మందులు తీసుకుపోయి, ఇంజక్షన్స్ అక్కడే ఇప్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు(నరసన్నపేట)ః ఈ వెటర్నరీ హాస్పటల్స్‌లో చాలా వేకెన్సీలు ఉంటున్నాయి. అసిస్టెంట్ డైరెక్టర్ కేడర్‌లో స్వంత జిల్లా వారిని వెయ్యరాదని నిబంధన ఉండడం వల్ల శ్రీకాకుళం జిల్లాలో ఆ పోస్టులు ఫిలప్ కాకుండా ఉన్నాయి. జిల్లా రిప్రజంటేటివ్స్ గవర్నమెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. అదిలాబాదులో సిమిలర్ ప్రాబ్లం వస్తే, నిబంధనలు లిబరలైజ్ చేశారు. శ్రీకాకుళంలో కూడా ఆ రకంగా లిబరలైజ్ చేసి ఖాళీగా ఉన్న పోస్టులు ఫిలప్ చేస్తారా? సంవత్సరాల తరబడి వెటర్నరీ హాస్పటల్స్‌లో సుమారుగా 50 శాతం డాక్టర్స్ లేకుండా ఉన్నారు. మందులు కాదు, అసలు డాక్టర్లే లేరు. సిబ్బంది లేరు. అసలు గవర్నమెంట్ స్ట్రాటజీ ఏమిటి? వాటిని ఫిలప్ చేసే ఆలోచన ఉందా, లేదా? ఎత్తివేస్తారా?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) ః వెటర్నరీ హాస్పటల్స్‌లో మందుల కొరత చాలా తీవ్రంగా ఉంది. మారుమూల గిరిజన ప్రాంతాలలో గల పశువుల హాస్పటల్స్ తెరిచే పరిస్థితి లేదు. చాలా వేకెన్సీలు ఉన్నాయి. భద్రాచలం నియోజక వర్గంలో 7 హాస్పటల్స్ ఉంటే కేవలం 2 మాత్రమే నడుస్తున్నాయి. హాస్పటల్స్‌లో సిబ్బంది లేరు. కాంపౌండర్స్ కానీ అటెండర్స్ కానీ తలుపు తీసే పరిస్థితి లేదు. ఏం చర్య తీసుకుంటారు?

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డిః మంత్రిగారు చెబుతూ మందులు కొనడానికి జి.వొ ప్రకారం ఒక ప్రొసీజర్ ఉందని అన్నారు. 1990లో ఇచ్చిన జి.వొ ప్రకారం ప్రెజెంట్ రిక్వైర్‌మెంట్‌కు రిలవెంట్‌గా ఉందా లేదా? డిమాండ్ పెరిగితే తగిన యాక్షన్ ఏం తీసుకుంటారు? పయొనీరింగ్ ఎఫర్ట్ ప్రభుత్వం తీసుకుందా? ప్రతి జన్మభూమిలో రు. 1000 చొప్పున గ్రామాలకు ఇస్తున్నామన్నారు. 14 జన్మభూమి కార్యక్రమాలలో 14 వేల రూపాయల మెడిసిన్స్ ఖరీదు చేసి పంపిణీ చేసిన మాట చెప్పారు.
ఉ 9. 30

అంటే సుమారు రు.40, 50 కోట్లు కేవలం ఈ మెడిసిన్ పర్చేజ్‌కి అవుతున్నది. మీరు ఈ జన్మభూమి ప్రోగ్రామ్ కొరకు ఎంత మెడిసిన్ పర్చేజ్ చేశారు? రు.1000 లు ఎవ్రీ విలేజ్‌కి ఇచ్చామని చెప్పారు. గ్రామాలలొ ప్రతి జన్మభూమికి రు.1000 లు మెడిసిన్ రాలేదు. ఎంత మెడిసిన్ పర్చేజ్ చేశారు? బేస్ట్ ఆన్ సర్కమ్‌స్టాన్సెస్ బడ్జెట్ పెంచుతాము అనే మాట చెప్పారు. ఇప్పుడు ఇటువంటి పరిస్థితిలో ఏమైనా వచ్చాయా? లేదా? వస్తే బడ్జెటు పెంచుతారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప:- గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడుతూ బడ్జెటు పెంచుతారా అని అడిగారు. ఒక్కో సభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతాను. బాబూరావు గారు జన్మభూమి బడ్జెటు పెంచుతారా అని అడిగారు. ప్రస్తుతానికి ఉన్న బడ్జెటు మీ ముందు ఉంచాను. భవిష్యత్తులో డైరెక్టర్, యానిమల్ హజ్బెండరీ వారు కోరిన విధంగా ఏ విధంగా పెంచాలి అన్న ఆలోచన చేసి వచ్చే బడ్జెటులో వారి నివేదికలు తీసుకున్న తరువాత తప్పకుండా ప్రయత్నం చేస్తాము అని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ జన్మభూమిలో ఇప్పటివరకు ఇచ్చిన మెడిసిన్ ఉపయోగపడుతున్నది. ఇప్పుడు కూడా జన్మభూమిలో మందులు

తక్కువ వచ్చాయి అన్నారు. అటువంటిది మాకు వివరంగా తెలిస్తే తప్పకుండా పరిగణనలోకి తీసుకుని పెంచడానికి ప్రయత్నం చేస్తాము. అదే విధంగా ప్రసాదరావు గారు శ్రీకాకుళం లో ఏడి పోస్టుల గురించి ప్రస్తావించారు. ఆదిలాబాదు జిల్లాలో ఏ విధంగా అయితే ఇచ్చారో అదే విధంగా ఇక్కడ కూడా ఇవ్వాలని అడుగుతున్నారు. ఆదిలాబాదులో ఒక్క ఎడి పోస్టుల గురించే కాదు, అన్ని డిపార్టుమెంటులకు ఎక్జంప్షన్ ఉంది. శ్రీకాకుళం జిల్లాకు అటువంటి ఎక్జంప్షన్ లేదు. పాలసీ మ్యాటర్‌లో అటువంటివి ఏదైనా డిసైడ్ చేసినప్పుడు ఆదిలాబాదులో మాదిరి ఫిలప్ చేయడానికి తప్పకుండా చర్య తీసుకుంటాము. చాలా చోట్ల డాక్టర్లు లేరని చాలామంది చెబుతున్నారు. అది కొంతవరకు వాస్తవం. మనకు వెటర్నరీ కాలేజెస్ తక్కువ ఉన్నాయి. గతంలో రెండు కాలేజీలు ఉండేవి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత గన్నవరంలో కాలేజీ ఇచ్చారు. 2002 సంవత్సరానికి క్వాలిఫైడ్ డాక్టర్లు వచ్చే అవకాశం ఉంది. 2002 నాటికి ఏ విధమైన ఖాళీలు లేకుండా భర్తీ చేసుకునే అవకాశం ఉంది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా సురేష్ రెడ్డి గారు అడిగిన దానికి సమాధానం. నాల్గవ రౌండ్ జన్మభూమి కార్యక్రమం నుంచి ఈ రోజు వరకు ప్రతి జన్మభూమిలో మందులు సప్లయ్ చేస్తూ వచ్చాము. నాల్గవ, ఐదవ రౌండ్ జన్మభూమి కార్యక్రమంలో మాత్రం ప్రతి గ్రామ పంచాయతీకి రు.500 లు ఇచ్చాము. ఆరవ రౌండ్ నుంచి ఇప్పటి వరకు ప్రతి గ్రామ పంచాయతీకి ఇప్పటి వరకు రు.1000 లు ఇచ్చాము. ఆ విధంగా రు.24.13 కోట్లు 15 వ జన్మభూమి కార్యక్రమం వరకు మనం ఇవ్వడం జరిగింది. రాజయ్య గారు డాక్టర్ల విషయం అడిగారు. ఇంతకు ముందే చెప్పాను. అదే విధంగా జన్మభూమి కార్యక్రమంలో మెడిసిన్స్ పెంచమని అడిగారు. తప్పకుండా వచ్చే జన్మభూమి నుంచి అటువంటి ప్రతిపాదనలు వస్తే మేము పరిశీలన చేస్తాము.

మేడమ్ స్పీకర్:– హియర్ ఆఫ్టర్ సింగిల్ సప్లమెంటరీ ఓన్లీ.

## ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టుల విషయంలో కేంద్రప్రభుత్వపు సిఫారసుల అమలు

ప్ర. నెం. 26 (3553–ఎక్స్)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య – గౌరవనీయులైన మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టులలో పని చేస్తున్న అంగన్‌వాడి పని వారు, సహాయకుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని సిఫార్సులను జారీ చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ సిఫార్సుల వివరాలు ఏమిటి?

(ఇ) ఆ సిఫారసులను అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి)**

(అ) అవునండీ.

(ఆ) ఆ సిఫారసులు ఈ విధంగా ఉన్నాయి.

(`ఎ) వివిధ పథకాలు, కార్యక్రమాల క్రింద అంగన్‌వాడి వర్కర్లు, సహాయకులకు అప్పగించిన అదనపు పనికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఆర్థిక ప్రోత్సాహకాలను కల్పించాలి.

(బి) రాష్ట్రస్థాయిలో వర్కర్లకు, సహాయకులకు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే విరాళాల నుండి రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లు సహాయకుల సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలి.

(సి) రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లు, సహాయకులకు గ్రూపు ఇన్సూరెన్సు సౌకర్యాలను కల్పించాలి.

(డి) అంగన్‌వాడి కేంద్రాలలో అంగన్‌వాడి వర్కర్లు, సహాయకులు చేసిన స్వచ్ఛంద సేవలను ప్రైమరీ పాఠశాలల టీచర్లు, ఎ.ఎన్.ఎమ్‌లు, అట్టి ఇతర గ్రామస్థాయి పదవులలో నియమించుకునేటప్పుడు అదనపు అర్హతలుగా పరిగణించాలి. ఈ పదవుల నియామకంలో నిర్దిష్ట కోటాను నిర్ణయించాలి.

(ఇ) (ఎ) సిఫారసుకు సంబంధించి ఇతర శాఖలలో రోజువారీ ప్రాతిపదికన చేసే అదనపు పనికి గౌరవ వేతనాన్ని చెల్లించవలసిందిగా 1998లో ఆదేశాలను ఇదివరకే జారీ చేయడం జరిగింది.

(బి), (సి) మరియు

(డి) ల సిఫారసుల విషయంలో సంబంధిత శాఖలతోను, ఇన్సూరెన్సు కంపెనీలతోను సంప్రదించి ప్రతిపాదనలను చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం మాత్రం సూటిగా చెప్పారు. వారికి ధన్యవాదాలు. కాని చర్యలు మాత్రం సూన్యం. 28.2.2001 నాడు మినిస్టర్ ఫర్ వుమన్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంటాఫ్ వుమన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ ఢిల్లీ వారి నుంచి సవివరమైన సర్క్యులర్ వచ్చింది. ప్రత్యేకించి వీరికి వివధ పథకాలలో కార్యక్రమాల క్రింద వర్క్ ఎక్కువ తీసుకుంటున్నాము. కాబట్టి ఆర్థిక సహాయం ఇస్తామని చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ఈ ఎన్నికల కంటే ముందు కూడా అంగన్‌వాడి కార్యకర్తలు వేలాదిమంది వచ్చి వారు పడుతున్న ఇబ్బందులు చెప్పినప్పుడు వారి కష్టాలు తీరుస్తామని చెప్పారు. ఒక విషయం మనం గమనించాలి. మనం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రు.500 లు మాత్రం ఇస్తున్నాము. కేరళలో దానితోబాటు హెల్పర్స్‌కు, కార్యకర్తలకు రు.300 లు అదనంగా ఇస్తున్నారు. త్రిపురలో రు.330 లు అంగన్‌వాడి కార్యకర్తలకు ఇస్తున్నారు. హెల్పర్‌కు రు.300 లు ఇస్తున్నారు. బెంగాల్‌లో రు.200 లు హెల్పర్లకు, కార్యకర్తలకు ఇస్తున్నారు. మహారాష్ట్రలో కార్యకర్తలకు రు.170 లు అదనంగా ఇస్తున్నారు. హెల్పర్‌కి ఇంకో రు.125 లు ఇస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ఇస్తామని రాష్ట్రప్రభుత్వం ఒప్పుకున్నదే. ఒకవైపు గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి సర్క్యులర్ జారీ చేశారు. ఇది చేయడం వల్ల ఇబ్బంది ఏమిటి? వీరు అర్థాకలితో ఉంటున్నారు. అసలే మహిళలు. వారిని గౌరవించవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది అని రోజూ చెబుతున్నాము. నేను మరో ఉద్దేశ్యంతో చెప్పడం లేదు. అర్థాకలితో ఏమి పని చేస్తారు? మరో పని చేసుకునే అవకాశం లేదు. ఆన్సర్ డి లో అంగన్‌వాడి కేంద్రాలలో అంగన్‌వాడి వర్కర్లు, సహాయకులు చేసిన స్వచ్ఛంద సేవలను ప్రైమరీ పాఠశాలల టీచర్లు, ఎ.ఎన్.ఎమ్‌లు, అట్టి ఇతర గ్రామస్థాయి పదవులలో నియమించుకునేటప్పుడు అదనపు అర్హతలుగా పరిగణించాలి. ఈ పదవుల నియామకంలో నిర్దిష్ట కోటాను నిర్ణయించాలి. అంటున్నారు. మొత్తం సంఖ్య ఎంత? మీరు విశ్లేషించారా? ఏమైనా అర్హులు తేలేట్లు ఉన్నారా, లేదా ? మీరు ప్రాతిపదిక మీద గౌరవ వేతనాన్ని చెల్లించాలని 1998 లోనే ఆదేశాలు జారీ చేశాము అంటున్నారు. నిజమే. దాని ప్రకారం అదనంగా రాష్ట్రప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు. ఇస్తున్నారా? లేదా? గ్రామ సచివాలయాలు పెడుతున్నారు. గ్రామానికి సంబంధించి ఉన్నవారు అర్హులకు దానికి సంబంధించి పోస్టులు క్రియేట్ చేస్తారా, లేదా? కాస్త వివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఆన్సర్ డి కి కూడా మంత్రి గారు వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్.సరస్వతి :- ఈ సిఫారసులకు సంబంధించి మేము ఇతర డిపార్టుమెంటులకు కూడా అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వవలసిందిగా 1998 లోనే ఒక జీఓ జారీ చేయడం జరిగింది. ఆ రకంగా స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఎర్లీ చైల్డ్‌హుడ్ సెంటర్స్‌ను అంగన్‌వాడీ సెంటర్స్ తో మెర్జ్ చేయడం జరిగింది. అలాంటి సెంటర్స్ ఇప్పటివరకు 7322 ఇప్పటివరకు కవర్ చేయడం జరిగింది. ప్రతి అంగన్‌వాడీ వర్కర్‌కు రు.200 లు, హెల్పర్‌కు రు.100 లు అదనంగా వేతనం ఇవ్వడం

జరుగుతున్నది. అదే విధంగా పిఎమ్‌జిపై ప్రాజెక్టు క్రింద ఇక్కడ కొన్ని జిల్లాలు కవర్ అవుతున్నాయి. ఈ ప్రాజెక్టులు దాదాపుగా 13314 అంగన్‌వాడీ సెంటర్స్ కవర్ చేయడం జరుగుతున్నది.
ఉ. 9.40

ఈ ప్రాజెక్టు కవర్ అయిన జిల్లాలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి, చిత్తూరు, అనంతపురం, వరంగల్ మొదలైన జిల్లాలు వున్నాయి. కొన్ని జిల్లాలు పియంజిపై క్రింద కవర్ అవుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ క్రింద పనిచేసిన అంగన్‌వాడీ వర్కర్స్‌కు రు. 50 యివ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, 7322 అంగన్‌వాడీ సెంటర్స్‌లో అమలు చేస్తున్నామని అన్నారు. కానీ మా జిల్లాలో ఎక్కడా కనబడడంలేదు. రావలసిన వేతనాలే సకాలంలో రాక యిబ్బందులుపడుతున్నారు. మంత్రిగారి సమాధానం సభను తప్పు దోవ పట్టించే విధంగా వుంది. నల్గొండ జిల్లాలో ఎన్ని సెంటర్స్‌లో యిస్తున్నారో చెప్పమనండి.

శ్రీమతి యస్. సరస్వతి: రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ సెంటర్స్ దాదాపు 36,877 వున్నాయి. ఈ సెంటర్స్‌లో అంతే మంది వర్కర్స్, అంతేమంది హెల్పర్స్ వున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ విషయంలో ప్రభుత్వం మహిళల పట్ల స్పందించవలసిన విధంగా స్పందించడం లేదు. పేపర్స్‌లో తప్ప ఆచరణలో యివ్వడం లేదు. అందువల్ల అడుగుతున్నాను.

( జవాబు లేదు )

మేడమ్ స్పీకర్: ప్రశ్న నం. 27 (2268) గౌరవసభ్యుని అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

## ఇతర రాష్ట్రాలలో ఎ.పి. డైరీవారి కొత్త విక్రయ కేంద్రాలను ప్రారంభించుట

ప్ర. నం. 28 (2929)

సర్వశ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు(రాజోలు), డి. ఉమామహేశ్వరరావు (నందిగామ), రమేష్ రాథోడ్, శ్రీమతి ఎస్. హైమవతీదేవి(శృంగవరపుకోట), శ్రీమతి ఆర్. శోభ – గౌరవనీయులైన పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత సంవత్సరాలలో రు. 40.00 లక్షల మేరకు నష్టాలు వచ్చినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ, ప్రస్తుత సంవత్సరంలో రు. 1.50 కోట్లమేరకు లాభం ఆర్జించిందనే విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అహ్మదాబాదు, భువనేశ్వర్, కోల్‌కతాలలో సదరు సంస్థలో మూసి వేసిన శాఖలను తిరిగి ప్రారంభించడానికి తీసుకున్న చర్యలేమిటి?
ఇ) నాగపూరు, రాయపూరు, జైపూరులలోను, కొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా విక్రయ కౌంటర్లను ప్రారంభించే ప్రతిపాదన ఏదయినా వుందా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప

అ) గత సంవత్సరంలో అంటే 2001 మార్చి వరకు ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సమాఖ్య లిమిటెడ్‌కు రు. 40.00 కోట్లమేరకు సంచిత నష్టాలు వచ్చాయి. ప్రస్థుత సంవత్సరం అంటే 2000–2001లో ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సమాఖ్య లిమిటెడ్ రు. 40. 61 లక్షల నగదు లాభాన్ని ఆర్జించింది. కానీ, తాత్కాలిక అకౌంట్స్ ప్రకారం ప్రస్థుత సంవత్సరం ( 2000 – 2001) లో వచ్చిన నికర నష్టం రు. 89.56 లక్షలు.
ఆ) భువనేశ్వర్ లోని శాఖ ఇప్పటికే పని చేస్తున్నది. కోల్‌కతాలో శాఖను త్వరలో ప్రారంభించడం అవుతుంది. అహ్మదాబాదులో శాఖను ప్రారంభించే ప్రతిపాదన ఏదీ లేదు.
ఇ) ఇండోర్ లోని సి అండ్ యఫ్ ఏజెంట్ ద్వారా రాయపూర్ శాఖను ఏర్పాటు చేయడమయింది. నాగపూరు , జైపూరులలో శాఖలు ప్రారంభించడం కోసం ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. ' విజయ' ను ఒక అఖిల భారత బ్రాండుగా రూపొందించడానికి గౌహతిలో ఒక శాఖను ప్రారంభించడమయింది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ఎపి డైరీని దేశంలోనే మొదటి స్థానంలోకి తేవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఉత్పత్తులను దేశంలోని అన్ని నగరాలలో అమ్మడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎపి డైరీ నష్టాల్లో వుండడానికి కారణాలు ఏమిటి?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, ఎపి డైరీని దేశం మొత్తంలో వ్యాపింపజేయడానికి ఆ బ్రాండ్ పేరు చిరస్థాయిగా నిలబడడానికి, మనం అన్ని రాష్ట్రాల్లో మార్కెటింగ్ పెంచాలనే ఆలోచనతో వున్నాము. ఇప్పటికే అస్సాంలోని గౌహతి, యుపిలోని బాదు, జమ్ము కాశ్మీర్ లోని జమ్ము, చెన్నయ్, భువనేశ్వర్, బెంగుళూరులలో ఈ యూనిట్స్ సేల్స్ సెంటర్స్‌ను ప్రారంభించడం జరిగింది. వీలైనంతవరకు ఎక్కువ రాష్ట్రాలలో సేల్స్ కౌంటర్స్ ఏర్పాటు చేయడానికి, బిజినెస్ యింప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

## ఐదవ నెంబరు జాతీయ రహదారిని విజయవాడ – రాజమండ్రిల మధ్య వెడల్పు చేయుట

ప్ర. నం. 29 (2961)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయవాడ, రాజమండ్రిల మధ్య 5వ నెంబరు జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా వెడల్పు చేయడానికి ఏదయినా ప్రతిపాదన వున్నదా?
ఆ) అయితే రాజమండ్రి, ఏలూరుల మధ్య పాత జాతీయ రహదారిని కొవ్వూరు, నల్లజెర్ల ద్వారా మరలా పునరుద్ధరించడం జరుగుతున్నదా?
ఇ) సదరు రోడ్డును కొవ్వూరు ద్వారా పునరుద్ధరించే సందర్భంలో 40 కి. మీ. దూరం తగ్గి కోట్లాది రూపాయల జాతీయాదాయం ఆదా అవుతున్న మాట వాస్తవమేనా?
ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :**

అ)అవునండీ!
ఆ) గుండుగొలను నుండి రాజమండ్రి వరకు కొవ్వూరు, నల్లజెర్ల మీదుగా జాతీయ రహదారిగా రోడ్డు స్థాయిని పెంచడానికి ఒక ప్రతిపాదనను పంపడమయినది.
ఇ) అవునండీ !
ఈ) గుండుగొలను నుండి రాజమండ్రి వరకు భీమడోలు, తాడేపల్లిగూడెం, కడియంల ద్వారా ప్రస్తుతం వున్న ఎన్‌హెచ్ 5 కి అదనంగా నల్లజెర్ల, కొవ్వూరు ద్వారా వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దగ్గర మార్గం ద్వారా గుండుగొలను, రాజమండ్రి మధ్య నాలుగు లైన్లను విస్తరింపజేయాలని కూడా కేంద్ర ప్రభుత్వ భారత జాతీయ రహదారుల సంస్థను కోరడం జరిగింది. ప్రస్తుతం వున్న రోడ్డుపై నాలుగు లైన్లను భారత జాతీయ రహదారుల సంస్థ చేపట్టింది. జాతీయ రహదారిగా పాత జాతీయ రహదారిని విస్తరించే విషయాన్ని 10 వ ప్రణాళికలో పరిశీలించడం జరుగుతుందని కేంద్రప్రభుత్వం తెలియజేసింది.

## ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో మరియు జెన్‌కోలలో స్త్రీ అభ్యర్థుల ప్రత్యేక రిక్రూట్‌మెంట్

ప్ర. నం. 30 (1935)

సర్వశ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపూర్), డి.యస్. రెడ్యానాయక్ (డోర్నకల్) – గౌరవనీయులైన ఇంధన శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)ప్రభుత్వ కార్యాలయాలలోను, ప్రభుత్వ నియంత్రణలోగల ఎపి జెన్‌కో, ఎపి ట్రాన్స్‌కోలలోని ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడంలో ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘనకు సంబంధించి ప్రభుత్వానికి ఏవయినా ఫిర్యాదులు అందాయా?
ఆ) 1996 నుండి వున్న బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి మహిళా అభ్యర్థులకు ప్రత్యేక రిక్రూట్‌మెంట్‌ను చేపట్టవలసిందిగా ఎపి జెన్‌కోకు, ఏపి ట్రాన్స్‌కోకు ఆదేశాలను జారీ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?
ఇ) ఉద్దేశ పూర్వకంగా ఉల్లంఘించినట్టి అధికారులపై 1997, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వీసులలో నియామకాల కోసం రిజర్వేషన్స్ క్రమబద్ధీకరణ చట్టం క్రింద ఏదయినా చర్య తీసుకోవడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా?

**ఇంధనం శాఖామంత్రి : ( శ్రీ కె. సుబ్బారాయుడు)**

అ) లేదండీ. ఎపి జెన్‌కో, ఎపి ట్రాన్స్‌కోలలో మహిళల ఉద్యోగాల రిజర్వేషన్స్‌ను అమలు చేయడంలో ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించిన విషయమై ఎట్టి ఫిర్యాదులు అందలేదు.
ఆ) అవునండీ. బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి ట్రాన్స్‌కో, జెన్‌కోలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుంది.
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ప్రభుత్వంలో వున్న మహిళల ఉద్యోగాలకు సంబంధించిన ఖాళీలు ఎన్ని? వాటిని భర్తీచేయడం కోసం త్వరలోనే ఉత్తర్వును జారీ చేయనున్నట్లు సమాధానంలో చెప్పారు. ఏప్రిల్ 8 తరువాత జారీ చేసినట్లుగా పత్రికా ప్రకటనల్లో చూశాము. ప్రభుత్వ ఉన్నత స్థాయి సమావేశాల్లో కూడా మహిళల బ్యాక్‌లాగ్ పోస్ట్‌లను త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. 15 రోజులకు ఒకసారి జరిగే మంత్రిమండలి సమావేశాల్లో వీటికి సంబంధించి రివ్యూ చేస్తారని కూడా ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. మహిళల బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ మాత్రమే కాకుండా రాష్ట్రంలో మొత్తం మీద 8400 యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ వున్నట్లు తెలుస్తోంది. వాటిల్లో మహిళల వేకెన్సీస్ ఎన్ని?

MADAM SPEAKER: How is it possible for the Minister for Power to answer this question?

శ్రీ కె. సుబ్బారాయుడు: నాకు ఎపి జెన్‌కో, ట్రాన్స్‌కో గురించి మాత్రమే తెలుసు. అన్ని నిర్దిష్ట చర్యలు తీసుకున్నాము. మా వద్ద వున్న మహిళల బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ 50 . వాటిని తక్షణమే భర్తీ చేయడం కోసం ప్రాపర్‌గా చర్యలు తీసుకుంటున్నాము. ఎటువంటి యిబ్బంది లేదు.

## రాష్ట్రంలోని పాలిటెక్నిక్ ఉపాధ్యాయులకు ఎ.ఐ.సి.టి.ఇ. వేతన ప్రమాణాల అమలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నం. 30-ఎ (3809- సి)

సర్వశ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కె. లక్ష్మణ్ గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 1996 సవరించిన ఎఐసిటిఇ వేతన స్కేళ్లను పాలిటెక్నిక్ టీచర్లకు మాత్రమే వర్తింపజేయకుండా ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) 1996, సవరించిన ఎఐసిటిఇ వేతన స్కేళ్లను త్వరలో అమలుచేస్తామని సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు 1 . 3 . 2001 నాడు శాసనసభలో హామీ యిచ్చిన విషయం వాస్తవమేనా?
ఇ) గౌరవ ముఖ్యమంత్రిగారు 2001 మార్చి నెలలోనే ఈ ఫైలును ఆమోదించినప్పటికీ ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయకపోవడం కూడా వాస్తవమేనా?
ఈ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి ( శ్రీ యం . దామోదర రెడ్డి):**

అ) పాలిటెక్నిక్ టీచర్లకు 1996, సవరించిన ఎఐసిటిఇ వేతన స్కేళ్లను అమలుచేసే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.
ఆ) అవునండీ.
ఇ, ఈ ) సూత్రప్రాయంగా ఈ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించింది. సవరించిన వేతన స్కేళ్లను అమలుచేయడానికి విధి విధానాలను రూపొందించడం జరుగుతున్నది.

## రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో యూజర్ ఛార్జీలు

S.N.Q.No. 30-B(3808-M)

S/Sri N.Narasimhaiah; S.Rajaiah, Will the Minister for Medical and Health be pleased to state;

a) Whether the Government is aware of death of several needy and suffering people due to their inability to pay user charges prescribed in various Government Hospitals and if so, the details thereof;

b) The action taken by the Government and propose to take to save the lives of poor people of visiting the Government Hospitals, who have no means to pay user charges; and

c) Whether the Government will review its policy and withdraw the said orders?

**MINISTER FOR MEDICAL & FAMILY WELFARE (DR.N. JANARDHAN REDDY):**

a) No Sir. User charges are not collected from White Card holders and other poor patients. No patient is denied treatment for non payment of user charges. Therefore, the question of deaths due to their inability to pay user charges does not arise.

b) No user charges are being collected from the White Card holders and from the persons below poverty line. Treating doctors have discretionary power to provide free treatment to all the genuine poor patients.

c) No Sir, since the user charges are not collected from the poor patients.

**( శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )**

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,యూజర్ ఛార్జెస్‌కు సంబంధించి మంత్రిగారు చెప్పిన సమాధానం వాస్తవానికి కనీసం చేరువలో కూడా లేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే డిసెంబర్ రెండవ వారంలో నా నియోజకవర్గంలోని పామునగల్లు రైతులు యాక్సిడెంట్‌కు గురి అయినారు. ట్రాన్స్‌ఫార్మర్ వారంలో ఐదు సార్లు కాలితే రిపెయిర్స్ కొరకు తీసుకువస్తూ వుండగా యాక్సిడెంట్ జరిగి కొంతమందికి కాళ్లు, చేతులు విరిగాయి. వారిని జీపులో హాస్పిటల్‌కు తీసుకుపోతే, వారికి రక్తాలు కారుతున్నప్పటికీ రు. 50 యిస్తేనే, మిగతా ఛార్జెస్ రు. 80 యిస్తేనే ఎక్స్‌రే తీస్తామని చెప్పి, బయటి వారు ఆ డబ్బు తీసి యిస్తేనే చేశారు. డాక్టర్స్‌కు విచక్షణాధికారాలు యిచ్చామంటున్నారు, అందులో తప్పు లేదు. ఇవన్నీ అర్థం చేసుకుంటారా, లేదా? యూజర్ ఛార్జెస్ పెట్టడం వల్ల సేవలు ఏమయినా మెరుగయ్యాయా? మంత్రివర్యులు స్వయంగా డాక్టర్. మంత్రిగారూ, తమరు ఒకసారి ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్లండి. అన్నీ అర్థం అవుతాయి. డిసెంబర్ 3వ వారంలో మాజీ శాసనసభ్యులు రాఘవరెడ్డిగారు ఉస్మానియా హాస్పిటల్‌లో జాయిన్ అయినారు.

**ఉ.9.50**

రాత్రికి రాత్రి ఎమర్జన్సీ వార్డుకు పోతే యూజర్స్ ఛార్జీస్ వసూలు చేశారు. రాఘవరెడ్డిగారు ఉస్మానియా హాస్పిటల్‌లో జాయిన్ అయితే పాపం పెద్ద మనిషి కదా, ఆయన యూరీన్ పాస్ చేయడానికి లెట్రీన్స్ కూడ లేవు. అక్కడ కనీస ఇన్‌స్ట్రుమెంట్స్ కూడ లేవండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఇందాకటి షార్ట్ నోటీస్ డిస్‌కషన్‌లో ఫస్ట్ మాది ఉందండి. దీని తరువాత అది వస్తుందని అనుకున్నాం . అందులో ఒకటి అడగవలసి ఉంది. ఒక చిన్న *రిక్వెస్టు. పాలిటెక్నిక్ కాలేజీల గురించి* అడగవలసి ఉంది.

ఛైర్మన్ : ఇట్ ఈజ్ ఓవర్ ..

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, బయట మా ఎం .ఎల్.ఏను గేటు దగ్గర పోలీసులు అటకాయించి, మిస్ బిహేవ్ చేశారు. దాని గురించి మాట్లాడడానికి వెళ్లవలసి వచ్చింది. నిన్న పువ్వులు ఇచ్చారు, ఈవేళ మిస్‌బిహేవ్ చేశారు.

ఛైర్మన్ : పువ్వులు ఇవ్వాళ కూడ ఇచ్చారండీ. ఇది అయిపోయినీయండి. లెట్ ది క్వశ్చన్ అవర్ బి ఓవర్.

శ్రీ నోముల నరసింహాయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఇప్పటికైనా సరే ఒక విషయాన్ని అర్థం చేసుకోమని చెపుతున్నాను. నేను చెపుతున్నది వాస్తవాలు. మీరు డబ్బు కలెక్టు చేస్తున్నది నిజం . నిన్న మా శాసనసభ్యులు రాఘవరెడ్డిగారు హాస్టిటల్‌కు వెళ్లి జాయిన్ అయితే కనీస సౌకర్యాలు లేవండి. డాక్టర్స్ లేరండి. ఆర్.ఎం .ఓ. డాక్టర్ తప్ప మిగతా డాక్టర్స్ ఎవరూ లేరు. మంత్రిగారు చాల శ్రద్ధగా ఆలకించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం యొక్క కీర్తికి సంబంధించిన సమస్య ఇది. మనం రోజూ చదివే ఈనాడు దినపత్రికలో కూడ మొన్న 12వ తేదీన ఒక ఆర్టికల్ వచ్చింది. ఉస్మానియా హాస్పిటల్‌లో కనీసం హౌ జ్ సర్జన్స్‌కు గాని, ఎం .డి.లకు గాని సరైన పేషెంట్స్ దొరకడం లేదని వ్రాశారు. గతంలో ఉస్మానియా హాస్పిటల్‌కు మంచి పేరు ఉండేది. ఎంతో మంది రోగులు అక్కడకు వచ్చారు. ఇప్పుడు డాక్టర్సకు రోగులు దొరకని పరిస్థితి వచ్చింది. దాని స్టాండర్డ్స్ పడిపోతున్నాయి. హాస్పిటల్‌కు త్వరలోనే తాళం వేసే పరిస్థితి వచ్చింది అని ఆ పేపర్‌లో వ్రాయబడింది. నేను మీకు ఏది చెప్పినా విమర్శనాత్మకంగా కనపడుతుంది. మీరు స్పోర్టివ్‌గా తీసుకోండి. మీరు యూజర్స్ ఛార్జెస్ వసూలు చేస్తున్నప్పటికీ సేవలు మెరుగు కాలేదు. ముఖ్యమంత్రిగారు గాని, మీరు గాని అడపాదడపా హాస్పిటల్స్ తనిఖీ చేస్తున్నారు, సిబ్బంది మీద గుడ్లురుతున్నారు. దాని వల్ల ప్రయోజనం లేదు. కాబట్టి మీరు అడపాదడపా వెళ్లి అక్కడి విషయాల్ని పూర్తిగా పరిశీలించండి, మీ డైరక్టర్‌ను కూడ తీసుకొని వెళ్లి చూడండి. అంతేకాని, ఎక్కడా యూజర్స్‌ఛార్జెస్ వసూలు చేయడం లేదని చెప్పడం ఆత్మహత్యా సదృశ్యమే అవుతుంది. మరొక్కసారి ఆలోచించి సరైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎన్.జనార్దనరెడ్డి : యూజర్స్ ఛార్జెస్‌ను కేవలం ఎఫోర్డబుల్ పేషెంట్స్ దగ్గర నుండే తీసుకోవడం జరుగుతున్నది. పూర్ పేషెంట్స్ నుండి తీసుకోవడం లేదు. ఆ విధంగా వేము అందరికీ సర్క్యులర్స్ ఇష్యూ చేయడం జరిగింది. యూజర్స్ ఛార్జెస్ క్రింద వసూలు చేస్తున్న డబ్బును హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తిరిగి పేషెంట్స్ కోసమే ఖర్చు పెట్టడం జరుగుతుంది. నరసింహయ్యగారు పి.ఎ.సి. కమిటీతో కాకినాడ వెళ్లి అక్కడ గవర్నమెంట్ హాస్పిటల్ లో యూజర్స్ ఛార్జెస్‌ను ఉపయోగించి చేస్తున్న కార్యక్రమాల్ని చూసి సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా అక్కడి డాక్టర్స్ నాకు చెప్పారు. ఆ మార్పు రావడం చాల సంతోషదాయకం . వారు చెప్పినట్లుగా ఎమర్జన్సీ కేసుల విషయంలో ఎక్కడయినా యూజర్స్ ఛార్జీలు వసూలు చేసినట్లుగా చెపుతున్న కేసు పర్టిక్యులర్స్‌ను నాకు ఇచ్చినట్లయితే విచారిస్తాం . ఎమర్జన్సీ కేసుల విషయంలో యూజర్స్ ఛార్జీలు పే చేసే వరకు కేసును ఆపివేయమని ఎక్కడా లేదు. ఎమర్జ న్సీ కేసులకు ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి ఉండదు అని గౌరవ సభ్యులకు మనవి

చేస్తున్నాను. పెద్దలు రాఘవరెడ్డిగారి విషయం చెప్పారు. వారి దగ్గర నుండి యూజర్స్ ఛార్జీలు వసూలు చేయరు. వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. అయితే ఉస్మానియా హాస్పిటల్‌లో మరుగు దొడ్లు కూడ లేవని చెప్పారు. నేను పర్సనల్‌గా వెళ్లి పరిశీలిస్తాను. తరువాత, అక్కడకు పేషెంట్స్ రాని విషయం గురించి చెప్పారు. అక్కడకు చాల మంది పేషెంట్స్ రావడం జరుగుతున్నది. ఇప్పుడు అక్కడ చాల చక్కగా వైద్యం జరుగుతున్నది. ఇంకా ఇంప్రూవ్ చేయడానికి గౌరవ సభ్యుల సూచనల్ని తీసుకొని, అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుంది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ చూసి నేను సంతృప్తి చెందానని చెప్పారు. కాని నేను అప్పుడే జిల్లా కలెక్టరుతో చెప్పాను--అయ్యా మీరు బ్రిటిష్ ప్రభుత్వాన్నే తలపింప చేస్తున్నారని చెప్పాను. అక్కడ వసూలు చేసిన కోటి రూపాయలను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు పెట్టుకునే దురవస్థ వచ్చింది. మీరు వసూలు చేసే యూజర్స్ ఛార్జెస్‌ను మెడికల్ ఫెసిలిటీస్ ఇంప్రూవ్ చేయడానికి ఖర్చు పెట్టండి. దానికి పెట్టడం లేదు. ఎక్విప్‌మెంట్ కొనుగోలు కోసం ఖర్చు పెట్టకుండా, నిర్మాణం కోసం ఖర్చు పెడుతున్నారు. నేను మొన్ననే హైదరాబాద్‌లోని మెటర్నిటీ హాస్పిటల్ గురించి చెప్పాను అక్కడ వసూలు చేసిన దానిని బిల్డింగ్ రిపేర్స్ కోసం ఖర్చు పెట్టుకున్నారు. ఈ యూజర్స్ ఛార్జెస్ వసూలు చేసి మీరు సేవల్ని మెరుగుపరిచారా? అదనంగా డాక్టర్స్‌ను ఏమైన తీసుకొన్నారా? నేను ఇ.ఎన్.టి. హాస్పిటల్‌కు వెళ్లితే, యూజర్స్ ఛార్జీల పేరుతో అధికంగా ఫీజు వసూలు చేస్తున్నారు. కార్పోరేట్ హాస్పిటల్స్‌లాగా వసూలు చేస్తున్నారు. ఆ విధంగా అక్కడ దోపిడీ జరుగుతున్నది చూడండి అంటే, మీరు రియాక్ట్ కాకపోతే ఎట్లా? మీరు దానిని ఎట్లా నియంత్రిస్తున్నారు? మీరు వసూలు చేస్తున్న డబ్బుని ఎట్లా సమన్వయపరచి ఖర్చుపెడుతున్నారు?

డా. ఎన్. జనర్ధానరెడ్డి : అధ్యక్షా, యూజర్స్ ఛార్జీల క్రింద వసూలు చేసే డబ్బుని పేషంట్ల అవ సరాలకే ఖర్చు చేయడం జరుగుతుంది. శానిటేషన్ కొరకు, ఎక్విప్‌మెంట్ రిపేర్స్ కోసం వినియోగించమని చెప్పాం . పేషెంట్స్ డ్రగ్స్ పర్చేజ్ కొరకు కూడ వినియోగించవచ్చు . ఎక్కడయినా ఒకవేళ అధికంగా వసూలు చేస్తున్న సమాచారం ఉంటే ఇవ్వండి నేను చర్యలు తీసుకొంటాను. మీరు ఇ.ఎన్.టి. హాస్పిటల్ గురించి చెప్పారు ఐ విల్ రెవ్యూ ఇట్. ఎక్కడయినా అటువంటి పొరపాట్లు జరుగుతుంటే దానిని సరిదిద్దుతాం. అట్లాగే ఉస్మానియా హాస్పిటల్ విషయాల్ని కూడ సరిదిద్దుతాం . ఏరియా హాస్పిటల్స్‌కు సంబంధించినంతవరకు డెవలప్‌మెంట్ సొసైటీలకు గౌరవ శాసనసభ్యులే అధ్యక్షులుగా ఉంటారు కాబట్టి స్థానికంగా ఎంత డబ్బు వసూలు చేయాలి అనేది వాళ్లు నిర్ణయించుకోవచ్చు .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చేది పేదలే. కాని ఈవేళ ప్రభుత్వం యూజర్స్ ఛార్జెస్ పేరు మీద వడ్డిస్తున్న వడ్డింపులు చూస్తూ ఉంటే, అవి ప్రయివేట్ హాస్పిటల్స్‌ను మరపింప చేస్తున్నాయి. ప్రయివేట్ హాస్పిటల్స్ వాళ్ల కంటే అడ్మిషన్ ఫీజులని చెప్పి, నాలుగైదు రూపాయాలు అధికంగానే వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు కూడ వసూలు చేయాలని నిబంధన పెట్టారు. ఈ విధంగా పేద పేషెంట్స్ దగ్గర నుండి ఛార్జీలను వసూలు చేసే ప్రతిపాదన మన రాష్ట్రంలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లోనూ లేదు. ప్రపంచ బ్యాంక్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వీటిని వసూలు చేస్తూ, ప్రజల మీద భారం వేస్తున్నారు. కాబట్టి దీనిని విరమించుకోండి.

డా. ఎన్. జనార్దనరెడ్డి : అధ్యక్షా, ప్రతి ఒక్క దానిని ప్రపంచ బ్యాంక్‌తో ముడిపెట్టడం సరికాదు. హాస్పిటల్స్ డెవలప్‌మెంట్ కోసమే యూజర్స్ ఛార్జీలను వినియోగించమని ఆదేశించాం . నేను మరొక్కసారి మనవి చేస్తున్నానమ, ఏరియా హాస్పిటల్స్ యొక్క డెవలప్‌మెంట్ సొసైటీలకు గౌరవ శాసనసభ్యులే అధ్యక్షులుగా ఉంటారు కాబట్టి వారు ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకొని, ఎక్కడయినా ఎక్కువుగా వసూలు చేస్తూ ఉంటే, దానిని తగ్గించుకునే అధికారం వారికి ఉంది.

ఉ.10.00

# జీరో అవర్

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ (:- అధ్యక్షా, నేను చెప్పబోయేది పంచాయతీరాజ్ మంత్రి గారికి సంబంధించింది. గత సెప్టెంబరులోఅసెంబ్లీ నడచినపుడు గౌరవ పంచాయతీరాజ్ మంత్రి గారి నుంచి ఒక లేఖ వచ్చింది. ప్రైమ్ మినిస్టర్ సడక్ యోజన గురించి సెప్టెంబరు 30వ తేదీ లోపల ప్రపోజల్సు ఇవ్వమని. దానికి నేను నా నియోజకవర్గంలో కొన్ని ప్రపోజల్సు ఇచ్చాను. తర్వాత గత నెలలో అన్ని ప్రపోజల్సు ఒకేసారి టేకప్ చేయడానికి సాధ్యపడదని, రూ.ఒక కోటీ 50 లక్షలకు మించకుండా మళ్లీ ప్రపోజల్సు ఇవ్వమనీ అన్నారు. అది కూడా ఇచ్చాము. అయితే అందుకు విరుద్ధంగా ఆ ప్రపోజల్సును పక్కన పెట్టి, వేరే రోడ్సుకు శాంక్షను ఇచ్చినట్లు తెలిసింది. ఏదో నా నియోజకవర్గంలో వచ్చింది కదా అని సరిపెట్టుకున్నాను. జహీరాబాద్ మండలంలో అల్గోల్ నుంచి కొత్తూరు వరకూ లింక్ రోడ్డును రూ.53 లక్షలతో చేయబోతున్నట్లు తెలిసింది. ఈ రోడ్డు ఎవరికీ ఉపయోగపడదు. నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన ఈ రోడ్డు ' విలేజ్ టు విలేజ్ ' పెట్టారు. ఇది ఎవరికీ ఉపయోగపడదు. నా నియోజకవర్గంలో అన్ని రోడ్లూ అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. అందువల్ల ఆర్టీసీ బస్సు సర్వీసులను కూడా విరమించుకున్నారు. అటువంటి రోడ్సుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఎవరికీ పనికిరాని రోడ్సును టేకప్ చేస్తున్నారు. మరి వారికి ఎవరు చెప్పారో గాని, రూ.53 లక్షల ప్రజాధనం దుర్వినియోగం కాబోతోంది. ఈ విధంగా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మంత్రి గారి మీద ఉంది. కాబట్టి అట్టి రోడ్సును విరమింపజేసి ప్రాధాన్యత కలిగిన రోడ్సును చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

SRI K.R.SURESH REDDY: I would like to make a small submission.

CHAIRMAN: No.

SRI K.R.SURESH REDDY: Not relevant to the subject. The Hon'ble Speaker had given a direction to the Government. Whenever issues are raised during Zero Hour, reply should be sent to the Member concerned within fifteen days. లాస్ట్ సెషన్ గాని, అంతకు ముందు గాని జీరో అవర్లో మేము రెయిజ్ చేసిన వాటికి సమాధానాలు రావడం లేదు. స్పీకరు గారు ఇచ్చిన డైరెక్షన్సును 'రీయిటరేట్' చేసి, 15 రోజులలో సమాధానం వచ్చే విధంగా ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.

CHAIRMAN: Now, they will furnish replies.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) :- అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం మత్స్య శాఖా మంత్రి గారికి ఉద్దేశించబడింది. అధ్యక్షా, మన రాష్ట్రానికి సంబంధించి దాదాపు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. ఈ సముద్ర తీరాన్ని ఆధారంగా చేసుకుని వేలాది గ్రామాలలో ఉండే మత్స్యకారులు చేపల వేటను వృత్తిగా చేసుకుని తమ జీవనాన్ని సాగిస్తున్నారు. ఈరోజున కృష్ణపట్నం, కళింగపట్నం, నిజాంపట్నం, మచిలీపట్నం, విశాఖపట్నం, కాకినాడ తదితర ప్రాంతాలలో రేవులను ఆధారం చేసుకుని అనేక యాంత్రిక మర పడవలతో చేపల వేట చేస్తున్నారు. ఈ యాంత్రిక పడవలకు ముడి సరుకు డీజిల్ ఆయిల్. దీని ధర చాలా ఎక్కువగా పెరగడం వల్ల, రొయ్యలు, చేపల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పడిపోవడం వల్ల, చేపల వేట వృత్తిగా పెట్టుకున్న వారికి అది లాభదాయకంగా లేదు. వారందరూ అడుగుతున్నారు, మేము వాడే డీసిల్ మీద అమ్మకం పన్ను రాయితీ ఇస్తే చేపల వేటను లాభసాటిగా చేసుకోడానికి అవకాశం ఉంటుంది అని. దీని మూలంగా కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆర్జిస్తున్నాము. ఎగుమతి ఆధారమైన ఈ పరిశ్రమను ఆదుకోడానికి డీసిల్ ఆయిల్ మీద అమ్మకం పన్ను రాయితీ

**جناب سید سجاد۔** محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ ضلع کڑپہ کے اندر کڑپہ سے 8 کیلو میٹر دور پر بگاونکا پراجکٹ( Buggavank Project ) کا پانی بغیر کسی کو اطلاع دیئے اچانک چھوڑ دیا گیا جس کی وجہہ سے نہ صرف ندی سے متصل علاقے بلکہ 90 فیصد کڑپہ Town زیر آب آ گیا جس کی وجہہ ہزاروں افراد بے گھر ہو گئے غیر سرکاری اطلاعات کے مطابق ایک سو سے زیادہ افراد پانی میں بہہ گئے حکومت کے اندازہ کے مطابق 100 کروڑ روپیے کا نقصان ہوا ۔ چیف منسٹر نے دوسرے ہی دن بتاریخ 2001 - 10 - 17 کو کڑپہ کا ہنگامہ دورہ کیا تھا اس وقت چیف منسٹر صاحب نے 4 کروڑ روپیئے اقلیتی فائینانس کارپوریشن کو جاری کرنے کا اعلان کیا ۔ دوسرے ہی دن اقلیتی فینانس کارپوریشن کے مینیجنگ ڈائریکٹر مسٹر قادر علی خاں کی قیادت میں دیگر عہدیداروں نے متاثرہ علاقوں کا دورہ کیا اور خود انھوں نے متاثرین سے ملاقات کی اور لون دینے کیلئے درخواستیں طلب کیں۔ تقریبا 2,437 متاثرہ افراد نے لونس کیلئے درخواستیں دیئے ۔ چیف منسٹر صاحب نے 4 کروڑ روپیئے دینے کا اعلان کئے تھے لیکن صرف 1.5 کروڑ روپیے ہی اقلیتی فینانس کارپوریشن کو جاری کئے گئے ۔ ان متاثرہ افراد کو کوئی لون نہیں ملا جس کی وجہہ سے وہ ناقابل برداشت پریشانی میں مبتلا ہو گئے ۔ فوتی صداقتنامے صرف پانچ، چھ لوگوں کو دئے گئے ۔ کئی لوگ پانی میں بہہ گئے اور کئی لوگوں کے نعشوں کی شناخت نہیں ہو سکی۔ فوتی صداقتنامے ان کے متعلقہ خاندان کو جاری نہیں کئے گئے – جس کی وجہہ سے وہ ایکس گریشاء لینے کے مستحق بھی نہیں ہوئے۔ میڈیم اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ اقلیتوں کی جان و مال کی حفاظت کرنا حکومت کا کام ہے ۔ ان کی مدد کرنے کے اعلانات کر کے مدد نہ کرنا یہ حکومت کی حرکت اچھی نہیں ہے ۔ شہر حیدرآباد میں بلدیہ کے الیکشن قریب ہونے کی وجہہ سے شہر حیدرآباد میں بڑے بڑے اعلانات کئے جا رہے ہیں اور پیسے بھی جاری کر رہے ہیں – میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ کیا کڑپہ کے انسان انسان نہیں ہیں! وہاں کے غریب لوگوں کی مدد کی جائے ۔ جو بھی لوگ پانی میں بہہ گئے ہیں اور جو نعشوں کی شناخت نہیں ہو رہی ہے ان لوگوں کے افراد خاندان کو فوتی صداقتنامے فوری جاری کئے جائیں تاکہ وہ اقلیتی فینانس کارپوریشن سے لون لے سکیں اور ایکس گریشاء بھی حاصل کر سکیں –

**جناب ٹی دیویندر گوڑ۔** سید سجاد صاحب جو کہے ہیں میں اس کو نوٹ کر لیا ہوں لیکن وہ اتنی لمبی تقریر کرتے جا رہے ہیں کہ وہ کبھی حیدرآباد کے الیکشن کے تعلق سے کہہ رہے ہیں کبھی کڑپہ کے بارے میں ۔ زیرو اوور میں کئی سبجیکٹ پر بات کریں تو ہم کیا لکھ سکتے ہیں –

ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఈ రాయితీ గుజరాత్, మహరాష్ట్ర, కర్ణాటక, గోవా రాష్ట్రాలలో అమలులో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం డీజిల్ మీద రాయితీ ఇస్తే ఇటువంటి రాయితీ ఇచ్చిన రాష్ట్రాలలో ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వం కూడా డీజిల్ మీద సెంట్రల్ ఎక్సయిజ్ ఎంగ్జంప్షన్ ఇచ్చే స్కీము అమలు చేస్తుంది. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం సేల్సు టాక్సు మీద రాయితీ ఇస్తే తద్వారా కేంద్ర ప్రభుత్వం యిచ్చే రాయితీ మీద మత్స్యకారులకు లాభసాటిగా తీసుకువచ్చే అవకాశం ఉంది. గతంలో మత్స్యకారులు ఆందోళన చేసినపుడు ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు. కాబట్టి వెంటనే చర్య తీసుకుని మత్స్యకారులను ఆదుకుని, డీసిల్ మీద అమ్మకం పన్ను రాయితీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు :– నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా. ఇది పరిశీలనలో ఉంది.

ఉ 10 . 10

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది ఇరిగేషన్ మంత్రిగారిని సంబంధించిన అంశం . ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో ఎస్ఎల్బిసికి సంబంధించిన సమస్య . అక్కడ మొత్తం నాలుగు మోటార్లు వేస్తామని చెప్పి ఇప్పటికి ఒకటి వేశారు . మిగిలిన మూడు మోటార్లు ఎప్పుడు అరేంజ్ చేస్తారు ? మార్చి వరకు చేస్తామన్నారు ఇంతవరకు రాలేదు . ఇది కాక ప్రధానకాలువ రెండున్నర మూడు కిలోమీటర్లు ఇంకా పూర్తి కావలసి ఉంది . పానగల్ చెరువు కత్తువ ఎత్తు చేసే పని కూడా పూర్తి కాలేదు . ఇది పూర్తి కాకుండా మూసిలోకి నీళ్లుపోతే ఇది ఆలస్యం జరుగుతుంది . కాబట్టి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇది పూర్తవుతుంది . అన్యాయం ఏమిటంటే, దీని మెయిన్ డిజయిన్ కాలువ పూర్తి చేసేవరకు టెండర్లు కాల్ఫర్ చేయడానికి లేదు . అందుకు విరుద్ధంగా చేసినందుకు అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . చివరగా ఒక అంశం చెప్పి ముగిస్తాను . నల్గొండ జిల్లా ప్రజలను ఫ్లోరిన్ నుండి కాపాడాలంటే మూడు మోటార్లు అరేంజ్ చేసి ఫిబ్రవరి వరకు నడపండి . దానివలన మిగిలిన చెరువులకు నీరు రావడానికి అవకాశం ఏర్పడడమే కాకుండా ఫ్లోరిన్ కంటెంట్ తగ్గడానికి అవకాశం ఉంది . ఎంత చెప్పినా ఈ విషయం మరొకరకంగా ఆలోచిస్తున్నారు . ఇది డబ్బులు లేకుండా అయే పని . ఎస్ఎల్బిసి వరద కాలువకూడా పనులు చేపట్టకుండా ఉన్నందున ప్రజలంతా ఆందోళనతో వున్నారు . వారి ఆందోళనలో భాగం పంచుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది . దయచేసి మంత్రిగారు వెంటనే వీటిపై పాజిటివ్గా రియాక్ట్ అయి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : గౌరవసభ్యులు నర్సింహయ్యగారు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది . తప్పకుండా వెంటనే తగుచర్యలు తీసుకుంటాము .

శ్రీమతి జోహార్ మోచర్ల (అచంట) : అధ్యక్షా, నా కానిస్టిట్యుయెన్సీలో 10 హాస్టల్స్ ఉన్నాయి . దాంట్లో పక్కా బిల్డింగులు మాత్రం రెండింటికి మాత్రమే ఉన్నాయి . ముఖ్యంగా బిసి హాస్టల్ పోడేరు మండలం జున్నరు గ్రామంలో పెద్ద కాలువ ప్రక్కన హాస్టల్ వున్నందున అక్కడి బాలురు ఆ కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని అక్కడ వార్డెన్లు ఆందోళన పడుతున్నారు . గతంలో మంత్రివర్యుల దృష్టికి తెచ్చాను . ఆ హాస్టల్స్ గురించి వెంటనే తగినచర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ నరసింహా రావు : గౌరవసభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ ఆర్ సాయినాథ్ గౌడ్ (గూటి) : అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో కురిసిన భారీవర్షాల వలన పంట పూర్తిగా దెబ్బతింది . పనికి ఆహార పథకం వలన రైతులకు కొంతలో కొంత మేలుజరిగి వారు పరిసర ప్రాంతాలు వదలకుండా పనిచేసుకుంటున్నారు . అయితే రైతులు పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టపోయిన పరిస్థితి ఉంది . గతంలో కూడా పూర్తిగా పంటలు ఫెయిల్ అయినప్పుడు ఇన్స్యూర్ చేసిన రైతులకు మూడు మండలాల్లో కవర్ కాలేదు . జీరో పర్సంట్ వచ్చింది . అందువలన మండలాన్ని యూనిట్గా కాకుండా గ్రామాన్ని యూనిట్గా తీసుకోవాలని కోరుతున్నాను . గుత్తి నియోజకవర్గంలోని గుంతకల్ మండలంలో జీరో ఇన్స్యూరెన్స్ వచ్చింది . ఈరోజు గుత్తి, గుంతకల్, పెద్దోడు మండలల్లో శనక్కాయపంట ఎకరానికి మూడు నాలుగు మూటలు కూడా రావడంలేదు . వ్యాపారస్థులు కొనడానికి కూడా ముందుకు రావడంలేదు . ఈ పరిస్థితిలో రైతులు ఇన్స్యూరెన్స్ చేసినది కవర్ అయ్యేలా ప్రభుత్వం చూడాలి . దయచేసి రైతుల రిస్క్కు వచ్చి వారికి కాంపెన్సేషన్ కట్టించేదానికి ప్రభుత్వం కృషి చేయాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు : గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది . తగినచర్యలు తీసుకుంటాము .

## అర్జీల సమర్పణ

శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, ఇది ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ పేరుతో ఇల్లీగల్‌గా ఇతరులు ఆ సర్టిఫికెట్ వాడుకుని తద్వారా వారికి రావలసిన రాయితీలను రాకుండా చేస్తున్నందున దీనిని పరిశీలించాలని కోరుతున్నాను . ఇది కాక మక్కా మసీదులో ఆస్బెస్టాస్ , ప్లాస్టిక్ సిలింగ్స్‌ను ఓపెన్ ఏరియా క్రింద కట్టాలని ఒక పిటీషన్ ఇస్తున్నాను . ఉర్దూ లైబ్రరీని మైనారిటి వెల్ఫేర్ ఆఫీసర్ ఆక్రమించుకున్నందున దానిని కూడా పరిశీలించాలని కోరుతున్నాను .

( ఛైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ ఎం బుద్ధప్రసాద్ (అవనిగడ్డ) : అధ్యక్షా, కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 60 మంది సిబ్బందికి గత సంవత్సర కాలంగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు . వారు ఇచ్చిన అర్జీని పిటీషన్ కమిటికి సమర్పిస్తున్నాను .

( ఛైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ వి . వరద రామారావు (తెర్లం): అధ్యక్షా, ఇది ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది . విజయనగరం జిల్లాలో దేవాలయాలలో జరుగుతున్న అవకతవకలు తమదృష్టికి తెచ్చి పిటీషన్ ఇస్తున్నాను.

( ఛైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ పై జి శివరామ రెడ్డి (ఉరవకొండ): అధ్యక్షా, మా జిల్లాలో గీత కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు . బాల కార్మికులు కూడా చాలా ఎక్కువగా ఉన్నారు . దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను .

( ఛైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఇంగ్లీషు మీడియం స్కూలు విషయం పెండింగ్ వుంది . దానిని వెంటనే పరిశీలించాలని కోరుతున్నాను .

( ఛైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ రైతుల సమస్య గురించి ప్రస్తావించుతున్నాను . సాగునీరు వేరే జిల్లాలకు అక్కడ నుండి పోతుంది గానీ లెఫ్ట్‌కెనాల్ రైతులకు ఒకరకంగా, రైట్ కెనాల్ రైతులకు ఒక విధమయిన పరిస్థితి ఉంది . మంత్రి శ్రీ కడియం శ్రీహరిగారిని లెఫ్ట్‌కెనాల్ రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను .

( చైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ ఎం. మారెప్ప (ఆలూరు) : అధ్యక్షా, ములుగు గణపవరం , ఖర్గపలి గ్రామ నివాసి అయిన ఒక దళితుని భూమిని ఒక ఉద్యోగ భూస్వామి తనపేరుపై పట్టా తీసుకున్నారు . కాబట్టి ఆయనకు న్యాయం చేయాలని కోరుతున్నాను .

( చైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

శ్రీ పి బ్రహ్మయ్య (రాజంపేట్): అధ్యక్షా, ఈ నెల 16, 17 తేదీలలో నందలూరు మండలం సోమశిల ముంపు వాసులైన కొమ్మూరు అరుంధతి వాడలో 6 మంది అకస్మాత్తుగా చనిపోయారు . బ్యాక్‌వాటర్ వలన ఇబ్బంది కలిగి కొమ్మూరు అరుంధతివాడ, హరిజన వాడ, గోపవరం మండలం రేకలగుంట అరుంధతి వాడ, హరిజన వాడలలో కూడా ఇదే పరిస్థితి ఉంది కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారు వెంటనే ఈ విషయంలో తగుచర్యలు తీసుకోవాలి . బ్యాక్‌వాటర్‌తో వచ్చిన కళేబరాల కుళ్లు వలన ఏర్పడిన దోమలతో అనారోగ్యం వస్తున్నది . ఇది చాలా తీవ్ర మైన సమస్య . మేజర్ ఇరిగే షన్ మంత్రిగారు కూడా దీనికి స్పందించాలని కోరుతున్నాను . సోమశిల బ్యాక్‌వాటర్ విపరీతంగా గ్రామాలలోవచ్చి చాలా ప్రమాదకరంగా ఉంది . ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు . ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను .

( చైర్మన్‌కు పిటీషన్ సమర్పించారు )

CHAIRMAN : Now, I adjourn the House for Teabreak for 10 minutes .

( The House then adjourned for Teabreak at 10.20 AM )

**(సభ ఉదయం గం. 10.34 ని.లకు తిరిగి సమావేశమైనది)**
**(శ్రీ ఎం.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)**

CHAIRMAN: We shall take up discussion on Minimum Support Price.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

SRI P.GOVARDHAN REDDY(Munugode) : Before that, we would like to have clarification from the Government on 6 Point Formula.

ఛైర్మన్ : ఇది అయిపోనీయండి, మీరు తరువాత మాట్లాడవచ్చు.

డా. జి.చిన్నారెడ్డి : సర్, సిక్స్ పాయింట్ ఫార్ములా పైన క్లారిఫికేషన్ ఇవ్వమనండి.

శ్రీ పి.గోవర్ధన్ రెడ్డి : తెలంగాణా ప్రాంతంపై ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు? It is the life and death question of the Telangana people.

ఛైర్మన్ : ముందర ఈ సబ్జక్ట్‌ను అయిపోనీయండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్ధిపేట): అధ్యక్షా, సిక్స్ పాయింట్ ఫార్ములాకు సంబంధించి గవర్నమెంట్ అమెండ్‌మెంట్ తీసుకొచ్చింది. 6 Point Formula is supposed to be an important issue as far as Telangana region is concerned. ఈ అమెండ్‌మెంట్ తెచ్చే ముందు ఖచ్చితంగా అన్ని పక్షాల వారిని సమావేశానికి పిలిచి మాట్లాడి, శాసన సభను కూడా విశ్వాసం లోకి తీసుకుని వుండాల్సింది. ప్రభుత్వం ఎవరికీ చెప్పకుండా అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. అసలు ఇది ఏమిటి అనేది మాకు తెలియడం లేదు. ఏమి జరిగింది, దీని ద్వారా ఏమి అనౌన్స్ చేసారు అనేది చెబితే సరిపోతుంది. సభకు క్లారిఫై చేయాలి, ఇది న్యాయమైంది. You may kindly direct the Government to give clarifications.

DR.G.CHINNA REDDY: The Gazette of India, Extraordinary, Part I, Section 3 ......

CHAIRMAN: Why do you go into the merit of it? You ask for clarification.

డా. జి.చిన్నారెడ్డి : మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్, న్యూ ఢిల్లీ పేరిట ఫిబ్రవరి 4, 2001 గెజెట్‌లో in Section 3, ఇది ప్రింట్ అయింది. ఇందులో ఏమంటున్నారంటే, "Notwithstanding anything contained in sub-paragraphs (1), (2), (3) and (4) the State Government may declare any part or parts of the State as a local area for direct recruitment to any posts belonging to any Non-Gazetted category in any Department of the State Government with effect from such date as may be notified by the State Government on this behalf."

CHAIRMAN: Why do you go into the merit of it? The Government will clarify.

డా. జి.చిన్నారెడ్డి : సర్, ఒక ప్రక్క చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. ఎంప్లాయ్‌మెంట్ దొరకక తెలంగాణా ప్రాంతంలో వుండే నిరుద్యోగులు ఎక్స్‌ట్రీమిజమ్ వైపు ఆకర్షితులు అవుతున్నారు.

CHAIRMAN: Chinna Reddy Garu, please listen to me. You say that it is an amendment. There is no secret about it. The Government will definitely give its clarifications. Why do you worry about it.

డా. జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇవ్వవలసింది పోయి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అయిన సిక్స్ పాయింట్ ఫార్ములాను అమెండ్ చేసింది. ఎందుకు ఆ విధంగా చేసారనేదానిపై క్లారిఫికేషన్ ఇవ్వాలి. నిన్న 610 జి.ఒ. పైన అఖిలపక్ష సమావేశాన్ని ముఖ్యమంత్రి గారు నిర్వహించడం జరిగింది. ఆ సమావేశంలో ఈ విషయం చెప్పి వాకౌట్ చేయడం జరిగింది. మీరు సిక్స్ పాయింట్ ఫార్ములాను అమెండ్ చేసిన తరువాత, 610 జి.ఒ.ను అమలు చేస్తామనే మాట చెప్పడం జరిగింది. ఆ సందర్భంలో ప్రస్తుత భారీ, మధ్యతరహా నీటి పారుదల శాఖా మాత్యులు, అప్పటి పాఠశాల విద్యాశాఖామాత్యులు కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ, స్కూల్ ఎడ్యుకేషన్‌లో టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి, డి.ఎస్.సి.ని కాన్స్టిట్యూట్ చేయడానికి ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగిందని చెప్పారు. అయితే అది స్కూల్ ఎడ్యుకేషన్‌కు మాత్రమే కాకుండా నేను ఇందాక చదివిన లాస్ట్ పేరాలో స్టేట్ గవర్నమెంట్‌కు స్వీపింగ్ పవర్స్ ఇవ్వడం జరిగింది. స్టేట్ మొత్తాన్ని ఒక జోన్‌గా చేయడం జరిగింది. అంటే నాన్ గెజెటెడ్ పోస్టులను కూడా జోనల్ సిస్టమ్‌ను అనుసరించకుండా అపాయింట్‌మెంట్ చేసుకోవచ్చు, బదిలీలు చేయవచ్చని అందులో చెప్పడం జరిగింది.

ఉ.10.40

శ్రీ కడియం శ్రీహరి: డిఎస్‌సి 2000కి ముందు రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి డిస్ట్రిక్ట్‌ను ఒక యూనిట్‌గా చేసి రిక్రూట్‌మెంట్ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వమని ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు అమెండ్‌మెంట్ కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వెళ్లడం జరిగింది. అమెండ్‌మెంట్ రాకముందు టీచర్స్‌యొక్క స్కేల్స్ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో చెప్పినదానికన్నా, ఎల్‌డిసి స్కేల్‌కన్నా ఎక్కువ ఉన్నాయి. కాబట్టి డిస్ట్రిక్ట్‌ని యూనిట్‌గా తీసుకొని చేయలేదు. ఉదాహరణకు జోన్ 5లోఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలోఎడ్యుకేషనల్ ఫెసిలిటిస్ ఎక్కువగా ఉండడంవల్ల వరంగల్ జిల్లా అభ్యర్థులు ఆదిలాబాద్ వెళుతున్నారు. అక్కడ రిక్రూట్ అవుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆ లోకల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంది. జోన్ 6లో అందరూ వచ్చి రంగారెడ్డిజిల్లాలో అప్లయి చేస్తున్నారు. వారికి అన్యాయం జరుగుతోందని ఆలోచించి జిల్లాను యూనిట్‌గా తీసుకొని రిక్రూట్‌మెంట్ చేస్తే ఆ జిల్లావారికి న్యాయం చేయడానికి వీలుంటుందనే మంచి ఉద్దేశ్యంతో ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి అమెండ్‌మెంట్ కోసం రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగింది. దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకుని మీరు డిస్ట్రిక్ట్‌ని యూనిట్‌గా తీసుకొని స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి, పిఇటి పోస్టులు రిక్రూట్‌మెంట్ చేసుకోమని అనుమతి ఇవ్వడం జరిగింది.

రెండవది మొన్నటికి మొన్న డిఎస్‌సి 2001కి సంబంధించిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో సిక్స్‌పాయింట్ ఫార్ములాలో ఎల్‌డిసి, ఎస్‌జిటి, పిఇటి పోస్టులన్నీ ఆనాడు ఈక్వెలెంట్ బేసిక్‌పేలో ఉన్నాయి కాబట్టి వాటినిబట్టి డిస్ట్రిక్ట్ యూనిట్ క్రింద రావాలనే ఆలోచన చేయడం జరిగింది. డిస్ట్రిక్ట్ యూనిట్‌కి వస్తే రిజర్వేషన్ 80:20 లోకల్, నాన్ లోకల్ క్రింద వస్తుంది. కానీ సబ్‌సీక్వెంట్ పే స్కేల్‌లో టీచర్ స్కేల్ పెరగడంవల్ల 70:30కి తీసుకువెళ్లారు. అది కూడా కరెక్ట్ కాదని భావించి రాష్ట్ర ప్రభుత్వం దీనికి కూడా అమెండ్‌మెంట్ కోసం 80:20 రిక్రూట్‌మెంటకు అనుమతి ఇవ్వాలనే అమెండ్‌మెంట్ కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి వెళ్లింది. ఈ టీచర్ పోస్టులేకాక ఇతర నాన్ గెజిటెడ్ పోస్టులుకూడా లోకల్‌గా చేసుకోదలిస్తే మాకు ఏ అభ్యంతరం లేదని, పర్టిక్యులర్‌గా పైనచెప్పిన అమెండ్‌మెంట్స్‌కాక ఇంకా వేరే క్యాటగిరి పోస్టులు కూడాలోకల్‌గాడిక్లేర్ చేసుకోవడానికి మాకు అభ్యంతరం లేదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చింది. This amendment and this Order from the Government of India will further strengthen the 6 Point Formula and will safeguard the interests of locals. అసలు వీరికి ఎందుకు అనుమానం వచ్చిందో మాకు అర్థం కావడం లేదు. దీనిని తప్పుగా వక్రీకరించి తప్పుడు మెసేజ్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డిః గౌరవ మంత్రిగారు పాఠశాల విద్యకు సంబంధించి టీచర్ రిక్రూట్‌మెంట్‌గురించి చెప్పారు. బాగా ఉంది. మేము కాదనడం లేదు. కాని లాస్ట్ పేరాలో స్వీపింగ్ పవర్స్ ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం దీనిని మిస్‌యూజ్ చేయడానికి అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. ఈనాడు వారు క్యాటగిరిస్ చెప్పారు. లోయర్ క్యాటగిరిస్ చూసినట్లయితే, 80:20 లోకల్, ఎవరయినా రావచ్చు, అదే విధంగా గ్రూప్ 2 పోస్టులకు చూస్తే 70:30 లోకల్, ఎవరయినా రావచ్చు, గ్రూప్ 1 పోస్టులకు చూసినట్లయితే 60:40 లోకల్, ఎవరయినా రావచ్చు. ఈనాడు అవన్నీ ఏమీ లేవు. ఏదయినా క్లారిఫై చేయవచ్చు. వారు నోటిఫై చేసిన నాటి నుండి ఎఫెక్ట్‌లోకి వస్తుందనే మాట ఈనాడు......

( అంతరాయం )

లాస్ట్ పేరాలో స్వీపింగ్ రిమార్క్స్ ఉన్నాయి. దీనిపై గౌరవ ముఖ్యమంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వాలి.

శ్రీ కడియం శ్రీహరిః ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ని దృష్టిలో పెట్టుకొని, సిక్స్ పాయింట్ ఫార్ములా దృష్టిలో పెట్టుకొని, ఈసిక్స్ పాయింట్ ఫార్ములాని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి లోకల్‌వారికి ఉపయోగపడడానికి మాత్రమే ఈ చర్యతీసుకున్నాము. చాలా క్యాటగిరిలు కాబట్టి లోకల్‌వారికి బెనిఫిట్ చేయడానికి దీనిని ఉపయోగిస్తాము తప్ప నాన్ లోకల్‌వారికి బెనిఫిట్ చేయడానికి ఇది సృష్టించబడింది కాదు. దయచేసి దీనిని అర్థం చేసుకోని మాట్లాడితే బాగుంటుంది. లేకుంటే రాంగ్ మెసేజ్ పోతుంది. అనవసరంగా కాంప్లికేట్ చేయవద్దని, కరెక్ట్‌గా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

డా. జి. చిన్నారెడ్డిః ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. ఇంత మేజర్ నిర్ణయం తీసుకునేటప్పు ఎప్పుడయినా సభకు తెలియచెప్పారా? అధికార పక్షం సభకు తెలియపరచకుండా పార్లమెంట్‌కి రెకమెండేషన్ పంపించడం జరిగింది. అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. అమెండ్‌మెంట్ వచ్చిన తరువాత కూడా ఈ సభకు ఎందుకు తెలియచెప్పకపోయినా, ప్రెస్‌కూ తెలియచెప్పలేదు. గెజిట్ నొటిఫికేషన్ పట్టుకొని మాట్లాడాము....

మేడమ్ స్పీకర్ః మీరు కూర్చోండి...

డా. జి. చిన్నారెడ్డిః మీకన్నా ముందు మీ సీట్లో ఉన్న వ్యక్తి నాకు మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు. మీరు వచ్చి కూర్చోమంటే ఎలా? లెట్‌ది గవర్నమెంట్ క్లారిఫై....

మేడమ్ స్పీకర్ః మీరు కూర్చుంటే నేను చెబుతాను. పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మీరు మాట్లాడడం కూడా జరిగింది. దయచేసి కూర్చోండి...

డా. జి. చిన్నారెడ్డిః సభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు...

మేడమ్ స్పీకర్ః జి.వొ.610 మీద షార్ట్ డిస్‌కషన్ కావాలని కోరడం , దాని మీద అలా చేస్తున్నానని చెప్పడం జరిగింది. చంద్రశేఖరరావుగారు వచ్చారు. రాజశేఖరరెడ్డిగారు, సభ్యులంతా ఉంటే తప్పకుండా టేకప్ చేద్దామని అనుకోవడం, షార్ట్ డిస్‌కషన్‌లో పెట్టాలని అనుకొని దానిని ఐడెంటిఫై చేసి పెట్టడం జరిగింది. ఏ రోజు షార్ట్ డిస్‌కషన్‌లో ఉండాలనేది చెప్పాము...

( అంతరాయం )

శ్రీ జి. చిన్నారెడ్డిః సిక్స్ పాయింట్ ఫార్ములాని వాయిలేట్ చేయమని చెప్పమనండి చాలు....

మేడమ్ స్పీకర్ః 28వ తేదీన డిస్కషన్‌కు నేను పెట్టాను. అప్పుడు అలా చేయడం జరుగుతుంది. డిస్కషన్‌కి ఒప్పుకోవడం జరిగింది. డిస్కస్ చేద్దాము. ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిచి రూల్ 74, 304 తరువాత తీసుకుందాము, ముందు తీసుకోవలసిన షార్ట్ డిస్కషన్‌లో మొదట ఏది ఉందో దాని మీద తీసుకుందామని నిర్ణయం తీసుకున్న తరువాత మళ్లీ మీరు ఈ విధంగా చేస్తే ఎలా? నేను అలా చేస్తానని చెప్పాను కదా.

( అంతరాయం )

ఎన్ఎస్‌సిపైన డిస్కస్ చేయాలని అనుకున్నాము. మీరు ఐడెంటీపై చేసినప్పుడు చెప్పవలసినది....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః జి.ఓ 610 గురించి కాదు. 6 Point Formula is being violated by way of this Government Order అనేది సభ్యులయొక్కఆందోళన. మేము అనేది ఏమిటంటే, ఎట్టి పరిస్థితిలోనూ సిక్స్ పాయింట్ ఫార్ములాని వాయిలేట్ చేయకూడదు, చేయబడరాదనే విషయానికి సంబంధించి ప్రభుత్వాన్ని ఒక చిన్న క్లారిఫికేషన్ ఇవ్వమని చెప్పమనండి. అయిపోతుంది.

ఉ.10.50

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈ జి.ఓ. పైన, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్డరుపైన, నిన్న డిస్కషన్‌కి వచ్చింది. దీని వల్లరంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల ప్రాంతాలవార్కి, మిగతా ప్రాంతాలవార్కి అన్యాయం జరుగుతోందని అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. ఒక వీక్ జిల్లా ఉందనిచెప్పి, ఆ జోన్‌లో ఉండే మిగతా ఇన్‌ఫ్లూయన్స్‌డ్ జోన్స్ వారు, మోర్ ఎడ్యుకేటెడ్ జోన్స్‌లో ఉన్న ప్రజలు వచ్చి, మిగతా జాబ్స్ అన్ని కొట్టేస్తున్నారు. ఆ రకంగా జరగకుండా ఉండాలన్న ఉద్ధేశ్యముతో, ఏ జిల్లా పోస్టులు, ఆ జిల్లాలో ఉంచాలి. మా జిల్లాకి, ప్రక్క జిల్లావారు జోన్ పేరుతో వచ్చి, తీసుకు వెళుతున్నారనే విషయం ఇంతకు ముందు డిస్కస్ చేయడం జరిగింది. నిన్న, ఆల్ పార్టీ మీటింగ్ లో ఈ జి.ఓ. గురించి, చిన్నారెడ్డి గారు రెయిజ్ చేయడం జరిగింది. ఇది పార్లమెంటులో ప్రవేశపెట్టడం కాదు. ఏదైతే గెజిట్ నోటిఫికేషన్స్ వస్తాయో వాటిని పార్లమెంటులో ఉంచుతారు. దీని గురించి మిస్ అండర్స్టాండింగ్ వస్తోంది. కాబట్టి, ప్రభుత్వం దీని గురించి ప్రజలకు అర్ధమయ్యేట్లు చెప్పాలి. నేనేమంటున్నానంటే, ఈ కాగితం బయటకు వెళ్లినప్పుడు, ఇది కేవలం టీచర్ల రిక్రూట్‌మెంట్‌కి మాత్రమే వర్తిస్తుందా? లేక, మిగతా రిక్రూట్‌మెంట్స్‌కి వర్తిస్తుందా ? ఏ జిల్లాకి ఆ జిల్లా లోకలైజేషన్ చేస్తున్నట్లు ఆల్‌రెడీ మీరు జి.ఓ. పబ్లిష్ చేశారా ? వీటి విషయమై ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ముఖ్యమంత్రి గారు సభకి వచ్చి సమాధానము చెప్పాలని డిమాండ్ చేశారు.)

SRI T. DEVENDER GOUD: My request to the Congress Members is that ....

మేడమ్ స్పీకర్ :- మీరు మరో ఫామ్‌లో వచ్చినట్లయితే, నేను చర్చకి అనుమతిస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, సభలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. మేము క్లారిఫై చేసిన తరువాత, ఇంకేమైనా డౌట్స్ ఉంటే You can request the Hon'ble Chief Minister to clarify. In true spirit we will implement the Six Point Formula. ఎక్కడా, ఎట్టి పరిస్థితుల్లో దాన్ని వాయిలేట్ చేయడానికి, వాయిలేట్ చేసినా ఈ ప్రభుత్వం అంగీకరించదు.

( అంతరాయం )

రెండవది, Madam Speaker, if you allow a debate on it we will discuss on it. You kindly permit us. Regarding the specifics of the G.O., ఎవరి పిరియడ్‌లో సిక్స్ పాయింట్ ఫార్ముల్యాని వాయిలేట్ చేశారో, డిస్కస్ చేయడానికి మీరు పర్మిట్ చేయండి. నిన్న, ఆల్ పార్టీ మీటింగ్‌లో సంబంధిత జి.ఓ. విషయం రెయిజ్ చేశారు. ఇంతకు ముందు, శ్రీహరి గారు చాలా స్పష్టముగా క్లారిఫై చేశారు. జోనలైజేషన్, లోకల్ క్యాండిడేట్స్ గురించి నాకు బాగా తెలుసు. నేను రంగారెడ్డి జిల్లా జడ్.పి. ఛైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ సమస్యని ఫేస్ చేశాను. అప్పుడు రెయిజ్ చేసి అబ్జక్షన్ తెలిపాను. చెన్నారెడ్డి గారితో చాలా విషయాలను ఆనాడు చర్చించాము. ఇప్పుడవన్నీ చెప్పడానికి సమయం లేదు. ఈ జి.ఓ. వల్ల జోనల్‌లో ఉన్న ఒక జిల్లా వారు మరో జిల్లాలో కూడా అన్యాయం జరుగుతోందని, లోకల్‌గా టోటల్‌గా డిస్ట్రిక్ట్ వారిగా రిస్ట్రిక్ట్ చేసుకొంటే, ఆ విధంగా ఒక మంచి క్లారిఫికేషన్ in the best interests of the district people is given. అంత మంచి పని చేసిన తరువాత, ఈ టీచర్స్ రిక్రూట్‌మెంట్ కే కాదు, so many recruitments have taken place in the Government. ప్రతి రిక్రూట్‌మెంటప్పుడూ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి దగ్గరకి వెళ్లకుండా Sate Government within the Zonalisation, within the Six Point Formula లో ఏదైనా ఒక పోస్టుని జిల్లాకి పరిమితం చేయదలకుచొంటే you are at liberty. ఇంత మంచి ఆర్డరు, లోకల్ పీపుల్‌కి సంబంధించినంత వరకు స్పెసిఫిక్‌గా, పాజిటీవ్‌గా ఉన్న ఆర్డర్ని అర్థము చేసుకోకుండా మీరు మాట్లాడుతున్నారు. ఆత్రపడుతున్నారు. ఏదో చేసి, ఏదో మాట్లాడితే రాజకీయంగా లబ్ది పొందాలని మాట్లాడుతున్నట్లు కనిపిస్తున్నదే తప్ప మరొకటి కాదు. ఈ సబ్జక్టుపై You are at liberty to do so. You apply your mind first. అర్థము కాకపోతే అర్థమైన వారితో చెప్పించుకొని చర్చించండి. జి.ఓ. స్పిరిట్ గురించి టోటల్‌గా అర్థము చేసికొని మాట్లాడితే బాగుంటుంది. రాజకీయం చేయవద్దు. ఇటువంటి పనులు చేశారు కాబట్టే మీరు అక్కడ కూర్చొన్నారు. ఇటువంటి పనులు చేసే, తెలంగాణాకి ఎన్నో విధాలుగా అన్యాయం చేశారు. సరైన పద్ధతిలో న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తే, మంచి దానిని అర్థము చేసుకొని డైజెస్ట్ చేసుకోవచ్చు. ఆ విధంగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. Do you know the fundamentals of this G.O., Mr. Venkata Reddy? చెప్పు, జీ.ఓ.లో ఏమి ఉందో చెప్పు చూస్తాను. What is Six Point Formula? బేసిక్‌గా ఉన్న ఫండమెంటల్స్ తెలుసా ? తెలుసుకోకుండా మాట్లాడుతున్నారెందుకు ? You study this G.O.

( అంతరాయం )

లేకపోతే, అడిగైనా తెలుసుకోండి. I want to pose a question to them. Let them clarify their party stand on this. Let them say. You, first of all, clarify your party stand on it. దీనిని అపోజ్ చేస్తున్నామని మీ పార్టీ స్టాండ్ చెప్పమనండి. You tell your party stand. ఏమి చేద్దామో మీరు చెప్పమనండి. You clarify your stand.

(అంతరాయం )

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి(కమలాపురం) :- అధ్యక్షా, ఈ సిక్స్ పాయింట్ ఫార్ములాని అందరం ఆక్సెప్ట్ చేశాము. ఇప్పుడిచ్చిన గెజిట్ నోటిఫికేషన్ టీచర్స్‌కి సంబంధించింది. జిల్లాని యూనిట్‌గా తీసుకొనే దాంట్లో , అప్పాయింట్ మెంట్స్ విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. With in the Zone మిగతా జిల్లా వారు ఆక్యుపై చేస్తున్నారని, అన్ని జోన్స్‌లో ఈ ప్రాబ్లమ్ ఉంది. ఇక్కడ 4వ జోన్‌లో ఈ సమస్య ఉంది. కానీ ఈ Fifth ది చూడండి, Notwithstanding anything contained in sub-paragraphs 1,2,3 and 4 the State Government may declare any part of the State as local area for direct recruitment of any post belonging to non-gazetted category. A° E…¨. Any area - non-gazetted category అని ఉంది. క్యాటగిరి అన్నప్పుడు టీచర్స్ రిక్రూట్‌మెంట్ కాకుండా మిగతా నాన్ గెజిటెడ్ క్యాటగిరి పోస్టులను చూసినప్పుడు, ఇదే మాదిరిగా చేసినప్పుడు సచివాలయం పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. సచివాలయం అన్ని జోన్ లకు సంబంధించింది కదా. దీని గురించి ఏమి చేస్తారు? ప్రభుత్వాన్ని పాలిస్తోంది మీరే కాబట్టి సమాధానం చెప్పండి.

( అంతరాయం )

SRI T. DEVENDER GOUD: He is an Hon'ble Member. Dr. Mysoora Reddy is an Hon'ble Member.

మేడమ్ స్పీకర్ :- మినిమం సపోర్ట్ ప్రైస్ గురించి చర్చించాల్సి ఉంది. రూల్ 74, 304 లను ప్రక్కన పెట్టి ఇది టేకప్ చేస్తాను. మీరు ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దానిపై చర్చ జరపాల్సి ఉంది. ఇప్పటికే అరగంట సమయం అయిపోయింది. మీరు నిజంగా డిస్కషన్ చేయాలని అనుకొంటే Please come in another form. I will allow you to discuss. ఒక ఇస్యూ పైన డిస్కస్ చేయాలని ఫ్లోర్ లీడర్స్ అందరితో చర్చించి ఒక నిర్ణయం తీసుకొన్న తరువాత, ఇక్కడికి వచ్చి మరో అంశం రెయిజ్ చేస్తే ఎట్లా ? మీరు నాతో సహకరించకపోతే ఈ సభని నడిపించేది ఎట్లా ? ఇదే అంశంపై మీకు నిజంగా ఆవేదన, ఆందోళన ఉంటే మరో ఫామ్‌లో రండి నేను మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

ఉ.11.00

మైసూరా రెడ్డి గారికి మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను. వారు మాట్లాడేరు. ఇలా అయితే ఎలాగండి?

( అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, మంత్రి దేవేందర్‌గౌడ్ గారు చెప్పారు, చాలా 'ట్రూ స్పిరిట్'తో బ్రహ్మాండంగా సిక్స్ పాయింట్ ఫార్ములా అమలు చేస్తున్నామని, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని. ** ★★ చెబితే అతికినట్లు ఉండాలి. తొందరపడవద్దు.

MADAM SPEAKER: It is not correct. It will not go on record.

SRI K.CHANDRASEKHAR RAO: He has misled the House.

MADAM SPEAKER: It is an unparliamentary word.

** Expunged as ordered by the Chair

SRI K.CHANDRASEKHAR RAO: If it is unparliamentary, I will withdraw it. I am prepared to withdraw it. But the issue is...గిర్‌గ్లాని కమిషను రిపోర్టులో ప్రభుత్వం నియమించిన కమిషనరు గారే చాలా స్పష్టంగా పేర్కొన్నారు. జుడిషియరీ డిపార్టుమెంటులో సిక్స్ పాయింట్ ఫార్ములాలో గ్రాస్ వయెలేషన్ జరిగిందని క్లియర్‌కట్‌గా చెప్పారు. I am completing.. I am not providing anything. I am only trying to bring the facts to the notice of the House.

మేడమ్ స్పీకర్ ః ఇదే డిస్‌కస్ చేసుకుందామా?

శ్రీ కె . చంద్రశేఖరరావు ః– మంత్రి గారు చెప్పారన్నారు. ఆయన చెప్పకుండా ఉంటే నేను చెప్పను. దీన్ని గురించి నేను ముందే అడిగేను. వారు సంతృప్తికరంగా సమాధానం చెప్పారు. ఇది జిల్లా వరకు, జిల్లా ప్రయోజనాలు రక్షించడం కోసం అని వారన్నారు. సంతోషం. కాకపోతే ఇందులో ఏమిటంటే సిక్స్ పాయింట్ ఫార్ములా వయొలేషన్ అనేది తెలంగాణా ప్రాంతానికే ఎక్కువ ఇబ్బందికరమైన సమస్య. ఎమెండుమెంటు ఛేంజ్ చేస్తే ప్రభుత్వ కనీస బాధ్యతగా ఫ్లోర్ లీడర్సును, ఆల్ పార్టీలను పిలిచి చెబితే గొడవలు అనుమానాలు ఉండవు. అలా చెబితే బాగుండేది. అది పాటించారా? పాటించాలని మంత్రి గారిని కోరుతున్నాను. గిర్‌గ్లాని కమిషను రిపోర్టు ఇచ్చి ఒక నెల అయింది. వారు జుడీషియరీ డిపార్టుమెంటులో గ్రాస్ వయొలేషను జరిగిందని పేర్కొన్నారు. దాని మీద కనీస చర్యలు కూడ చేపట్టకుండా మేము ట్రూ స్పిరిట్‌లో ఉన్నాము అని అంటే ఇది ఎంతవరకూ కరెక్టు? ఇది తెలుగుదేశం పంచాయతీ, కాంగ్రెస్ పంచాయతీ కాదు. ఇది తెలంగాణా బ్రతుకు పంచాయతీ.

( అంతరాయం)

SRI T.DEVENDER GOUD: I agree with Sri Chandrasekhar Rao Garu. గౌరవ సభ్యులు చెప్పారు, వారు ఈ జీఓ గురించి క్లారిఫై చేశారు. కాంగ్రెసు వారికి ఏదో ఆత్రం ఎక్కువ అయింది ఈ మధకాలంలో . మాకంటే ముందు ఎవరో ఏదో చేస్తారని. సరిగా చదవరు. సరిగా తెలుసుకోరు. సరిగా అర్థం చేసుకోరు. వాళ్లు అనవసరంగా మీ టైము, మాటైము పాడుచేస్తూ వుంటారు. కనుక దానిని గురించి వాళ్లకే వదిలేస్తున్నాను. అధ్యక్షా, వారు సిక్స్ పాయింట్ ఫార్ములా గురించి చెప్పారు. ఈ ఫార్ములాలో ఇంతవరకూ ఎటువంటి వయొలేషన్ జరగడం లేదని చెప్పడం లేదు. There are certain violations. అందుకని మేము ఈ 610 జీఓ అమలు కావాలని, ఎన్.టి.ఆర్. నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం ఈ జీఓ ఇచ్చింది. అందులో కొన్ని ప్రాబ్లెమ్సు జరిగాయని, మీరు మా దృష్టికి తెచ్చిన తర్వాత దాని పైన కమిషను వేశాము. కమిషన్ స్టడీ చేసిన తర్వాత కొన్ని ప్రాబ్లెమ్సు ఉన్నాయని చెప్పింది. వాళ్లు ప్రిలిమినరీ ఒక రిపోర్టు ఇచ్చారు. దాని పైన నిన్న ఆల్‌పార్టీ మీటింగు పెట్టాము. ముఖ్యమంత్రి గారు మీటింగు పెట్టి, మీమీ అభిప్రాయాలు తెలియజేయండి అన్నారు. దీనిలో ఇంకా ఏం చేస్తే బాగుంటుందో అని అడిగితే కొంతమంది లేచి వెళ్లిపోయారు. వాళ్ల కామెంట్ చెప్పకుండా అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఉన్నవారు ఓవైసీ గారు, బీజేపీ వారు. చాలా సేపు కూర్చున్నాము. ఏమి ప్రాబ్లెమ్స్ వున్నాయో , ఏమి చేయాలో, ఏవిధంగా చేస్తే ఎఫెక్టివ్‌గా వుంటుందో, ఎలా ఇంప్లిమెంట్ చేయాలో డిస్కషన్ చేశాము. నేను టోటల్‌గా 100 శాతం వయలేషన్ లేదని చెప్పలేదు. చెప్పి వుంటే కమిషను వేయవలసిన అవసరం లేదు. కమిషను కూడా కొన్ని ల్యాప్సస్ పాయింటౌట్ చేసింది. దానిని ఎలా సరి చేయాలో , ఏమి చాయాలన్న ఆలోచన చేయాలన్న దానిని గురించి ఆలోచనకోసం మళ్లీ మీ అందరినీ పిలిపించాము. మీ అభిప్రాయాలను తెలుసుకోవడానికి ప్రయత్నం చేశాము. అందుకు మీరు సిద్ధంగా లేరు. ఎందుకో మాకు కారణం తెలియదు. అది మాకు అనవసరం . మేము ఏవైనా ల్యాప్సస్ వుంటే ఖచ్చితంగా వాటిని సరిదిద్ది న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. చేసి తీరుతాము. అంతే తప్ప దానితో ఎక్కడా పొరపాటు చేయలేదు. చేయడానికి అంగీకరించము. ఏదయనా అఫిషియల్‌గా పొరపాటు జరిగినా దానిని తప్పని సరిగా సరిచేస్తామని తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ , నేను రిక్వెస్టు చేసేది, ఇది కౌన్సిలిలో సెంటిమెంటల్ ఇష్యూలపై నానా రకాల అభిప్రాయాలు వున్నాయి. కాబట్టి దయచేసి నాకు... Kindly permit us to discuss. ఎవరి పీరియడ్‌లో ఎలా జరిగిందో, ఎవరు అన్యాయం చేశారో, దానికి కారకులు ఎవరో ఆ విషయాలపై డిస్కస్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాము. Kindly permit us.

మేడమ్ స్పీకర్ ః– షార్ట్ డిష్కషన్ పెట్టాము. దానిలో ఇవి డిస్కస్ చేయండి.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి ః– అధ్యక్షా, అవకాశం యివ్వండి.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః– ఈ ఇష్యూ డిస్కషన్ చేద్దామా? మైసూరా రెడ్డి మాట్లాడారు. మీకు యిస్తే మంత్రి గారికీ యివ్వాలి. మళ్లీ వాళ్లూ మాట్లాడతామంటారు.

(అంతరాయం )

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి ః– అధ్యక్షా, గౌరవ హోం మంత్రి గారు మాట్లాడుతూ he has posed a challenge to us. కాంగ్రెసు పార్టీ దీనిని కేవలం పొలిటికలైజ్ చేస్తున్నట్లుగా చెప్పారు. మీరు సరిగా చదవ లేదు, మీకు దీనిపై స్టాండ్ ఏమి వుంది అన్నారు. ఆ విధంగా స్వీపింగ్ రిమార్క్‌గా చెప్పారు. Point-1 is that Congress Party is totally committed. అసెంబ్లీలో కంటిన్యుస్‌గా ఈ ఇష్యూ మీద డిబేట్ జరిగింది. మేము అధికారంలో వున్నపుడూ, మేము ప్రతిపక్షంలో వున్నపుడూ డిబేట్ జరిగింది. ప్రతి డిబేట్‌లో Congress Party has been very consistent in its stand. సిక్స్ పాయింట్ ఫార్ములా వయలేషన్ అన్నది జరిగిందని, జరుగుతుందని ఈ సభ ద్వారా ప్రభుత్వం అంగీకరించింది. గతంలో అంగీకరించిన తరువాతనే we made a suggestion. ఆరు నెలల క్రితం ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా వయలేషన్ జరుగకుండా ఇంప్లిమెంటేషన్ కొరకు కమిటీ ఏర్పాటు చేసి, దాని ద్వారా ఇంప్లిమెంట్ చేయండంటే వారు ఒప్పుకున్నారు. అలా ఒప్పుకుని సుమారు ఒక సంవత్సరం జరుగుతున్నది. ఇప్పటి వరకు ఎటువంటి కమిటీ ఏర్పాటు చేయలేదు. అందువల్ల ఇటువంటి అనుమానాలు వస్తున్నాయి. ఒక వైపున చెపుతూ వుంటే మరో వైపు యిటువంటి ఆర్డర్స్ తీసారు. It is a very important order. It can be interpreted. మీరు లీగల్‌గా వారిని పిలిపించి చెప్పండి if there is a possibility of its being misused. ఈ అనుమానాలు ఎందుకు వస్తున్నాయని గతంలో మాకు అన్యాయం జరిగింది. కాబట్టి చెపుతున్నాము. I want a categorical assurance on this. సిక్స్ పాయింట్ ఫార్ములా కొరకు దానిని ఇంప్లిమెంట్ చేయానికి మీరు ఒక కమిటీ వేస్తామని ఒప్పుకున్నారు. కమిటీ వేసి తెలంగాణా ప్రజలకు శాశ్వత అవకాశం కల్పించే విధంగా నిర్ణయం తీసుకుంటారా? తీసుకుంటే ఎప్పుడు తీసుకుంటారు? Can you give an assurance? గౌరవ హోమ్ మినిస్టరు గారు చాలా పిట్ట కథలు చెప్పారు. Now you have to tell us this. People of Telangana want to know this. Now you please tell us. You assure the people of Telangana that the Committee will be appointed. ఇదే గవర్నమెంట్ కమిటీ వేస్తున్నామని చెప్పింది. Can the Government appoint the Committee? సూటిగా వారిని ప్రశ్నిస్తున్నాము. అసలు కమిటీ వేస్తారా వేయరా? వేస్తే ఎప్పుడు వేస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః– మేడమ్ స్పీకర్ , ఏ టైములో ఈ సబ్జెక్టు డిస్కషను వచ్చిందో, కమిటీ గురించి వచ్చిందో నాకు జ్ఞప్తికి రావడం లేదు. If there is any asssurance given on the Committee, ఈ ప్రభుత్వం ఒక వేళ యిచ్చి వుంటే we will definitely keep that.

MADAM SPEAKER: Now let us go to Short Discussion.

ఉ. 11.10

మేడమ్ స్పీకర్: మీ ఫ్లోర్‌లీడర్సు అందరిని ఎందుకండి నా చాంబర్సుకు పిలిచి మాట్లాడాలి, మొదలు మీరు చెప్పండి. ఇంతకు ముందే ఫ్లోర్ లీడర్సు అందరూ వున్నారు, ఒక ఇష్యూపైన మిమ్ములను లోపలకి పిలిచి నేను మాట్లాడిన తరువాత తిరిగి హౌస్ లోపలికి వచ్చిన తరువాత మీ, మీ పార్టీలకు సంబంధించినటువంటి సభ్యులు లేచి ఇష్టం వచ్చినట్లు రెయిజ్ చేస్తూవుండేటప్పుడు మీ లీడర్సు అందరు ఎట్లా కంట్రోల్ చేస్తారండి? మీ లీడర్సు రెస్పాన్సుబులిటీ కాదా అండీ? మీరు అందరూ సహకరించండి. మినిమమ్ సపోర్టు ప్రయిస్‌పైన డిస్కషన్‌కు పోదామండీ, రాజశేఖరరెడ్డిగారు.

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం రామకృష్ణారెడ్డిగారికి ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: సిక్స్ పాయింట్సు ఫార్ములా మీద మాట్లాడతారా? ఇంకా దేని పైన మాట్లాడతారండీ, నేను ఆల్‌రెడీ ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాను కదా? ఆ టైములో అందరు ఫ్లోర్ లీడర్సు ఉన్నారు. తరువాత నా చాంబర్సులోకి మిమ్ములను పిలుస్తాను సంబంధించిన ఆఫీసర్సును పిలిపిస్తాను, దయచేసి కూర్చొండి. ఆ విషయం మీకు, నాకు, అందరికి తెలుసు.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి(పెదపల్లి): అధ్యక్షా, సెక్యూరిటీ వాళ్లు చేస్తున్నటువంటి విధానాలు కాని మన సభ్యుల పట్ల ప్రవర్తిస్తున్న విధానం కాని చాలా అభ్యంతరకరంగా వున్నది. మీరు అసెంబ్లీ సమావేశాలకు పిలిస్తే మేము వచ్చాము. మీరు పోలీసు వాళ్లను బయటపెట్టి ఇష్టంవచ్చినట్లు సభ్యులను తిట్టించి ఆఫీసర్సుతోటి కొట్టించి ఈ పద్ధతుల్లో చేస్తామంటే మేము సమావేశాలకు రాకపోదుము. ఇది దారుణమైన సంఘటన , ఒక శాసన సభ్యుడు వస్తున్నాడని తెలిసి, ఆయన కారు ఆపి, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించి , నానా బూతులు తిట్టడం ఇదేనా అండీ పద్ధతి. ఇట్లా చేసినటువంటి వ్యక్తుల మీద చర్య లేకుండా వాళ్లను ఏ మాత్రం మందలించకుండా వున్న పరిస్థితులలో మీరు తలొకరకంగా మాట్లాడుతూ వుంటే ఎట్లాగండీ?

మేడమ్ స్పీకర్: కూర్చొండి.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, దేనికి కూర్చోమంటారు అండీ, ఇష్టం వచ్చినట్లు తిడితే పడమంటారా?

మేడమ్ స్పీకర్: నేను వాళ్లను పిలుస్తాను కదా?

శ్రీ జి.రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, వాళ్లు ఇష్టం వచ్చినట్లు తిడితే పడమంటారా? పోలీసు వాళ్లు ఎట్లా చేసినా పడాలా? పోలీసు వాళ్లు కొట్టినా పడాలా? మీరు కాని ప్రభుత్వం కాని ఆ ఒక్క మాట చెప్పండి. మేము పడతామో లేకపోతే ఎంఎల్‌ఏగా వుంటామా లేదా అని ఆలోచించుకుంటాము. ఇది ఏమి పద్ధతి.

మేడమ్ స్పీకర్: కూర్చొండి.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, శాసన సభ్యులకు అవమానం జరిగిన తరువాత, శాసన సభ్యులను ఇష్టం వచ్చినట్లు తిట్టిన తరువాత మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారో హౌస్‌లో చెప్పాలి.

మేడమ్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్, నేను కన్సర్డ్ పోలీసు ఆఫీసర్సును పిలుస్తాను.

(అంతరాయం)

SRI T. JEEVAN REDDY (Jagityala) : Let the Home Minister apologize to the House. It is not the question of one individual.

MADAM SPEAKER: Please reasume your seats. నేను సంబంధిత పోలీస్ ఆఫీసర్సును నా చాంబర్సుకు పిలిపించి మాట్లాడతాను, కూర్చొండి.

(అంతరాయం)

జీవన్‌రెడ్డిగారు కూర్చొండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్; అధ్యక్షా, వారు అందరు ఒక నిముషం కూర్చొంటే నేను చెబుతాను. అసెంబ్లీయొక్క సెక్యూరిటీ గురించి మీ నాయకత్వం లోపల మీరు మీటింగ్ ఏర్పాటు చేసుకొని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ జ్యూరిస్‌డిక్షన్‌లో ఎక్కడా కూడా నేను చెప్పినా కాదు. ఓన్లీ స్పీకర్‌గారే చెప్పాలి. ఏ సంఘటన జరిగినా కాని వారి యొక్క డెరక్షన్ ఇస్తే దానిని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా వుంటుంది తప్పా, there is no option before any Officer.
సంఘటన జరిగింది అంటున్నారు, స్పీకర్‌గారు పిలిపించి మాట్లాడతారు. అక్కడ ఏమి జరిగింది ఆఫీసర్సు నాకు చెప్పారు. నేను సభ మీద ఉన్న గౌరవం, వారి మీద ఉన్న గౌరవం, సభ్యుడు మీద ఉన్న గౌరవంతో చెప్పడం లేదు. అక్కడ ఏమేమి సంఘటన జరిగింది, వీళ్లు ఎట్లా బి హేవ్ చేశారు, వాళ్లు ఎట్లా బిహేవ్ చేశారు. స్పీకర్‌గారు పర్మిషన్ ఇస్తే చెప్పమంటే చెబుతాను.

మేడ.మ్ స్పీకర్: రామకృష్ణారెడ్డిగారు మీరు కూర్చోండి నేను చెబుతాను. ఆ సభ్యుడిని , ఇంద్రసేనారెడ్డిగారిని, హోం మంత్రిగారిని నా చాంబర్సుకు పిలిపించి నేను మాట్లాడతాను అండీ. నేను ఎంక్వైరీ చేయించ వద్దా అండీ.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, జరిగిన విషయం పూర్తిగా కూలంకషంగా మీకు తెలుసు. సభ్యుడిని అసభ్యకర పదజాలంతో ఒక పోలీసు అధికారి దూషించడం, మీరు దయచేసి ఈ మ్యాటరను పూర్తిగా ఎంక్వైరీ చేయించండి. తప్పు చేసిన వాడిని తగు విధంగా శిక్షించండి. తమరు సభకు చెప్పండి సమస్య పోతుంది.

మేడమ్ స్పీకర్: నేను ఎంక్వైరీ చేసిన తరువాత అదే జరుగుతుందండీ. That is why I will call for explanation from the concerned Officers.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీరు ఎంక్వైరీ చేయించండి, ఆ తప్పుకు తగు విధమైన ఖఠిన శిక్ష విదించండి చాలు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఇంద్రసేనారెడ్డిగారు , I will call for explanation from the concerned Officers. అక్కడ విని వచ్చాను , నేను అక్కడ నుంచి వారికి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాను లోపలకు రావడం జరిగింది. మళ్లీ నేను తిరిగి లోపలకు తిరిగి వెళ్లితే కదా ఇన్‌పర్మేషన్ వచ్చేది. నేను లోపలికి పోతే కదా ఇన్‌ఫర్మేషన్ వచ్చేది. నా చాంబర్సుకు మిమ్ములను పిలుస్తాను కూర్చోండి.

శ్రీ జె . రామకృష్ణారెడ్డి: ఎప్పటిలోగా వారిపై యాక్షన్ తీసుకుంటారు?

మేడమ్ స్పీకర్: మిమ్మల్ని, వారిని నా ఛాంబర్‌కు పిలిపిస్తాను, కూర్చోండి.

## లఘు చర్చ
## వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్ధతు ధర గురించి

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు మనం సభలో వ్యవసాయ ఉత్పత్తులపై రైతాంగానికి కనీస మద్దతు ధర వస్తుందా, రావటంలేదా, ప్రభుత్వం ప్రకటించిన ధర రైతాంగానికి సరిపోతుందా, లేదా, మొత్తం మీద గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఏమిటనే విషయాలు చర్చించుకోవటానికి అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కనీస మద్దతు ధర, గిట్టుబాటు ధరలకు చాలా తేడా ఉంది. కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన Commission for Agricultural Costs and Prices అనే కమిషన్ ప్రతి ఎకరానికి ఎంతెంత ఖర్చవుతుంది అనేది వ్యక్తిగతంగా పరిశీలించి కనీస మద్ధతు ధర నిర్ణయిస్తారు. కూలి, ఇన్‌పుట్ కాస్ట్, ఫెర్టిలిటీ లాసెస్ మొదలైనవన్నీ కలిపి టోటల్ ఇన్‌పుట్ కాస్ట్ లెక్కకట్టి ఆ లెక్కలో కనీసం 85% కనీస మద్ధతు ధరగా నిర్ణయించే పద్ధతి ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యమైన 16 పంటలకు ఈ కమిషన్ కనీస మద్ధతు ధర నిర్ణయిస్తుంది. ఈ కమిషన్ మద్దతు ధర నిర్ణయించే సమయంలో తప్పనిసరిగా కన్‌జ్యూమర్స్‌యొక్క ప్రయోజనాలు, వ్యవసాయోత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమల ప్రయోజనాలు ఖచ్చితంగా కన్‌సిడరేషన్‌లోకి తీసుకుంటుంది. ఆ ప్రకారం మొత్తం భారతదేశాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని రేట్లు నిర్ణయించటం జరుగుతోంది. కొన్ని రకాల పరిస్థితులనుబట్టి కొన్నికొన్ని ప్రాంతాలలో, కొన్నికొన్ని రాష్ట్రాలలో ఈ కనీస మద్దతుధర విషయంలో వేరియేషన్స్ ఉంటున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో ఇన్‌పుట్ కాస్ట్ మరీ ఎక్కువగా ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో పెస్టిసైడ్స్ ధరలు, కోఆపరేటివ్ బ్యాంకులు లేదా సొసైటీలకు సంబంధించిన ఋణాల వడ్డీ రేట్లు, కరెంట్ ఛార్జీలు మొదలైన వాటిపై ఆధారపడి ఈ కనీస మద్దతు ధరలు వేర్వేరుగా ఉంటున్నాయి.

రెండు సంవత్సరాల క్రితం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వారివారి రాష్ట్రాల్లో చేసిన అనాలసిస్ ప్రకారం చూస్తే మన ఆంధ్రప్రదేశ్‌లో వరిధాన్యం ఉత్పత్తి ఖరీదు క్వింటాళుకు రూ.445 ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో రూ.332 మాత్రమే ఉన్నది. దాదాపు రూ.113 క్వింటాళుకు అక్కడికంటే ఇక్కడ ధర ఎక్కువగా ఉన్నది. ప్రత్తి విషయంలో రాజస్థాన్‌లో రూ.1034 ఉత్పత్తి ధర ఉండగా మన రాష్ట్రంలో రూ.1836 ఉన్నది. సుమారు రూ.802 తేడా ఉన్నది. వేరుశెనగ ఒరిస్సాలో రూ.1015 ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో రూ.1345 ఉన్నది. ఈ విధంగా మన రాష్ట్రంలో ధరల పరిస్థితి ఉన్నది కాబట్టి రైతులకు కనీస మద్దతు ధర కల్పించే బాధ్యతను రాష్ట్రప్రభుత్వం ఖచ్చితంగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

కనీస మద్దతుధర కంటే కూడా మేలైన గిట్టుబాటు ధర ఇప్పించవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. కనీస మద్దతు ధర ఎందుకు పెట్టారంటే ఈ ధర కూడా రాకపోతే రైతుకు ఆత్మహత్య తప్ప వేరే మార్గం లేదు. ఏదేమైనా, మార్కెట్ కండిషన్స్ ఎలా ఉన్నా, మార్కెట్‌లోధరలు పడిపోయినా రైతాంగాన్ని ప్రభుత్వం ఎల్లవేళాల కాపాడాలని, వారికి బ్రతుకుతెరువు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కనీస మద్దతుధర నిర్ణయించటం జరిగింది. దీనివల్ల రైతులు బాగుపడాలి, రైతుల ప్రయోజనాలు నిలబడాలి. రైతులకు గిట్టుబాటుధర కూడా కల్పించవలసిన అవసరం ఉన్నది. మరో 0%, 20% ఎక్కువ ధర వచ్చేట్లు చూడవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందనే విషయం సవినయంగా మనవిచేస్తున్నాను. పరిస్థితులు ఈరకంగా ఉంటే, ఇప్పటికీ తమకు మాగ్జిమమ్ మద్దతుధర లభించలేదని రైతాంగం గట్టిగా చెబుతుంటే గడచిన 4, 5 సంవత్సరాలనుండి

పట్టించుకోకుండా ఈ దేశంలో, రాష్ట్రంలో విపరీతంగా విదేశాలనుండి వ్యవసాయోత్పత్తులు దిగుమతి చేసుకుంటున్నారు. గత సంవత్సరం 22 లక్షల బెయిల్స్ ప్రతి దిగుమతి అయినది. పామోలిన్ ఆయిల్, పంచదార దిగుమతుల గురించి చెప్పవలసిన పనిలేదు. ఈ విదేశీ దిగుమతులవల్ల స్వదేశీ వ్యవసాయోత్పత్తుల రేట్లు విపరీతంగా పడిపోయాయి. పామోలిన్ ఆయిల్ దిగుమతివల్ల వేరుశెనగ రేటు పడిపోయింది. కొబ్బరి, చెరుకు పంటలకు ఏమాత్రం రేటు రావటంలేదు. ఇటువంటి పరిస్థితుల్లో రైతాంగం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే గోరుచుట్టుపై రోకలి పోటు మాదిరిగా కేంద్ర ఆర్థికశాఖామంత్రి ఎఫ్.సి.ఐ.ను డిస్‌బ్యాన్ చేస్తామని, ఏ రాష్ట్రానికి సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్ ఆ రాష్ట్రాలే చేసుకోవాలని, అంతోఇంతో ఆర్థిక సహాయం చేస్తాము మీ పాట్లు మీరు పడండని చెప్పటం ఎంతో శోచనీయం. ప్రపంచబ్యాంక్ మాకు చెప్పింది కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అవసరంలేదని, దీనిని కూడా డిస్‌బ్యాన్ చేస్తామని చెబుతున్నది. అప్పుడప్పుడు రైతులకు మేలుచేస్తున్నామని వారిని భ్రమింపచేయటం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ పరిస్థితులను అధ్యయనం చేయటం జరుగుతోంది. అందులో భాగంగానే పంజాబ్ రాష్ట్రానికి ఒక కేబినెట్ సబ్‌కమిటి వెళ్లింది. అక్కడ ఎక్కడ చూసినా ప్రొక్యూర్‌మెంట్ చాలా బాగా ఉందని చెప్పింది. అక్కడ 5, 6 కిలోమీటర్ల దూరానికే ఒకొక్క ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ఉన్నదని, రైతులకు ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్ తగ్గించాలనే ధ్యేయంతో ప్రభుత్వం వందల కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని, కనీస మద్దతుధర అందచేస్తుందని చెప్పారు. ఆ రాష్ట్రంలో చేపడుతున్న కార్యక్రమాలను చూసిన కేబినెట్ సబ్‌కమిటి చాలా సంతోషపడింది. అవే కార్యక్రమాలను ఇక్కడ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పింది. వార్తాపత్రికల్లో ఈ విషయం ప్రముఖంగా వచ్చింది.

ఈమధ్యన మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ ఒక నోట్‌ను ఇచ్చింది. రైతులకు కనీస మద్దతుధర అందించేందుకు తాము పెద్దపెద్ద కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నారు. "elaborate marketing arrangements" చేస్తున్నట్లు ఆ నోట్‌ల్ ఇంగ్లీష్‌లో చెప్పారు. ఏవిధమైన "elaborate marketing arrangements" చేస్తున్నారో మేము గమనించటం జరిగింది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున ఒక బృందంగా మేమందరం కలసి కొన్ని మార్కెట్ యార్డ్‌లకు వెళ్లాము. ఈ "elaborate marketing arrangements" ఏమిటో మేము అక్కడ చూడటం జరిగింది. ''సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రం'' అని ఒక పెద్ద బ్యానర్ కట్టారు. మేము అక్కడి రైతులను అడిగాము, ఏ మేరకు వారికి కనీస మద్దతుధర ఇస్తున్నారని మేము వారిని అడిగాము. వారు చెప్పిన సమాధానం ప్రకారం గ్రేడ్ ధాన్యానికిగాని, వేరుశెనగకుగాని, ఆముదాలకుగాని, ఏ ఒక్క పంటకూ కనీస మద్దతుధర లభించటంలేదు.

ఉ.11.30

వాళ్ళు మినిమమ్ ధరను చూపించారు, మాక్జిమమ్ ధరను చూపించారు. మోడల్ రేటు అంటు మరొకటి చూపించారు. కాని అక్కడ మేము గమనించిందేమంటే మినిమమ్ ధర లేదు. మోడల్ ధర లేదు. ఈ మాక్జిమమ్ ధర అన్నటువంటిది కూడా కనీస మద్ధతు ధర అంత కూడా లేదు. ఇంత అన్యాయమేమిటని ప్రశ్నిస్తే జవాబు లేదు. కుప్పలు కుప్పలుగా తమ ధాన్యాన్ని పోసుకున్న రైతుల దగ్గరకు వెళ్లి వరి ధాన్యాన్ని క్వింటాల్‌కు రు.560 రూపాయల కన్నా తక్కువ ధరకు అమ్మవద్దని అంటే ఆ ధరకన్నా వంద నుండి వందా పది తక్కువగా వస్తుందని వారు చెప్పడం జరిగింది. కాని అక్కడ ఆ ధాన్యాన్ని కొనడానికి సివిల్ సప్లైస్ అధికారులు కాని, ఎఫ్.సి.ఐ. అధికారులు కాని ఏ ఒక్కరూ లేరు. ఇదీ గవర్నమెంటు చేసిన ఎలాబరేటెడ్ అరేంజ్‌మెంట్. సివిల్ సప్లైస్ వారి,ఎఫ్.సి.ఐ. వారి బ్యానర్లు మాత్రమే ఉన్నాయి. అవీ గుడ్డ మీద రాసిన బ్యానర్లు. కనీసం బోర్డు కూడా పెట్టలేదు. గవర్నమెంట్ ఏమి చెప్పిందంటే ఈ సీజన్‌లో రెడీనెస్ టు బై టెన్ ల్యాక్ మెట్రిక్ టన్స్ ఆఫ్ ప్యాడీ..... అని. రెడీనెస్ టు బై అంటే కొనడానికి సిద్ధంగా ఉన్నాము అనడానికి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అంటారట దీనిని. కొత్త కొత్త పదాలు చెబుతున్నారు. గడచిన రెండు సంవత్సరాలలో కనీసం 15 నుండి 30 శాతం వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగాయి. ఈ సంగతి మీ అందరికీ తెలుసు.గడచిన సంవత్సరంలో కరెంటు ఛార్జీలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. డీజిల్ ధరలు పెరిగాయి. నీటితీరువా ఛార్జీలు పెరిగాయి. కేంద్రప్రభుత్వ పుణ్యమా అని ఒక్క కిరసనాయిలే మూడు రూపాయల నుండి నేడు తొమ్మిది రూపాయలకు చేరుకుంది.ఫర్టిలైజర్స్

ధరలు ఒక సంవత్సరంలో రెండు సార్లు పెరిగాయి. విత్తనాల ధరలు పెరిగాయి. ఇక కూలీల రేట్లు కూడా పెరిగిపోయాయి. వాటికి ఈక్వలెంట్‌గా కనీస మద్ధతు ధరలు మాత్రం పేరగడం లేదు. ఇక గిట్టుబాటు ధరల సంగతి దేవుడెరుగు. పోయిన సంవత్సరంలో కూడా ఈ కనీస మద్ధతు ధరల గురించి మేము ఎన్నోసార్లు ఘోషించాం . అప్పుడు శ్రీ జనార్ధన రెడ్డి గారు ఉన్నారు సివిల్ సప్లైస్ మినిస్టర్‌గా. మేము అందరికి కనీస మద్ధతు ధరల గురించి ఆదేశాలిచ్చాం. ఎవరైనా ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే అరెస్ట్ చేస్తాం, జైళ్లకు పంపిస్తాం అన్నారు. కాని మాకు తెలిసి ఒక ట్రేడర్‌ను కాని, ఒక మిల్లర్‌ను కానీ అరెస్ట్ చేసినట్లు గాని, జైలులో పెట్టినట్లు గాని దాఖలాలు లేవు. అంటే వాళ్లను జైళ్లలో పెట్టమని మేము చెప్పడం లేదు. రైతులకుకనీస మద్ధతు ధర ఇప్పించడానికి మీకు బాధ్యత లేదా? ఆ బాధ్యతను విస్మరిస్తే ఎలా? మీరు ఇచ్చిన నోట్ ప్రకారం డిసెంబర్ 15వ తారీఖున ఈ రాష్ట్రంలో 12లక్షల 64వేల టన్నుల వరిధాన్యం వస్తే అందులో ఎఫ్ఎక్యు 8.65టన్నులు ప్రొక్యూర్ చేశారు. నాన్ ఎఫ్ఎక్యు 3.69 టన్నులు ప్రొక్యూర్ చేశారు. కాని ఎఫ్‌సిఐ మటుకు 10859 టన్నులు, స్టేట్ సివిల్ సప్లైస్ 32వేల టన్నులు మాత్రమే చేశారు. కేవలం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసమే చేశామని చెబుతారు, తక్కువ ధరకు వస్తేనే కొంటామని అంటారు. కాని ఎఫ్ఎక్యు 8.65 టన్నులుంటే మొత్తం వచ్చిన దాంట్లో అది దాదాపు 72శాతం. అదే నాన్ ఎఫ్ఎక్యు 28శాతం వున్నట్లు 15వ తారీఖున మీ మార్కెటింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన డేటా ప్రకారం తెలిసింది. ఆరోజు రూ.560 ల లోపు మార్కెట్ యార్డ్‌లో వరిధాన్యానికి వుంటే, తక్కువ వచ్చిన ధాన్యాన్ని 73శాతం అంటే రూ.490 నుంచి రూ.560 వరకు లెక్క వేసుకున్నారు. రూ.561 పైన వచ్చిన ధాన్యం కేవలం 27శాతం అంటే 13232 టన్నులు . అంటే ఎఫ్ఎక్యు 72శాతం వుందని మీ లెక్క ప్రకారం చెబుతున్నారు. రూ.560 లోపు వచ్చిన ధాన్యం 73శాతం వుంటే, మీ లెక్క ప్రకారం ఎఫ్ఎక్యు వచ్చిన ధాన్యంలో సగానికి పైగా కనీస మద్దతు ధర రావడం లేదని తెలుస్తోంది. ఇది వరి ధాన్యానికి సంబంధించిన పరిస్థితి. ఒక్క సోనా మశూరి, స్వర్ణ మశూరి తప్ప ఏ ఒక్క వరిధాన్యానికి సరైన రేటు రావడం లేదు. మామూలు వరి ధాన్యం పరిస్థితి విషయానికి వస్తే, ఈ మధ్య కాలంలో బాయిల్డ్ రైస్‌ను ఎఫ్‌సిఐ కొనడం పూర్తిగా మానేసింది. అసలు ఈ రాష్ట్రానికి సంబంధించిన ఎఫ్‌సిఐ గోడౌన్లలో బాయిల్డ్ రైస్‌కు సంబంధించిన నిలువలు ఎక్కువగా వుండేవి. గతంలో కేరళ, తమిళనాడుకు ఆ నిల్వలు ఎక్కువ వెళిపోయేవి. ఇప్పుడు ఆయా రాష్ట్రాలు సెల్ఫ్ సఫిషియంట్ అయ్యాయి కాబట్టి అక్కడికి టేకాఫ్ కావడం లేదని కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌పోర్ట్ ఆఫ్ బాయిల్డ్ రైస్ స్కీమును ప్రకటించింది. దాని ప్రకారం ఎఫ్‌సిఐ క్వింటాలుకు రూ.980 చొప్పున కొని రూ.600 చొప్పున ఎక్స్‌పోర్టర్స్‌కు ఇప్పించే కార్యక్రమం అది. మొత్తం భారతదేశంలో 30లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేయడానికి టార్గెట్ పెట్టుకుంటే అందులో 20లక్షల టన్నులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యేలా చేస్తామని మన ముఖ్యమంత్రి చాలా గట్టిగా ప్రకటించారు. ఆ 20 లక్షల టార్గెట్‌లో పది శాతం కూడా పూర్తి కాలేదు. ఏపి స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్ చేతులు ముడుచుకుని కూర్చుంది. ఈ ఎక్స్‌పోర్ట్ స్కీమును మనం ఉపయోగించుకుని వుంటే ఈ 20 లక్షల టన్నుల బియ్యం బయటకు వెళ్లి వుండేది. తద్వారా ఎఫ్‌సిఐ గోడౌన్లు ఖాళీ అయి వుండేవి. అందు వల్ల మళ్లీ ఎఫ్‌సిఐ వాళ్లు ఆ ధాన్యాన్ని కొనడానికి ముందుకు వచ్చి వుండే వారు. ఇప్పుడు దాన్ని ఎఫ్‌సిఐ కొనక, ప్రైవేటు మిల్లర్సు కొనక ఇతర రాష్ట్రాల వారు కొనక నిల్వలు మూలుగుతున్నాయి. ఫలితంగా కోదాడ, తూర్పు పశ్చిమ గోదావరి ప్రాంతాల రైతాంగం ఈ ఉప్పుడు బియ్యం అమ్ముడుపోక వారి పరిస్థితి చాలా భయంకరంగా వుంది. మరో ముఖ్యమైన విషయమేమంటే ఈ బాయిల్డ్ రైస్ ఎక్స్‌పోర్ట్ చేసివుంటే ఒక్కొక్క టన్నుకు 3,800 రూపాయల చొప్పున ఎక్స్‌పోర్ట్ సబ్సిడీ వచ్చి వుండేది. ఆ లెక్కన 20లక్షల టన్నులకు రూ.760 కోట్ల ఎక్స్‌పోర్ట్ సబ్సిడీ ఉపయోగించుకునే అవకాశం ఆంధ్రప్రదేశ్‌కు వుండేది.

ఉ 11.40

కాని అందులో పది శాతం అంటే 1.8లక్షల టన్నులకు రూ.63కోట్ల సబ్సిడీ మాత్రమే వాడుకున్నాం . బియ్యాన్ని నేరుగా రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసే ఎఫ్‌సిఐ కార్యక్రమం ఒకటి వుంది. ఈ కార్యక్రమం క్రింద ఎఫ్‌సిఐ మొత్తం సీజనులో ఈ రాష్ట్రంలో 45టన్నులు ప్రొక్యూర్‌మెంటు చేయాలి. అయితే రైతుల నుంచి 5లక్షల టన్నులు ప్రొక్యూర్ చేయాలని టార్గెట్ ఫిక్స్ చేయడం జరిగింది. ఈ టార్గెట్ ఫిక్స్ చేసి ఇప్పటికే నాలుగు మాసాలు అయింది. దీనికి సంబంధించి రైతుల నుంచి

నేరుగా ఎఫ్‌సిఐ ఏవిధంగా కొనుగోలు చేయాలో గైడ్‌లైన్స్ గాని, మొడాలిటీస్ గాని ప్రభుత్వం ఫిక్సప్ చేయలేదు. అంత జోరుగా, అంత గొప్పగా పని చేస్తోంది ఈ ప్రభుత్వం .

వరి ధాన్యానికి సంబంధించి పరిస్థితి అలా వుంటే, 15 వ తారీఖున స్టేట్ గవర్నమెంటు ఇచ్చిన మార్కెట్ యార్డ్స్ ప్రైస్ ప్రకారం ప్రత్తికి కనీస మద్దతు ధరగా రూ.1850లు ఇవ్వాలి. వారు ఇచ్చిన లెక్కల ప్రకారం ఏ ఒక్క చోట కూడా రూ.1850 లు ఇచ్చిన దాఖలాలు లేవు ఒక్క ఆదిలాబాదులో తప్ప. నాదగ్గర వున్న లెక్కల ప్రకారం 15 వ తారీఖున ఒక్క ఆదిలాబాదులో మాత్రం ప్రైవేటు ట్రేడర్స్ రూ.1851లకు కొన్నారు. భైంసాలో రూ.1838, ఆదోనిలో రూ.1656, ఖమ్మంలో రూ.1825, కరీంనగర్‌లో 1845, పరకాల లో రూ.1800లకు కొన్నారు. ఒక్క ఆదిలాబాదులో తప్ప ఏ ఒక్క చోట కూడా ప్రత్తికి కనీస మద్దతు ధర రాలేదు.

మొక్కజొన్న విషయంలో కనీస మద్దతు ధర రూ. 485 అయితే కామారెడ్డిలో మటుకు రూ.490 వుంది. నేను మాగ్జిమమ్ ధర గురించే చెబుతున్నాను, మినిమమ్ ధర గురించి చెప్పడం లేదు. మినిమమ్ ధర గురించి ఇక చెప్పనవసరమే లేదు. నిజాంబాదులో రూ.476, ఖమ్మంలో రూ.450, సిద్ధిపేటలో రూ.472, జగిత్యాలలో రూ.470, కరీంనగర్‌లో రూ.455 వుంది. ఇక మినిమమ్ ధర చూస్తే రూ.485కు గాను రూ.364 అమ్మిన పరిస్థితులున్నాయి.

అధ్యక్షా, ఇక వేరుశనగ పరిస్థితి చూస్తే చాలా భయంకరంగా వుంది. రూ.1340 మాగ్జిమమ్ మద్దతు ధర అయితే, ఆదోనిలో మినిమమ్ మద్దతు ధర రూ.900, మాగ్జిమమ్ రూ.1336 వుంది. కర్నూలు లో మినిమమ్ రూ.861, మాగ్జిమమ్ రూ.1298 వుంది. అధ్యక్షా, నేను వేరుశనగ విషయంలో ప్రభుత్వం రైతుల కోసం ఏవిధంగా చేస్తున్న దానిపై ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. వేరుశనగ ఎక్కువగా పండే మహబూబ్‌నగర్, అనంతపూర్ జిల్లాల్లో పోయిన సంవత్సరం క్వింటాలు రూ.1220 చొప్పున రైతుల నుంచి కొన్నారు. నాలుగు మాసాలు అదే వేరుశనగను ఆయిల్‌ఫెడ్ గోడౌన్లలో పెట్టి మొన్న విత్తనానికి దాన్ని అదే రైతులకు క్వింటాలు రూ.1900 లకు అమ్ముకున్నారు. గవర్నమెంటు సబ్సిడీ రూ.400 తీసేసినా రైతు రూ.1500 ఇచ్చి కొంటున్నాడు. ఆయిల్‌ఫెడ్ పోయిన సంవత్సరం రూ.1220కు కొని ఈ సంవత్సరం విత్తనానికి క్వింటాలు రూ.1900 చొప్పున అమ్మింది. ఇదేమిటంటే ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ అంటారు. ఇది ఏవిధంగా రైతుకు మేలు చేసే కార్యక్రమమో నాకైతే అర్థం కావడం లేదు.

అధ్యక్షా, చెరకుకు సంబంధించి అతి భయంకరమైన పరిస్థితి వుంది. పోయిన సంవత్సరం చెరకుకు రూ.736 లు కనీస మద్దతు ధర వస్తే, ఇప్పుడేమంటున్నారంటే అసలు చెరకుకు కనీస మద్దతు ధర ఇప్పించే కార్యక్రమం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పైదొలగింది, ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని కోర్టు చెప్పందని, ఇక కేంద్రమే చూసుకోవాలని అంటున్నారు. రూ.60ల కేన్ పర్చేజ్ ట్యాక్స్‌లో రూ.20లు రైతుకు ఇచ్చే ట్రాన్స్‌పోర్టేషన్ పోను, మిగతా రూ.40లు మేము తీసుకునే వాళ్లం, ఆ రూ.40 కూడా ఇప్పుడు మేము ఫోర్‌గో అవుతున్నామన్నారు. ఇక రైతులను పూర్తిగా ఫ్యాక్టరీల దయాదాక్షిణ్యాల మీద వదలేశారు. పోయిన సంవత్సరం రూ.736 వస్తే బోధన్ షుగర్ ఫ్యాక్టరీ లో కనీసం రూ. 680 కూడా రావడం లేదు. రూ.56లు తగ్గిపోయింది. బోధన్‌లో రూ. 650 కూడా రాదు, అదే ప్రక్కన వున్న మహారాష్ట్రకు పోతే రూ.1350లు షుగర్‌కేన్ వస్తోంది .

అధ్యక్షా, కాటన్ విషయానికి వస్తే ఆదిలాబాదులో కనీస మద్దతు ధర రూ.1850 రావడమే గగనంగా వుంది. అదే మహారాష్ట్ర బోర్డర్‌లో రూ.2250 వస్తోంది. ఆ రాష్ట్రానికి సంబంధించి కాటన్ ఫెడరేషన్ రూ.400 అధికంగా ఇచ్చి ప్రత్తిని కొంటోంది. ఆమేరకు ప్రభుత్వం ఫెడరేషన్‌కు సబ్సిడీ ఇస్తోంది. ఏదో ఒక విధంగా ప్రత్తి రైతులను ఆదుకోవాలనే విషయం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు . కాని మన రాష్ట్రంలో గడిచిన నాలుగైదు సంవత్సరాలలో ప్రత్తి, వేరుశనగ రైతులు విపరీతంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం

సంఖ్యను ఈమధ్యన పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చెప్పింది. దేశం మొత్తం మీద 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 385 మంది ఆత్మహత్య చేసుకున్నారు. మొత్తం దేశంలో ఆత్మ హత్యలు చేసుకున్న రైతుల్లో ప్రతి నలుగురిలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే . ఈవిధంగా ఆత్మహత్యలు చేసుకున్న వారిలో ప్రత్తి, వేరుశనగ రైతులు ఎక్కువగా వున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల, ఆర్థిక సంక్షోభం వల్ల గురజాల ప్రాంతంలో రైతులు కిడ్నీలు అమ్ముకుంటున్నారు. పరిస్థితులు ఈవిధంగా వున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్తి, వేరుశనగ రైతులకు ఎటువంటి ప్రత్యేక మేలు చేయలేదు. ప్రక్క రాష్ట్రాల మాదిరిగా ఏదో ఒక విధంగా రైతులకు మేలు చేయవలసివున్నా, దేశం మొత్తం మీద మన రాష్ట్రంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించడం లేదు, స్పందించడం లేదని ఈసందర్భంగా మని చేస్తున్నాను.

మిల్లర్లు తమను ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పెట్టకుండా వుండేందుకు రైతుల నుంచి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు కొన్నట్లు ర శీదులు ఇస్తున్నారు, ఆవిధంగా రశీదులు తీసుకునే పరిస్థితి వచ్చిందని చాలా చోట్ల రైతులు చెబుతున్నారు, పేపర్లు కూడా ఈవిషయంపై ఘోషిస్తున్నాయి. అయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ధాన్యం ధరలను నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీలకు సంబంధించి రైతు బంధు అనే స్కీమును పెట్టింది. మేము ఈ స్కీము గురించి గద్వాల్, వనపర్తి మార్కెట్లలో అడిగాము, ఒక్క రైతు కూడా, ఒక్క కేజీ ధాన్యాన్ని నిలబెట్టలేదని తెలిసింది. వాళ్లేమంటున్నారంటే నిలబెట్టమని మమ్మల్ని అసలు ఎవరూ అడగడం లేదని అంటున్నారు. మిమ్ములను చూస్తే అడిగే పరిస్థితి కూడా లేదు. రాష్ట్రంలో రైతాంగానికి సంబంధించి, వారి ఉత్పత్తుల ధరలను స్థిరీకరించడం కోసం వంద కోట్ల రూపాయలతో ప్రత్యేకంగా ఒక నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ఒక ప్రకటన వచ్చింది. మరి ఆనిధి ఎక్కడ వుందో తెలియదు. ఈరోజు గోడౌన్లు కడుతున్నామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. సామెత చెప్పినట్లుగా, దప్పిక అవుతోందంటే, వుండు వుండు బావి త్రవ్వుతున్నాను అన్నాడట ఇలాంటి పెద్ద మనిషి. పోయిన సంవత్సరం రైతులకు సంబంధించి ధరలను నిలబెట్టడం కోసం ఆర్‌బిఐ రూ.600 కోట్ల సాఫ్ట్ లోన్ ఇస్తే, దాంట్లో రూ.200 కోట్లు దాయితం చేసుకున్నారు. దేనికో వాడారు, మీ ట్రెజరీకి చెందిన బాటమ్‌లెస్ పిట్ లోకి వెళ్లింది, ఎక్కడికి పోయిందో అర్థం కావడం లేదు. రైతులకు సంబంధించి పంజాబు, కర్ణాటక రాష్ట్రాలు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి, అక్కడ రైతులకు అనేక రకాలైన మేలులు జరుగుతున్నాయి.

అధ్యక్షా, సబ్సిడీలకు సంబంధించి మాట్లాడితే, మిగిలిన రాష్ట్రాలకు సంబంధించిన సబ్సిడీలు ఎలా వున్నాయి? మన రాష్ట్రానికి సంబంధించిన సబ్సిడీలు ఎలా వున్నాయి? మిగిలిన దేశాలకు సంబంధించిన సబ్సిడీలు ఎలా వున్నాయి? అనే విషయంపై కొంచెం మాట్లాడవలసిన అవసరం ఎంతైనా వుంది. డబ్ల్యుటిఓ ఒప్పందం ప్రకారం అగ్రికల్చరల్ సబ్సిడీస్‌ను గ్రాడ్యువల్‌గా తగ్గించాలి. ఇప్పుడున్న లెవెల్స్‌కన్నా తగ్గించాలని డబ్ల్యుటిఓ ఒప్పందాలున్నాయి. కాని దురదృష్టం ఏమంటే మన రాష్ట్రంలో, మన దేశంలో ఇస్తున్న వ్యవసాయ సబ్సిడీలు ఇతర దేశాల సబ్సిడీలతో పోల్చుకుంటే కనీసం అయిదు శాతం కూడా ఇక్కడ లేవు. వాళ్లకు ఇప్పటికే చాలా ఎక్కువగా అగ్రికల్చరల్ సబ్సిడీస్ వున్నాయి. అమెరికాలో గాని, యూరోపియన్ కంట్రీస్‌లో ఒక్కొక్క ఎకరాలో పైరు వేయకుండా వుంటే పది వేల రూపాయలు ఇస్తున్నారు. ఎందుకంటే ధరలను స్థిరీకరించడం కోసం . అమెరికన్ సబ్సిడీ ఆన్ అగ్రికల్చర్ వచ్చే పది సంవత్సరాలకు 70బిలియన్ డాలర్స్‌కు పెంచడం జరిగింది.

ఉ. 11.50

డెబ్బై బిలియన్ డాలర్లంటే వాటిని రూపాయలలోకి మార్చుకుంటే వచ్చే పది సంవత్సరాలలో రు.3,36,000కోట్లు వ్యవసాయ సబ్సిడి ఇంకా ఎక్కువగా ఇస్తామంటున్నారు. డబ్ల్యుటిఓ ఒప్పందాలను లెక్కచేయరు. ప్రతి సంవత్సరానికి రు.33,600కోట్లు పెంచే కార్యక్రమంలో వారుంటే , మొత్తం వ్యవసాయం గురించి, వ్యవసాయ అవసరాల గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడరు. మన ముఖ్యమంత్రిగారు చైనా గురించి రోల్ మోడల్‌గా గురించి చెబుతారు. చైనాలో రెసెషన్ ట్రెండ్సు కనపడితే , ప్రైస్ ఆఫ్

కమోడిటీస్ మూడు శాతం తగ్గిపోతే, డిమాండ్ తగ్గిపోతే పదవ నేషనల్ పీపుల్సు కాన్ఫరెన్సు – 1988లో ఒక డెసెషన్ తీసుకోవడం జరిగింది. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులనన్నిటిని రెండు లేక మూడు సంవత్సరాల టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌లో పూర్తి చేయాలని అనుకున్నారు. దానికి కావలసిన డబ్బు లేకపోతే ట్రెజరీ బిల్స్ ఇష్యూ చేసి, ఫిస్కల్ డెఫిసిట్ పెరిగినా ఫర్వాలేదని అనుకున్నారు. అసెట్స్ క్రియేట్ చేయాలని, రైతాంగం బాగు పడాలని వారు ఆ విధంగా చేశారు. సెప్టెంబర్ 88లో అడిషనల్‌గా పన్నెండు బిలియన్ డాలర్సు క్రియేట్ చేశారు. మార్చి 1989లో మరొక 18.2 బిలియన్ డాలర్స్ ట్రెజరీ బిల్సు క్రియేట్ చేయడం జరిగింది. కేవలం ఆరు నెలల్లోనే investments in fixed assets grew by 22.5% and this constitute agricultural investment of 122% growth, transport and telecommunications growh by 46%, housing by 35% and the overall GDP growth recorded 8.3%. కేవలం ఒక్క సంవత్సరంలోనే జిడిపి గ్రోత్ 8.3 శాతం వచ్చింది. ఈ విధంగావారు ఎకానమీని పెంచగలిగితే మనం ఏ కొంచెం కూడా పట్టించుకోవడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న ఆలోచన రావడం లేదు. పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. ఒ క ప్రాంతానికి చెందిన ఈ రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి కావని వారికి ప్రత్యేకమైన రాష్ట్రం కావాలని, అప్పుడైనా మేలు జరుగుతుందనే స్థితికి వచ్చారు.

ఇక, ప్రొడక్టివిటీ గురించి ఆలోచన చేయకపోతే మనం ఎంత ముందుకు పోయినా , ఎంత మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చినా ఏ మాత్రం ముందుకు పోలేమని తెలియచేస్తున్నాను. గడిచిన ఐదారు సంవత్సరాలుగా రాష్ట్రానికి సంబంధించిన అగ్రికల్చర్ ప్రొడ్యూస్ ప్రొడక్టివిటీ పెరగలేదు. వ్యవసాయ శాఖామాత్యులు ఇక్కడే ఉన్నారు. దీని గురించి వారు చాలా కష్టపడుతున్నారు. వారికి కావలసిన అనుకూల పరిస్థితులను ఈ రాష్ట్ర ప్రభుత్వం కలుగ చేయడం లేదు. ఎక్స్‌టెన్షన్ వర్క్ నిల్. అగ్రికల్చర్ ఆఫీసర్స్ ప్రతి మండలంలో ఉండాలి. కనీసం 1200 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎక్స్‌టెన్షన్ వర్క్ టోటల్‌గా సున్న చుట్టి అది కూడా ప్రయివేటు వారికి అప్పచెప్పాలని ముఖ్యమంత్రిగారు అంటే మంత్రిగారు దానికి అడ్డుపడడానికి ప్రయత్నం చేస్తున్నారు కాని ఆయన వాయిస్ చాలడం లేదు. పదిహేను రోజుల క్రితం కలెక్టర్స్ కాన్ఫరెన్సులో అగ్రికల్చర్ పరిస్థితులు ఎందుకు బాగలేదని అగ్రికల్చర్ సెక్రటరీ రత్నకిషోర్‌గారిని , ముఖ్యమంత్రిగారు అడుగుతున్నారు. వారు సమాధానం చెబుతూ స్టాఫ్ తక్కువగా ఉంది, బడ్జెట్ కేటాయింపులు లేవని, ప్రొడక్టివిటీ కొంచెం కూడా పెరగడం లేదని అన్నారు. డోంట్ బి సర్‌ప్రైజ్. కొంతమంది సీనియర్ అధికారులు మేమెందుకున్నామా అనే టోటల్ ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు. మన కంటే తక్కువ ప్రొడక్టివిటీ తమిళనాడులో ఉంది. మా చిన్నప్పుడు తమిళనాడులో హాస్టలులో ఉండి చదువుకునే విద్యార్థులు రెండు , మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని దొంగతనంగా తీసుకువెళ్లేవారు. కాని ఈ రోజు తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్‌నుంచి ఒక టన్ను బియ్యం కూడా ఇంపోర్ట్ చేసుకునే పరిస్థితి లేకుండా సెల్ఫ్ సఫిషియంట్ అయింది. వారి ప్రొడక్టివిటీ పెరిగింది. షుగర్‌కేన్‌లో వారి ప్రొడక్టివిటీ పర్ హెక్టార్ 138 మెట్రిక్ టన్స్ ఉంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో 80 మెట్రిక్ టన్నులు పర్ హెక్టార్ ఉంది.

రైస్‌కు సంబంధించి తమిళనాడులో per hectare they produce 3300-3500 kgs, whereas we produce 2300-2500 kgs. అక్కడి కంటే వెయ్యి కేజిలు పర్ హెక్టార్ తక్కువ. ఈ రాష్ట్రంలో రు.1850లు కాటన్‌కు మద్దతు ధర అంటున్నాము. అది కూడా సరిగా రావడం లేదు. ప్రక్కనున్న మహారాష్ట్రలో రు.2250ల నుండి రు.2300లు కూడా వస్తుంది. రు.2300ల ప్రకారం వచ్చినా 1.5 క్వింటాల్ పర్ యాకర్ వస్తే, ఎకరానికి వచ్చే ఆదాయం రు.3450లు . కాని అమెరికాలో ఒక్క ఎకరానికి ఆరు క్వింటాల్సు పత్తి పండుతుంది. రు.1500లు ఉన్నా ఆరు క్వింటాల్సుకు తొమ్మిది వేల రూపాయల ఆదాయం వస్తుంది. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ వర్క్ చేయవలసిన పని లేదని, వ్యవసాయానికి సంబంధించి రీసెర్చ్ అవసరం లేదని, వ్యవసాయదారుడు ఉత్పత్తిని పెంచుకోవలసిన అవసరం లేదని, వ్యవసాయదారునికి మేలు చేయవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రిగారు అనుకుంటారు. వ్యవసాయానికి సంబంధించిన హార్స్ పవర్ కరెంట్ ఖర్చు రు.50లు ఉంటే, రు.250లు లేక రు.300లు చేసినా ఫర్వాలేదని ఆయన అనుకుంటారు. మేము ఎన్నికల ప్రణాళికలో ప్రొడక్టివిటీ లింక్‌డ్ ఇన్సెంటివ్స్ పెడితే,

ఆచరణ యోగ్యం కాదంటారు. తమిళనాడులో రైతాంగానికి పూర్తిగా ఉచితంగా కరెంటు ఇచ్చే పని చేస్తున్నారు, కాబట్టే అక్కడ ప్రొడక్టివిటీ పెరిగింది. ఎక్స్‌టెన్షన్ వర్క్ పెరుగుతుంది కాబట్టి ప్రొడక్టివిటీ పెరుగుతుంది. గడచిన ఐదారు సంవత్సరాలుగా మన ప్రొడక్టివిటీ స్టాగ్నెంట్‌గా ఉంది. ఈ దేశంలో పావర్టీ విపరీతంగా పెరిగిపోతుంది. దేశంలో గ్రోత్ రావాలంటే మొదట పెరగవలిసింది అగ్రికల్చర్ సెక్టార్. నూటికి డెబ్బై మంది జనాభా ఈ సెక్టార్ మీద ఆధారపడి ఉన్నారు. కాబట్టి అగ్రికల్చర్ పెరుగుదల లేకపోతే తప్ప ఈ రాష్ట్రానికి మోక్షం లేదు.

మ . 12 .00

Forty nine per cent of the urban people and forty two per cent of the rural area people are under-nourished to the extent that they are eating 25% less calorific value of food than the minimum stipulated. This has been confirmed even by the Planning Commission that 50% of poor people in India are eating less calorific food than what the 10% of the population are eating. ఈ విధమైన పరిస్థితి వుంది . మన రాష్ట్రానికి విజన్ డాక్యుమెంటు ఒకటి వుంది . ఆ విజన్ డాక్యుమెంటు I am sorry to say that Mr.McKinsey cannot really make the State prosperous. వారు రూ. 3-4 కోట్లు ఫీజు తీసుకుని తయారుచేసిన విజన్ 2020 డాక్యుమెంటు is just based on intention. అది చేస్తాము, 10 సంవత్సరాలలో ఇంత పెరుగుతుంది, 10 సంవత్సరాలలో 3 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తాయి, ఎంతో జరుగుతుంది, దేశం మొత్తం లో అగ్రగామి రాష్ట్రంగా తయారవుతుంది అని ఆర్భాటంగా తయారు చేసి, యూరోప్, అమెరికా, చైనా, జపాన్‌తో కంపేర్ చేసుకుని అన్నారు . Unfortunately, this vision document is not based on resources or strategy. రిసోర్సు, స్ట్రాటజి ఏమీ లేకుండా కేవలం చంద్రబాబునాయుడి గారి ఇన్‌టెన్షన్‌తో తయారు చేసిన విజన్ 2020 డాక్యుమెంటు వల్ల ఏ మాత్రం మేలు అయిన పరిస్థితి జరగదు . దయచేసి గమనించాలి . ఈనాడు ప్రొడక్టివిటి పెంచాల్సిన అవసరం చాలా వుంది . మినిమమ్ సపోర్టు ప్రైస్, గిట్టుబాటు ధర రావలసిన అవసరం ఎంతైనా వుంది . రాష్ట్రంలో, రూరల్‌లో ఒక బేస్‌ను క్రియేట్ చేయవలసిన అవసరం వుంది . డిమాండు పరిస్థితి లేకిండా, కొనుగోలు శక్తి పెరుగకపోతే ఏ ఒక్క ఇండస్ట్రీ ప్రొగ్రెస్ కాదు, జనాభా పెరుగుతున్నది . సత్యం షేర్స్, ఏదో షేర్స్ రూ. 20 వేలు, రూ. 15 వేలు పెరగడం కాదు . ఏదో హైటెక్ సిటిలో 4 వేల మందికి 10 వేల రూపాయలు జీతం రావడం This is not the growth. This is only an island of prosperity in ocean of poverty. దయచేసి గుర్తించాలి . ఇటువంటి పరిస్థితుల్లో ప్రత్యేకమైన కార్యక్రమాలు రూపొందించుకోవాలి . మేలు అయిన పరిస్థితులు ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతాంగానికి కలుగచేయాలి . రైతులకు ప్రయోజనం కలిగే విధంగా వుండాలి . ప్రొడక్టివిటి ఓరియెంటెడ్ ఇన్‌సెంటివ్స్ తప్పనసరిగారైతులకు ఇవ్వాలి . ఇప్పటికైనా రైతాంగం పడుతున్న ఇబ్బంధులను చూసి అయినా చేయాలని సవినయంగా చేతులు జోడించి కోరుతున్నాను . ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతాంగం పూర్తిగా ఉచితంగా కరెంటు ఇచ్చే కార్యక్రమం చేయాలని చాలా గట్టిగా అడుగుతున్నాను . దయచేసి ఈ కార్యక్రమం ముందుకు తీసుకోవాలని కోరుచున్నాను . దీనికి సంబంధించి వచ్చిన క్రెడిట్ మీరే తీసుకోండి . అదే విధంగా రైతులకు మినిమమ్ సపోర్టు ప్రైస్ కల్పించండి . మహారాష్ట్ర, కర్ణాటక లో లాగా అవసరమైన డబ్బు పెట్టండి . ఎఫ్‌సిఐ ద్వారా కాకుండా మీరే కొనండి . మహారాష్ట్ర కాటన్ ఫెడరేషన్ వారు పత్తి రైతులకు కనీసం 400 రూపాయలు సబ్సిడీ ఇస్తున్నది . ఆ విధమైన కార్యక్రమం చేయండి? కర్ణాటక మాదిరిగా , మహారాష్ట్ర మాదిరిగా చెరుకు, పత్తి ధర ఇవ్వండి? ఆ విధంగా రైతాంగాన్ని ఆదుకోండి . ఈ సంవత్సరంలో కుడా ఇప్పటికే , కేవలం వరంగల్లు జిల్లాకు సంబంధించి పత్తి రైతులు 50 మంది చనిపోయారు . అనంతపూర్ జిల్లాకు సంబంధించి , వేరుశనగరైతులు ఒక్క సంవత్సరంలోనే 54 మంది చనిపోయారు . ఇంకా, మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఫిగర్స్ ఇనా దగ్గర లేవు . మనకు ఒక డ్యూబియస్ డిస్టింక్షన్ వుంది . దేశంలో చనిపోతున్న ప్రతి నలుగురిలో ముగ్గురు రైతులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని తెలుస్తున్నది . పత్తి, వేరుశనగకు సంబంధించిన రైతులను ప్రత్యేకమైన పద్ధతిలో ఆదుకోండి? పెండింగు ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి టైమ్ బౌండు ప్రొగ్రామ్ ఏర్పాటు చేయండి? ఇన్స్యూరెన్సు ఇంతకు ముందే సరిగా లేదంటె, ఇంకా అన్యాయమైన పరిస్థితి వచ్చింది . ఇన్స్యూరెన్సులో ఇంతకు ముందు అయితే కేవలం 1 .5 పర్సెంటు మటుకు ప్రీమియం వుండేది . ఇవళ 3 .5 పర్సెంటు చేశారు . ఇంతకు

ముందు ఏరియా సైజ్ త్రాష్‌హోల్డు ఫలానా ప్రాంతంలో ఒక 8 వంతుల వేరుశనగ వస్తుంది . ఫలానా ప్రాంతంలో కాస్టర్ ఆయిల్ సీడ్స్ తక్కువ వస్తుంది కాబట్టి, ఇన్స్యూరెన్సు ఇచ్చే వారు ఆ సిస్టమ్‌ను మార్చాలి . గడచిన 4 సంవత్సరాల్లో వచ్చిన ఏవరేజ్ తీసుకుంటున్నారు . 10 సంవత్సరాలలో ఇంతకు ముందువున్న దాని కంటె కుడా తగ్గిపోతున్నది . ప్రతి సంవత్సరం పత్తి రైతులు విలవిల్లాడుతున్నారు . ఇటువంటి పరిస్థితుల్లో పంట దిగజారిపోతుంటె, ఇంకా ఇన్స్యూరెన్సు ప్రిమియం పెంచుతారా? రేట్లు తగ్గించే కార్యక్రమం వల్ల ఇబ్బంధులు కలిగే పరిస్థితులున్నాయి . మినిమమ్ సపోర్టు ప్రైస్ సరిగా లేదు . పత్తి, వేరుశనగ, చెరుకుకు తప్పనిసరిగాఎంఎస్‌పి పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది . బి రియలిస్టిక్ – అన్ని రకాలుగా రైతాంగాన్ని ఆదుకోవాలి . ఒక సంవత్సరం మీ పుణ్యమాయని వరి ధాన్యం పండించేవారికి రూ. 900 కోట్లు ఈ రాష్ట్రంలో సపోర్టు ప్రైస్ లేక నష్టం వచ్చింది . ఎక్కడికి పోయింది అంటె, మిల్లర్ల చేతికి పోయింది . దాని పట్టణాల్లో ఆస్థులు పెరుగుతున్నాయి . ఆర్థిక సంక్షోభం నెల కొనేటటువంటి పరిస్థితి రాకుండా మేలు అయిన పరిస్థితులు గ్రామాలలో చేయండి? రైతుల ప్రయోజనాలను కాపాడాలి . రైతుల మీద ట్రాన్స్‌కో దాడులు విపరీతంగా జరుగుతున్నాయి . మోటార్లు , స్టార్టర్లు , పంపులు తీసుకుపోతున్నారు . ఈ విధంగా చేస్తున్న ట్రాన్స్‌కో దాడులను ఆపండి? రైతలకు సంబంధించిన కరెంటు బకాయిలను పూర్తిగా రద్దు చేయండి? రైతాంగానికి పూర్తిగా ఉచితంగా కరెంటు ఇప్పించడానికి మరొక్కసారి చాలా గట్టిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె . హరి బాబు : అధ్యక్షా, మన దేశం ప్రధానంగా వ్యవసాయక దేశం . ప్రత్యేకించి మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం . ఈరోజున దేశంలోగాని, రాష్ట్రంలోగాని వున్నటువంటి జనాభాలో 70 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం మీద గాని, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల మీదగాని, ఆధారపడి జీవించే ప్రజానీకం వుంది . ఏ రాజకీయ పార్టీ అధికారంలో వున్నా, ఏ రాజకీయ పార్టీ యొక్క ఆర్థిక సిద్దాంతం అయినా ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ మెరుగు పడాలి, ఈ దేశంలో ప్రజల యొక్క జీవన భృతి మెరుగు పర్చాలి, ప్రపంచ దేశాలలో భారత దేశం కూడా అగ్రగామి దేశంగా రూపు దిద్దుతామనే ఆశయంతో మనం రాజకీయ సిద్దాంతాన్ని తయారు చేసుకుంటాము . ఆ విధంగా ఆలోచించినప్పుడు మన రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చాలన్న , మన దేశం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుపర్చాలన్నా వ్యవసాయం మీద, వ్యవసాయ ఆధారిత వృత్తుల మీద ఆధారపడాలి . దీనిని వృత్తిగా తీసుకుని 70 శాతం ప్రజలు జీవిస్తున్నారు . 70 శాతం ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చకపోతే, ఈ దేశం యొక్క ఆర్థిక పరిస్థితి గాని, ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిగాని మనం మెరుగు పర్చలేమనే యధార్థాన్ని మనవి చేస్తున్నాను .

మ. 12.10

ఈ రోజు వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా చెయ్యాలి. వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న వారు అధికాదాయం పొందాలి. ఆ విధంగా మరింత మంది వ్యవసాయం మీదకు దృష్టి మరల్చేలా చేయాలి అనే ఆలోచన చెయ్యవలసిన అవసరం ఉంది. లాభసాటి వృత్తిగా చెయ్యాలంటే పండించిన ఉత్పత్తులకు సరైన ధర లభించాలి. వ్యవసాయం మీద లాభం వస్తే, ప్రతి ఒక్కరు పట్టణాల వైపు కాకుండా వ్యవసాయం మీదకు పోయే అవకాశం ఉంది. దీనికి మన రాష్ట్రంలోనే చాలా దృష్టాంతాలు ఉన్నాయి. 1970-71 ప్రాంతాలలో మన రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలలో పండించే పత్తికి మంచి ఆదాయం లభించిన తరుణంలో నాకు తెలిసి, బ్రహ్మాండమైన వైద్య వృత్తి చేసుకునే డాక్టర్లు, కళాశాలలలో అధ్యాపకులుగా పని చేసే వారు వారి వృత్తులను వదిలి,పత్తి పండించే కార్యక్రమాన్ని చేపట్టిన దృష్టాంతాలు రాష్ట్రంలోచూశాము. ఆంధ్ర ప్రదేశ్ రైతులు చాలా ఉత్సాహంగా ముందుకు పోయిన రైతులు, కష్టపడి పని చేసే రైతులు కరవు ప్రాంతాలకు వెళ్లి వ్యవసాయం అభివృద్ధి చెయ్యాలనే ఆలోచన గల రైతాంగం, అటువంటి రైతులు గల రాష్ట్రంలో, ఇబ్బందులపాలు కావడం చాలా దురదృష్టకరం. కర్నాటకలో బళ్లారి ప్రాంతంలో, ఒరిస్సాలో చాలా ప్రాంతాలలో కానీ ఎక్కడ నీరు ఉంటే అక్కడకు వెళ్లి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసిన దృష్టాంతాలు మన రాష్ట్ర రైతాంగంలో ఉన్నాయి. ఈ విధంగా శక్తియుక్తులు గల ఈ వృత్తి లాభసాటిగా లేకపోవడానికి కారణాలు ఏమిటి, ఏ విధంగా లాభసాటిగా చెయ్యవచ్చు అనే ఆలోచన చెయ్యవలసిన అవసరం ఉంది. లాభసాటిగా చేస్తే వ్యవసాయంలో ముందుకు పోవద్దు అన్నా, ఊరుకోరు. కొన్ని దృష్టాంతాలు మీ ముందుకు

తీసుకువస్తాను. ఇంతకు ముందు కూడా రొయ్యల చెరువులు వస్తే, రొయ్యలను పండిస్తే ఎకరానికి రు. 50 వేలకు పైగా ఆదాయం వస్తుందని, సముద్రపు ఒడ్డుకు, కాలు పెట్టడానికి కూడా ఆలోచించలేని ప్రాంతాలకు పోయి లక్షలాది రూపాయలు సంపాదించడానికి హైదరాబాదు నుండి పారిశ్రామిక వేత్తలు నెల్లూరు, విశాఖపట్నం వంటి సముద్ర తీర ప్రాంతాలకు పోయి రొయ్యలను పండించారు. ఢిల్లీ నుంచి కాపర్స్ సంస్థల వంటివి నెల్లూరుకు వచ్చి రొయ్యలు పండించిన దృష్టాంతాలున్నాయి. ఎందుకు చెబుతున్నానంటే, వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా చేస్తే, ఆ రకంగా అవకాశం ఇస్తే, పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగస్థులు అంతా కూడా వ్యవసాయం మీద దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. గ్రామాలకు వెళ్లండి అనే నినాదం ఇచ్చినా పని చెయ్యని మాట ఆ రోజున పని చేస్తుంది.

ఈ రోజున మనం మాట్లాడుతున్నాము. గత సంవత్సరం ధాన్యానికి ధర రాలేదు. రైతులు ధాన్యాన్ని చౌకగా అమ్ముకున్నారు. కానీ ఈ రోజున అదే బియ్యాన్ని డిపిటి రకం కేజీ రు. 16, రు. 17 వరకూ అమ్ముకునే పరిస్థితి ఉంది. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ఈ విషయంలో క్షుణ్ణంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. గత సంవత్సరం ఇదే టైంలో మనం అనేక అభిప్రాయాలు వెలిబుచ్చాము. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ వచ్చింది, ఇంకేముంది, భయంకరమైన బ్రతుకు వస్తుంది అనే అభిప్రాయాలను స్వచ్ఛందంగా వెలిబుచ్చాము. ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. డబ్ల్యు.టి.వొ అంటే ఏమిటి, దీనిలో గల ఇబ్బందులు ఏమిటి,అగ్రిమెంట్ ఆన్ అగ్రికల్చర్, ట్రిప్స్, ట్రిమ్స్ అంటే ఏమిటి, అగ్రిమెంట్ పరిణామాలు ఏమిటి , ఏ రంగంలో ఏ విధంగా దుష్పరిణామాలు వస్తాయి, ఏ రంగంలోఏ విధంగా అవకాశాలున్నాయి అనే విషయాలు చర్చించుకుని, సరైన అవగాహన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రభుత్వానికి ఉండవలసిన అవసరం ఉంది. కానీ సరైన అవగాహన లేకుండా డబ్ల్యు.టి.వొ గురించి మాట్లాడుతున్నాము అని నేను మనవి చేస్తున్నాను. ఎవరు సంతకం చేశారు, ఎవరు కారణం, ఏ రాజకీయ పార్టీ అనే దాని జోలికి పోను. WTO is the reality. We are the members in WTO. మనమే కాదు. మిత్రులు నరసింహయ్యగారు చెప్పారు. డబ్ల్యుటివొ, ప్రపంచ బ్యాంకు అంటూ ఉంటారు. డిసెంబరు 11న అర్ధరాత్రి నుంచి వారు అభిమానించే చైనా 143వ దేశంగా డబ్ల్యుటివొలో సభ్యత్వం తీసుకుంది. 15 సంవత్సరాల క్రితం సభ్యత్వం కావాలని పేచి ఉండి, అర్థించి, చివరకు డిసెంబరు 11న 143వ దేశంగా సభ్యత్వం పొందింది.సభ్యత్వం ఉండడం మంచిదా, కాదా అనే విషయం జోలికి నేను పోను. అది రియాలిటీ. ఒప్పందం ఏమిటి, ఏం ఇబ్బందులు వస్తాయి, ఏ అవకాశాలు ఉన్నాయి క్షుణ్ణంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది. మనం వ్యవసాయం గురించి మాట్లాడుతున్నాము. కనుక ఈ విషయంలో రెండు, మూడు విషయాలు మీ దృష్టికి తెస్తాను. గత సంవత్సరం పత్రికలలో కానీ మరొక చోట కానీ ప్రచారం బాగా జరిగింది. చైనా బియ్యం వస్తున్నాయి, కిలో రు. 6.50 కు అమ్ముతున్నారు, రైతుల గతి అధోగతే అని ప్రచారం చేశాము. కిలో రు. 6.50అని దానికి కారణం డబ్ల్యుటివొ అన్నారు. దాని గురించి తెలుసుకునే ప్రయత్నం నేను చేశాను. రాష్ట్రంలో ధాన్యం ధర పడిపోవడానికి కారణం ఏదయిన విదేశం నుండి మార్కెట్‌లోకి విచ్చలవిడిగా వచ్చినందు వల్ల ధర తగ్గిందా, లేక చైనా నుంచి బియ్యం దిగుమతి అయి, రు. 6.50కు అమ్మడం వల్ల ధర తగ్గిందా అని తెలుసుకునే ప్రయత్నం చేశాను. ఈ రాష్ట్రంలో ఎక్కడయినా, ఏ డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లోనయినా ఈ చైనా బియ్యం రు. 6.50కు ఎవరయినా కొనుగోలు చేసిన విషయం యదార్థమా? డబ్ల్యుటివొ గురించి సరైన అవగాహన లేకుండా, ఆ రకమైన ప్రచారాలు జరిగాయి. వాటిని ప్రజలు నమ్మారు, రైతులు నమ్మారు. ఇంక తమ ధాన్యం కొనుగోలు చేసే వారు లేరు అని అనుకున్నారు. ధర రాలేదు. కానీ అదే బియ్యం ఈ నాడు మార్కెట్‌లో డిపిటి రకం రు. 17 దాకా కిలోకు ఉంది. డబ్ల్యుటివొ మీద సరైన అవగాహన లేకుండా చేసిన ప్రచారం వల్ల రైతులకు లాభం జరిగిందా? రైతులు ఎందుకు తక్కువకు అమ్ముకున్నారు? ప్రచారం వల్ల బాగుపడింది మిల్లర్స్. మిల్లర్స్ లాభపడ్డారు. కేంద్రం నుంచి వివరాలు తెలుసుకున్నాను. గత సంవత్సరం ఎంత ధాన్యం దిగుమతి అయింది, ఏ పరిణామంలో దిగుమతి అయిందనేది తెలుసుకున్నాను. డబ్ల్యుటివొ అగ్రిమెంట్ విషయంలో సరైన విధంగా అందరికీ అవగాహన ఉండవలసిన అవసరం ఉంది. చాలా అవకాశాలు మనకు ఉన్నాయి. ఏ వివక్షతా చూపని సమానత్వం డబ్ల్యుటివొ సభ్యులకు ఉండాలి. మన దేశం కానీ ఏ దేశ సభ్యులకయినా స్వదేశీ, విదేశీ అనేది ఉండరాదు అనే దాని ఆధారంగా డబ్ల్యుటివొ సిద్ధాంతం వచ్చింది. పశ్చిమ దేశాలలో, అభివృద్ధి చెందిన దేశాలలో – అమెరికా, జపాన్ వంటి చోట్ల వ్యవసాయానికి

సబ్సిడీలు చాలా ఎక్కువగా ఇస్తున్నారు. మన దేశంలో సబ్సిడీలు తగ్గిపోతున్నాయి. నేను కేంద్ర ప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. డబ్ల్యుటివొ మూల సిద్ధాంతమైన, non- discrimination among the Nations among the members of the WTO – ఈ సిద్ధాంతం ప్రకారం ఏ విధంగా దానిని సాధించాలి అనే విషయాన్ని తగిన ఫోరమ్‌లలో రైజ్ చేసి, రైతులను రక్షించవలసిన అవసరం ఉంది. ప్రతి దానికీ కౌంటర్స్, సేఫ్‌గార్డ్స్ ఉండాలి. ఈ ఒప్పందంలో ఉన్నవి సరిగ్గా ఉపయోగిస్తున్నామా, అవగాహన చేసుకుంటున్నామా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. చైనా నుంచి బియ్యం రు. 6.50 కిలోకు వస్తున్నాయనే ప్రచారం వస్తే, అసలు ఆ రకంగా రావడానికి సాధ్యం అవుతుందా అనేది ఆలోచించాలి. ఏ దేశంలోనయినా బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలంటే 80 శాతం ఇంపోర్ట్ డ్యూటీ ఉంటుంది. చైనా నుంచి బియ్యం భారత దేశానికి రావాలంటే నౌకలలో రావాల్సిన అవసరం ఉంది. ఇంపోర్ట్ డ్యూటీ, ఫ్రైట్ ఛార్జెస్, హోల్‌సేలర్, రీటెయిలర్ ప్యాకేజీ ఇవన్నీ ఉంటాయి. రు. 6.50కు కిలోకు అమ్మడం ఏ విధంగా సాధ్యం అవుతుందనేది అర్థం చేసుకోవాలి. ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, డబ్ల్యుటివొ ఒప్పందంలో అంశాల ద్వారా మన దేశంలో ఉత్పత్తులు ఏ విధంగా పెంచుకోగలము, ఎగుమతి చేసుకునే అవకాశం ఉందా, ప్రపంచ దేశాలకు ఏ విధంగా ఎగుమతి చేసి, రైతులకు లాభం చేయవచ్చు అనేది ఆలోచన చేసే అవసరం ఉంది.

మ 12.20

ఇవ్వాళ మనం ఎగుమతుల గురించి ఆలోచించినప్పుడు మన దేశానికి ఉన్న శక్తి అంతా వ్యవసాయం. రైతులు, రైతు కూలీలు కష్టపడి ఇటువంటి శక్తిని ఏ విధంగా ఉపయోగించాలి అని ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ ఎగుమతులు కావాలని అడుగుతున్నాము. అనేక వేల కోట్ల రూపాయల ఎగుమతులు చేయాలని ఆలోచన చేస్తున్నాము. కానీ వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేస్తేనే ఈ దేశానికి లాభం అని తెలుసుకోవలసిన అవసరం ఉంది. మనం ఒకసారి ఎగుమతుల విషయంలో ఆలోచన చేస్తే జెమ్స్ అండ్ జూవలర్స్ అన్నవి రు.10 వేల కోట్ల విలువగల వస్తువులు ఈ దేశం నుంచి ఎగుమతులు జరుగుతున్నాయి. అందులో నికరంగా వచ్చే విదేశీమారక ద్రవ్యం 10 శాతం మాత్రమే. అంటే రు. 1000 కోట్లు. మిగతా రు.9000 కోట్లు కూడా ఎందుకు అవుతున్నాయంటే మనం రా జెమ్స్, రా గోల్డ్ ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటే రు.10 వేల కోట్ల విలువ గల వస్తువులను ఎగుమతి చేయగలిగినా నెట్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఎర్నింగ్స్ రు.1000 కోట్లు అంటే 10 శాతం మాత్రం వస్తున్నది. కానీ వ్యవసాయ ఉత్పత్తులు కనుక ఎగుమతి చేయగలిగే స్థాయిలో చేయగలిగితే వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వచ్చేది ఈ రాష్ట్రానికి కాని, దేశానికి కానీ 95 శాతం నెట్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఎర్నింగ్స్ ద్వారా రావడానికి సాధ్యం అవుతుంది. బియ్యాన్ని, రొయ్యలను, పొగాకును ఎగుమతి చేసినా పత్తిని, పంచదారను ఎగుమతి చేసినా దీనిలో దిగుమతి చేసుకునే కాంపొనెంట్ తక్కువ. కాబట్టి ఎగుమతి చేయడం ద్వారా నెట్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఎర్నింగ్స్ ఈ దేశానికి రావాలంటే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల ద్వారానే ఇది సాధ్యం అవుతుంది. ఆ విధమైన పరిస్థితుల గురించి ఆలోచన చేద్దాము. అదృష్టవశాత్తు వ్యవసాయం మనకు చాలా అనుకూలమైనది. పాశ్చాత్య దేశాల గురించి ఆలోచన చేస్తే అమెరికాలో కాని, రష్యాలో కాని, ఇంగ్లండ్, యూరప్‌లలో కాని ఇక్కడ సంవత్సరానికి 6 నెలలు మాత్రమే వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉంటుంది. మిగతా 6 నెలలు స్నో పడుతుంది. వ్యవసాయానికి పనికి రాదు. అదృష్టవశాత్తు మన దేశానికి ఉన్న అనుకూల వాతావరణ పరిస్థితి దృష్ట్యా సంవత్సరానికి 365 రోజులు వ్యవసాయానికి అనుకూలమైన భూమి ఉంది. వారికి లేని అనుకూల పరిస్థితులు మనకు ఉన్నాయి. ఈ దేశానికి ఉన్న అనుకూల పరిస్థితులను మనకు అనుకూలంగా మార్చుకుని ఆ విధంగా వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్ని ఆలోంచి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను.

మీరు ఇచ్చిన నోట్‌లో ఒక విషయం చెప్పారు. మినిమమ్ సపోర్టు ప్రైస్ ఎక్కడైతే రావడం లేదో ఆ ప్రాంతాలలో మార్కెట్ యార్డులలో ఎపి సివిల్ సప్లయ్స్ ద్వారా, ఎఫ్‌సిఐ ద్వారా కొంటున్నామని చెప్పారు. చాలా సంతోషం. కానీ మనం ఒక విషయం గమనించాలి. మిల్లర్స్ మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చేటప్పుడు ఏదైతే ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ అంటున్నామో క్వాలిటీ

నిబంధనలలో రైతులకు అన్యాయం జరుగుతుంది. రైతులను మీది ఎఫ్ఏక్యు కాదు దాని కంటే తక్కువ రకం ఇందులో బ్రోకెన్ పర్సెంటేజ్ ఉంది కాబట్టి ఈ రేటు ఇవ్వము అనే పరిస్థితులు వస్తాయి. అటువంటప్పుడు వారిని ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఎఫ్ఏక్యు నా, నాన్ ఎఫ్ఏక్యునా లేకపోతే ఏ క్యాటగిరీ క్రిందకు వస్తుంది అని రైతులకు తెలియజేసే పరిస్థితి లేదు. రైతులు ఆ విధంగా ఇబ్బంది పడే విషయం ఉంది. కాబట్టి ఎఫ్ఏక్యు విషయంలో క్వాలిటీ ఎస్టిమేషన్ విషయంలో ప్రభుత్వం వారికి సహాయ సహకారాలు అందించవలసిన అవసరం ఉంది.

చిన్న తనంలో నాకు తెలుసు. లెవీ ధాన్యం ఇవ్వమని మా గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు దాక్కునేవారు. ఎందుకంటే లెవీ కనుక ఇస్తే ధర తక్కువ ఉండేది. మిల్లర్లకు అమ్ముకుంటే ఓపెన్ ధర ఎక్కువ ఉండేది. కానీ ఈ రోజున రైతులకు మిల్లర్ల ధర తక్కువ ఉంటున్నది. లెవీ ధర ఎక్కువ ఉంటున్నది. కాబట్టి మా ధాన్యాన్ని మిల్లర్లకు అమ్మం, మీరే కొనండి అని ఎఫ్సిఐ వారి దగ్గరకు సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ వారి దగ్గరకు వచ్చే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులలో మార్పు వచ్చింది. మన రాష్ట్రంలో ధాన్యం సేకరణలో పాత కాలంలో ఉన్న వ్యవస్థ మార్పు చెందవలసిన అవసరం ఉంది. కాబట్టి మార్కెట్ ఇంటర్వెన్షన్ విధానంలోనే ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉండవలసిన అవసరం ఉంది. మిల్లర్లు ధర ఇవ్వనప్పుడు వారిదగ్గర ధాన్యం ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయడానికి కావలసిన పరిస్థితిని కూడా ప్రభుత్వం ముందుగా ఊహించి దానికి కావలసిన పెట్టుబడులు పెట్టుకుని రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసి మినిమమ్ సపోర్టు ధర ప్రతి రైతుకు వచ్చే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విధంగా మినిమమ్ ప్రైస్ ఇవ్వడానికి వారు చేసే ప్రయత్నంలో సఫలీకృతమై ఈ రాష్ట్రంలో రైతులు లాభం పొందాలని నేను ఆశిస్తున్నాను. ఇందాకు నేను చెప్పిన విషయంలో ఈ రోజు కొన్ని మార్పులు వస్తున్నాయి. చెరకు గురించి మాట్లాడుకుంటున్నాము. పంచదార ఇతర దేశాల నుంచి మనకు తక్కువ ధరకు వస్తున్నది అని అనుకుంటున్నాము. మన దగ్గరే రేటు ఎక్కువగా ఉంది కనుక మనం ఎక్స్పోర్ట్ చేయలేక పోతున్నాము. ఇతర దేశాల నుంచి పంచదార మన దేశానికి తక్కువ ధరకు ఏవిధంగా సప్లయ్ చేస్తున్నారు అన్నది మనం అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. ఇతర దేశాలలో చెరకుతోబాటు, పంచదారలతోబాటు ఇథెనాల్ కెమికల్సు తయారు చేస్తున్నారు. ఈ ఇథెనాల్ ఏదైతే పెట్రోలులో, డీజిల్లో వాడుతున్నామో దానిలో 5 నుంచి 10 శాతం లేకపోతే 15 నుంచి 20 శాతం కలిపే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇవ్వాళ చక్కెర పరిశ్రమలో ఇథెనాల్ ఉత్పత్తిని కూడా తీసుకునే అవకాశం ఉంది. ఇథెనాల్ ఉత్పత్తి ఎక్కడైతే చేసుకుంటారో దానిలొ వచ్చే లాభాలను దృష్టిలో పెట్టుకుని పంచదార అతి తక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. దానిలో లాభం వ స్తుంది. కాబట్టి మన దేశంలో ఇతనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించినట్లయితే చక్కెర ఉత్పత్తి ధర ఇతర దేశాల కంటే తక్కువ చేయవచ్చు. కనుక చక్కెర తక్కువ ధరకు ఎగుమతి చేసే అవకాశాన్ని తీసుకురావడం ద్వారా ఈ యొక్క చెరకు రైతులకు మనం లాభం చేసే విధంగా ప్రయత్నం చేయాలి.

నల్లబెల్లం విషయం గురించి ప్రస్తావించాలి. మా ప్రాంతంలో అనకాపల్లిలో నల్లబెల్లం సమస్య ఉంది. రైతులు పండించే చెరకు ద్వారా నల్లబెల్లం రావడం అన్నది రైతుల చేతులలో ఉండదు. ఆ యొక్క ప్రాంతంలో ఉన్న సాయిల్ కండిషన్స్ దృష్ట్యా ఆ ప్రాంతంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఈ చెరకు ఆడించడం వల్ల నల్ల బెల్లం వచ్చే పరిస్థితి ఉంది. ఎక్సైజు డిపార్టుమెంట్ వారు నల్లబెల్లాన్ని నాటుసారాకు తరలిస్తారన్న అనుమానంతో నల్లబెల్లం మీద ఆంక్షలు పెడుతున్నారు. దీని వల్ల చెరకు రైతులకు ఇబ్బంది కలుగుతున్నది. నల్లబెల్లం విషయంలో సరయిన నిర్ణయం తీసుకుని చెరకు రైతులను ఆదుకోవాలి.

వేరుశనగ కూడా మన రాష్ట్రంలో ప్రత్యేకించి రాయలసీమలో ప్రధానమైన పంట. వేరుశనగలో ఏదైతే రిట్రాక్షన్ పర్సెంటేజ్ కాని షెల్లింగ్ పర్సెంటేజ్ కాని ఇవ్వాళ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ 65 శాతంగా నిర్ణయించారో రైతులు దానిని 65 శాతం తగ్గిస్తే తప్ప లాభం రాదనే ఆలోచన ఉంది. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా అలాగే మన ప్రభుత్వం ఎక్కువ కృషి చేయడం ద్వారా వేరుశనగ రిట్రాక్షన్ పర్సెంటేజ్ని, షెల్లింగ్ పర్సెంటేజ్ని 65 శాతానికి తీసుకురావడం ద్వారా రైతులకు లాభం చేయాలని వారికి మద్దతు ధర ఇచ్చేలాగ కృషి చేయాలని కోరుతున్నాను.

ఇందాక ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ గిడ్డంగుల విషయం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను వదులుకోవడం లేదు. ఇవ్వాళ కేంద్రప్రభుత్వం సేకరించి మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీరే సరయిన మౌలిక సదుపాయాలు గిడ్డంగుల సదుపాయం కలుగుచేసుకోండి. మీ ప్రొక్యూర్‌మెంట్ మీరే చేసుకునే అధికారం మీకే ఇస్తాము అన్నారు. మనం అందరము కూడా అధికారాలు కావాలని అడుగుతున్నాము. ప్రొక్యూర్‌మెంట్ చేసుకునే అధికారం మీకే ఇస్తాము మీరు ప్రొక్యూర్ చేయండి మీకు కావలసిన సబ్సిడీ ఏదైతే డబ్బులు ఉన్నాయో దానిని ధన రూపంలో సహాయం చేస్తాము అన్నారు. దానిని కూడా కొన్ని రాష్ట్రాలలో సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారు. మన రాష్ట్రం ఆ విషయం కూడా ఆలోచించి అందులో కూడా ఉపయోగం జరిగేట్లు మనం ఆ విధానాన్ని కూడా తీసుకుని రైతులకు మద్దతు ధర, గిట్టుబాటు ధర ఇచ్చేలాగ కృషి చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.30

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మద్దతు ధరకు సంబంధించి కొన్ని ప్రత్యేకమైన విషయాలను మనం సభ ద్వారా పరిశీలించినప్పుడు ,ప్రభుత్వానికి తమ ద్వారా కొన్ని విషయాలను గుర్తు చేయవలసిన అవసరం వుంది. గత సీజన్‌లో వడ్లకు వున్న దయనీయమైన పరిస్థితి వల్ల ఎంత యిబ్బందిపడ్డామో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం సరియైన పద్ధతుల్లో ఆలోచించినట్లుగా కనబడడం లేదు. ఐఆర్ 64 వెరైటీకి సంబంధించి రేటు విషయంలో ట్రేడర్స్ తీసుకోవడానికి పూర్తిగా వెనుకాడుతున్నారు. వారికుండే బాధలు వారికి వున్నాయి, కాదనడం లేదు. కానీ దాన్ని ఏవిధంగా అధిగమించాలనే దానికి సంబంధించి ప్రభుత్వం ఏమి చేసిందో తెలీడం లేదు. రైతులు అల్లాడుతున్నారు. ఇప్పటికీ మద్దతు ధర పూర్తిగా చెల్లించం అని ప్రభుత్వం అనుకుంటే, అది సరికాదు. రా రైస్‌కు ఉపయోగపడే మసూరి మొదలైన సీడ్‌కు మాత్రమే ధర వచ్చింది. కనీస మద్దతు ధరకు కొద్దోగొప్పో తేడాతో దానికి ధర వచ్చింది. మిగతా వాటికి రాలేదు, అది వాస్తవం. అఖిల పక్షాలను పిలవడానికి ప్రభుత్వం ఒప్పుకుంది. పెద్ద మార్కెట్స్ స్థానంలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి, తరువాత ఆర్‌డివో, తరువాత ఒక కమిటీని వేసి , అక్కడి ప్రజాప్రతినిధులను అన్ని పార్టీల వారిని పిలవడం, తరువాతనే ఎక్కడికక్కడ మానిటర్ చేసి తగు సూచనలు తీసుకుంటామని చెప్పి ఈరోజు వరకు కార్యరూపంలోకి తీసుకురాలేదు. ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించకపోవడం వల్ల ఎన్నో యిబ్బందులు ఎదురవుతున్నాయి. ఐఆర్ 64, స్వర్ణ మసూరీ, 1001 వెరైటీ, వీటన్నింటిని పోయిన సీజన్ వరకు మంచి వెరైటీ క్రింద తీసుకోవడం వల్ల రైతులకు కొంత లాభం చేకూరింది. కామన్ వెరైటీ నాటడం వల్ల రైతులకు సుమారు రు. 60 కోట్లు నష్టం వచ్చే పరిస్థితి వుంది. మన రైతులకు యిది తెలియజేయడంలో లోపం జరిగిందా, లేదా? ఈ విషయాన్ని గురించి ఆలోచించడంలో మనం విఫలం అయినాము. ఇప్పటివరకు జిల్లాలవారీగా ప్రభుత్వం మద్దతు ధరలకు సంబంధించి ఆల్ పార్టీ మీటింగ్స్ కండక్ట్ చేసిన సందర్భంలో ఒక నోట్ యిచ్చారు. ఆ ప్రకారం కరీంనగర్‌కు 9 లక్షల టన్నుల పైచిలుకు రైస్ వస్తుందని అంచనా వుంటే 2 లక్షల 25 వేల టన్నుల పై చిలుకు వచ్చాయి. ఇప్పుడే ఆ పరిస్థితి వుంటే, యింకా ఎక్కువగా పంట వేస్తే పరిస్థితి ఏమిటి? నల్గొండ జిల్లాలో 8 లక్షల టన్నులకు గాను 90 వేల టన్నులు వచ్చింది. 90 వేల టన్నులలో కూడా ప్రభుత్వ ఏజన్సీలు తక్కువగా ఖరీదు చేస్తున్నాయంటే ఆలోచించాలి. యఫ్‌సిఐ 1577 టన్స్ కంటే తక్కువ ఖరీదు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. సివిల్ సప్లయ్స్ 2274 టన్స్ ఖరీదు చేసినట్లు లెక్క వుంది. 90 వేల టన్స్‌కుగాను సుమారు 4000 టన్స్ మాత్రమే వారు తీసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఏజన్సీలు కొనుగోలు చేయడంలో యింత వెనుకబడి వున్నాయంటే, యిక మిల్లర్లు ఎలా ముందుకు వస్తారో ఆలోచించవలసిన అవసరం వుంది. ముందుగా దీన్ని అధిగమించకుండా మిల్లర్లను కంట్రోల్ చేస్తామంటే ఎట్లా? రా రైస్‌కు సంబంధించి ప్రాసెస్‌లో మిల్లర్లకు చాలా లాభం వస్తుంది. అనేక పత్రికా ప్రకటనలు వచ్చాయి. మసూరీ బియ్యాన్ని మిర్యాలగూడాలోని ఒక మిల్లర్ దాచడం వల్ల , సర్కారుకు పెట్టిన డబ్బు వచ్చింది, మిల్లర్లు కూడా అధికంగా లాభం సంపాదించగలిగారు. రా రైస్‌ను ఖరీదు చేసే విషయంలో వెనుకాడకుండా ఆలోచించవలసిందిగా

కోరుతున్నాను. మద్దతు ధర అనగానే ప్రభుత్వానికి ఏ అభిప్రాయం వుందంటే వరి అనే అభిప్రాయం వుంది. వరికి సంబంధించిన వివరాలు యిచ్చారు,అది సరి కాదు.

పత్తి రైతుల పరిస్థితి కూడా దయనీయంగా వుంది. పోయిన సారి ఎంత రేటు వుందనేది ఆలోచిస్తే , ఎంత వుందో నాకైతే తెలియదు గాని గ్రామాల్లో క్వింటాల్‌కు రు. 2200 చొప్పున యిచ్చి ఖరీదు చేశారు. ఈసారి ధర క్వింటాల్‌కు రు. 1200 వరకే వుంది. ఏ రకంగా దీన్ని రెగ్యులరైజ్ చేసి రైతును ఆదుకుంటామనేది ఆలోచించవలసిన అవసరం వుందా, లేదా? ఆ రకంగా ఆలోచించకపోతే రైతు దయనీయ పరిస్థితిలోకి నెట్టివేయబడే పరిస్థితి వుంది. మార్కెట్ లోని ధరలన్నీ స్థిరీకరించబడే ఏర్పాటు చేస్తామని ఎగ్రికల్చరల్ పాలసీలో ఒక మాట చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా పత్రికా ముఖంగా రు. 100 కోట్లు యిస్తానని చెప్పారు. ఆయొక్క రు. 100 కోట్లు గత రెండు సంవత్సరాలుగా ఎక్కడికి చేరాయో ఎవరికీ తెలియదు. లెక్కలు కాగితాల మీదనే వున్నాయి. చెప్పినట్లు అమలు చేయకపోవడం వల్ల రైతుకు నష్టం కలుగుతోందా, లేదా? ఈ విషయాలను గురించి ప్రభుత్వం తగు విధంగా ఆలోచించవలసిన అవసరం వుంది. మరొక విషయం, గత సీజన్‌కు సంబంధించి 10 లక్షల టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేస్తామని చెప్పారు. తరువాత లెక్కలు చూస్తే 4.3 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఖరీదు చేయడం జరిగింది. సుమారుగా రు. 80 చొప్పున తక్కువ చేసుకొని రైతు అడ్డికి పావుసేరు అన్నట్లుగా అమ్ముకోవడం జరిగింది. '' బీటికి పోయిన ధాన్యం, కాటికి పోయిన మనిషి తిరిగిరాడు '' అని మా ప్రాంతంలో చెబుతూ వుంటారు. ఏ రకంగా అమ్మినా రైతు నష్టపోయిన డబ్బు, మిల్లర్ లాభపడ్డ డబ్బు రు. 800 కోట్లు వుంది. ఇది రైతులను దేవుళ్ల లాగా చూసుకునే ప్రభుత్వం . ఈ దోపిడీని అరికట్టడానికి ఏమి చేయబోతున్నారు? మే, జూన్ మాసాల నాటికి స్వర్ణ రకమో, మరొక రకమో, యింకొక రకమో ఏదో ఒక మేలురకం వేయండని అనడం వల్ల, తప్పుడు నిర్ణయాల వల్ల, ఆలశ్యంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ట్రేడర్స్‌కు లాభం, రైతులకు నష్టం జరిగింది. రైతు మోసపోవడం జరిగింది. మరలా అదే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వం ఎందుకు ఆలోచించడంలో వైఫల్యం చెందిందో అర్థం కావడం లేదు.

మొక్కజొన్నకు సంబంధించి (మెయిజ్) క్రాప్ ఎంత వచ్చిందనే దానికి సంబంధించి నిజామాబాదు మార్కెట్‌ను ఉదాహరణగా చెబుతాను. రెండు, మూడు రోజులు ఆగిపోయి, ఖరీదు చేయము అని ట్రేడర్స్ చేతులు ఎత్తేశారు. ముందుకువచ్చి యిప్పటివరకు కొన్నది12 వేల క్వింటాల్స్ మాత్రమే. నిజామాబాద్‌లో సీజన్‌లో రోజుకు 10 వేల క్వింటాల్స్ మెయిజ్ వస్తుంది. పరిస్థితులు యిలా వుంటే రైతును మీరు ఆదుకుంటున్నామని చెబుతున్నారు. మీరు రైతును ఆదుకోలేదని ఎప్పుడైనా చెప్పారా? వేరుశనగకు సంబంధించి దయనీయమైన పరిస్థితి వుంది అనంతపురం జిల్లాలో. నిన్నగాక మొన్న సబ్‌కమిటీ మంత్రులకు వివరాలు యిచ్చాము. అనంత రైతు వేరు శనగ వేసినప్పటి నుండి బాధలకు గురి అవుతూనే వున్నాడు. పంటపెంచుకుందామంటే అనావృష్టి, తవ్వి తీసుకుందామంటే అనావృష్టి, పంటను పీకి, యింట్లో వేసుకోలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి అక్కడ నెలకొని వున్నది. రైతు గురించి ఏమి ఆలోచిస్తోంది ప్రభుత్వం? రోజుకు 18 గంటలు కష్టపడే కృషీవలుడు మన ముఖ్యమంత్రి. ఈ సంవత్సరంలోనే 200 నుండి 300 మంది వరకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అనంతపురం జిల్లాకు అందులో ప్రత్యేకత వుంది. కొద్దిగొప్పో వేరుశనగ మార్కెట్‌కు వస్తే అందులో నూనె పర్సెంటేజ్ 70 శాతం వుంటేనే మార్క్‌ఫెడ్ మొదలగు సంస్థలవారు కొంటామంటున్నారు. ఎవరూ కొనరా? ప్రకృతిపరమైన అనేక రకాల యిబ్బందుల వల్ల, కీడు వల్ల, 50 నుండి 60 శాతం వరకు నూనె కంటెంట్ వుంటే సెల్లింగ్ ప్రైస్ ఎక్కువ రాదు. ఎంతో కొంత యిచ్చి కొనమని చెప్పే ఆలోచన ప్రభుత్వానికి లేదు. అనంత రైతు ఆందోళనతో వున్నాడు. ఈ విషయం ఆలోచించకపోతే మనం రైతును ఆదుకోవడంలో విఫలమైనామని అర్థం చేసుకోవచ్చు. ప్రత్యేకించి నేను ఒక విషయం మంత్రిగారికి గుర్తుచేయదలచుకున్నాను. తప్పు చేసిన మిల్లర్ల మీద చర్య తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రిగారు టివి ద్వారా ఎంతో యిదిగా మాట్లాడుతున్నారు. ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు. నేను స్వయంగా అప్పటి సివిల్ సప్లయ్స్ మినిష్టర్ గారికి దరఖాస్తు యిచ్చాను. కోదాడ ప్రాంతంలోని ఒక మిల్లర్ బియ్యంలో నూకలు కలిపిన విషయం వారి దృష్టికి

తీసుకువచ్చాము.  అతను యఫ్‌సిఐ, సివిల్ సప్లయ్స్‌ను మోసం చేస్తున్న విషయం బయటకు వచ్చింది.  అయినా ఆయన ఎప్పటిమాదిరిగానే  చేసుకుంటున్నాడు.
ము.12.40

చెప్పిన వాళ్లం మనం  ఇబ్బందుల్లో  పడ్డాం .  ప్రజలకు అసలు విషయం తెలిసింది తప్ప  చేసిన వాడు లాభంగానే ఉన్నాడు కాని అతన్ని ఏమి చేశారు?  లైసెన్స్  ఏమైన క్యాన్సిల్ అయిందా?  మళ్లీ అతను ట్రేడర్‌గా రాకుండా చేశారా?  ఈ విషయం ఆలోచించకుండా ఉండటం వల్ల నష్టం జరుగుతున్నది. మీరు దానిని ఆలోచించమని చెపుతున్నాను.

నిన్న, మొన్న మేము ఈ మద్దతు ధరల విషయంలో  అనేక ప్రాంతాలు తిరిగి చూశాం .  చూసినపుడు, మద్ధతు ధరలు రాని మాట నిజం .  దాని విషయంలో ట్రేడర్ తాను చెప్పేది తాను చెపుతున్నాడు.  సన్న ధాన్యం వరకు మద్దతు ధర వస్తున్నది కాని మిగతా రకాల ధాన్యానికి రావడం లేదు.   అందుకు ప్రయత్నిస్తున్నట్లుగా పెద్ద ఎత్తున  ప్రచారం  చేసుకుంటూ ప్రభుత్వం, మంత్రిగారు తిరుగుతున్నారు.  కాని  నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, మిర్యాలగూడ వంటి పెద్ద పెద్ద మార్కెట్లల్లో, ఆఖరికి తిరుమలగిరి  మార్కెట్‌లో కూడ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.  ఈ పరిస్థితి ఒక్క నల్గొండ జిల్లాలోనే లేదు, రాష్ట్ర వ్యాప్తంగా  ఉంది.  మేము చెప్పినట్లుగా మీరు ఏరియా కమిటీలను  వేయలేదు.   ఇక్కడి మిత్రులు చెప్పినట్లుగా,  మేము చైనాకు పోలేదు కాని వెస్ట్ బెంగాల్‌కు వెళ్లాం  వేరే కమిటీలతో .  అందులో అన్ని పార్టీలకు చెందిన మిత్రులు ఉన్నారు.   అందుకని వారేమి నన్ను డిస్‌ప్యూట్ చేయకపోవచ్చు .  అక్కడి మద్ధతు ధరల గురించి అడిగాం .  అక్కడ వరి అధికంగా పండిస్తూ ఉంటారు.   కాని తక్కువ ధర వస్తుంది.  అందుకు మీరేమి చేస్తారు అని అడిగితే వారు చెప్పిన విషయం  ఏమిటంటే,  వేరియేషన్ 100 రూపాయల వరకు వస్తుంది, దానిని ప్రభుత్వమే ఇస్తుంది అని చెప్పారు.   అది సిపిఐఎం కార్యకర్తలు కూడ చెప్పింది కాదు, అక్కడి ప్రజలే. అప్పుడు మా వెంట  పార్టీ నాయకులు కూడ లేరు.  మన మిత్రులకు కూడ తెలుసు.   కాబట్టి ఇటువంటి క్లిష్ట పరిస్థితి నుండి రైతు బయటపడటానికి , రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది . ఆ వేరియేషన్‌కు సంబంధించి డబ్బు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధపడాలి.

ప్రత్యేకించి, ఈ డబ్ల్యూ.టి.ఓ.కు సంబంధించి....నేను ఏదో  అనడం లేదు...... ఆ రిపోర్టు మోయలేని భారంగా ఉంది. 26 వేల పేజీలున్నాయి.   అంటే ఒక క్వింటాల్,75 కేజీల బరువు ఉంది.  ఈ డబ్ల్యూటిఓకు సంబంధించి అన్ని విషయాల్ని పరిశీలిస్తే, ఇది నేను అనే మాట కాదు, వాస్తవాలు , కావాలంటే  డాక్యుమెంట్స్ మీకు సప్లయ్ చేస్తాను, ఎంత బరువు ఉందో మీరు చూడండి.    ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో రైతు ఎట్లా  మోసపోతున్నాడో, ఎట్లా మునిగిపోతున్నాడో చూడండి.  నిజానికి ఈనాడు చైన  అంటేనే హడలిపోతున్నారు.    పీ ఆర్ ఇండియన్స్, పీ ఆర్ ప్రౌడ్  టు బి ఇండియన్స్ .చైనా సైకిల్ తక్కువ ధరకు వస్తుందంటున్నారు.  ఎందుకు వస్తున్నది?  అంటే వారు అంత సర్‌ప్లస్‌గా ఉత్పత్తి చేస్తున్నారు.   ఆ రకమైన సప్లయ్ చేసే  శక్తి ఉంది. వారికి మన కంటే ఒక సంవత్సరం తరువాత స్వాతంత్ర్యం వచ్చింది.  ఆ విషయం మరచిపోతున్నాం .

అధ్యక్షా, చెరుకు కు సంబంధించి రైతులు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు?   ఒకే ఒక ఉదాహరణ చెప్పదలచుకున్నాను సభ ద్వారా .   మన దేశానికి 145 లక్షల టన్నుల చక్కెర సరిపోతుంది.   కాని మన ఉత్పత్తి ఎంత వచ్చింది?   150 లక్షల టన్నుల వరకు వచ్చింది.  అంటే 5 లక్షల టన్నుల చక్కెర ఎక్సెసెస్ ఉంది.  అయితే  డబ్లూటిఓ విధానం ప్రకారం, అందులో మనం కూడ సభ్యులం కాబట్టి, 10 శాతం వరకు  దిగుమతి చేసుకోవాలి కాబట్టి,  10 లక్షల టన్నుల వరకు చక్కెర దిగుమతి అయింది. దానితో 15 లక్షల టన్నుల చక్కెర ఎక్సెసెస్ అయింది.   ఇవన్నీ ఫిగర్స్.    మన ప్రభుత్వమే ఇచ్చిన ఫిగర్స్.   అందువల్ల రెతుకు చెరుకు విషయంలో కనీస మద్దతు ధర లేకుండా పోయింది.   చెరుకు పంట వేయాలంటే వేయలేని పరిస్థితి ఉంది.  అదే విధంగా ఈ మధ్య నల్లబెల్లం తయారీని నిషేధిస్తూ ప్రభుత్వం మరొక ఆదేశం ఇచ్చింది.  నేను ఇవన్నీ చెపుతున్నవి వేరే ఉద్దేశ్యంతో కాదు.

ఇప్పుడు మనం పత్తిని బయటకు పంపిస్తున్నాం . మన పత్తికి పూర్తిగా ఎందుకు ధర తగ్గిపోయిందో తెలుసుకోవాలి. ఈ సభ నుండి ఒక మంచి మెసేజ్ ప్రజలకు పోవాలి. మన పత్తి విదేశీ మార్కెట్లోకి వెళ్లిన తరువాత, దీంట్లో పెస్టిసైడ్స్ ఎక్కువుగా వాడారు, అందువల్ల ఎలర్జీ వంటివి వచ్చే పరిస్థితి ఉంది శరీరానికి, దోషం వచ్చే పరిస్థితి ఉంది, అందుకని ఈ పత్తికి సంబంధించినటువంటి గ్రేడింగ్‌లో తప్పుడు గ్రేడింగ్ చేసి, తక్కువ రేటు వచ్చే వీలుంది, అందువల్ల తక్కువ రేటు వచ్చింది అంటున్నారు. డబ్ల్యూటిఓలో మనం మెంబరు కాబట్టి మనకు ఎక్కడ ,ఎక్కువ ధర వస్తే, అక్కడ మనం తయారు చేసిన తివాచీలు, బొమ్మలు అమ్ముకోవచ్చు. అయ్యా, మీరు బాల కార్మికులతో, జైలులోని ఖైదీలతో మానవ హక్కులు హరించుకొని చేశారు అయినా వాటి ధరలు తగ్గాలంటారా? ఈ విధానం వల్ల మనం నష్టపోతున్నది అక్షరాలా నిజం . మనకు కావలసిన వస్తువుల్ని మనం తయారుచేసుకునే కెపాసిటీ వచ్చిన తరువాత ఎందుకు మనం విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలి? డబ్ల్యూటిఓలో ఒక మాట చెప్పారు. ఏ దేశమైన సరే 12 పర్సెంట్ కంటె ఎక్కువ సబ్సిడీ ఇవ్వరాదు అని చెపితే, మన దేశం మాత్రం 3 పర్సెంట్ కంటె ఎక్కువగా సబ్సిడీలు ఇవ్వడం లేదు. వాడేమో 70,80 శాతం వరకు ఇస్తున్నాడు, మనం ఏమో మొత్తం డబ్బు ఇచ్చివేయాలి , సుసంపన్నంగా ఉండాలి అని చెపుతున్నాడు. ఇది ఎలా ఉందంటే, తల్లిదండ్రుల్ని మర్డర్ చేసిన నేరస్తుడికి కన్‌విక్షన్ ఇచ్చే ముందు సెక్షన్ 313 ప్రకారం అడుగుతారు అయ్యా, నీవు ఈ నేరానికి సంబంధించి ఏమి చెపుతావు అంటే, అయ్యా నేను తల్లిదండ్రులు లేనివాడిని నాకు రక్షణ కల్పించండి అని కోరుకుంటాడు. అట్లా ఉంది డబ్ల్యూటిఓ నిబంధనలు. ఈ ఆంధ్ర దేశంలోనూ, భారతదేశంలోనూ ఉన్న వ్యవసాయోత్పత్తులను నాశనం చేసినా ఈ పాలకులు ఏమి చేస్తున్నారు? కనీసం మీకు స్పృహ ఉందా? ఈ దేశం మీద, ఈ ప్రజల మీద, ఈ రైతాంగం మీద ఏమైన స్పృహ ఉందా? నేను కూడ ఇందులోబాధ్యుడినే. ఎందుకంటే మా పార్టీ కూడ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. మేము కూడ ఆ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నాం . కాబట్టి ఆ దుష్పరిణామాల నుండి రైతాంగాన్ని ఆదుకొనేందుకు అక్కడ మావైపు నుండి కొన్ని రాయితీలను ఇచ్చి ఆదుకొంటున్నాం . ఇప్పటికైనా చెపుతున్నాను మద్దతు ధరల విషయంలో ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించండి. అందరి ఆలోచనల్ని, అక్కడి పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకోండి. అప్పుడు మాత్రమే తగిన విదంగా కంట్రోలు చేయగల్గుతాము. మీరు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. అక్కడి అధికార ఛైర్‌కు ఉన్న నాలుగు కాళ్లలో ఒక కాలు మీది కాబట్టి యు కెన్ డిమాండ్. యునైటెడ్ ఫ్రంట్ సర్కారులో మనం చెప్పాం . అనేకసార్లు ఆంధ్ర దేశం గురించి ఎంత డబ్బు వచ్చింది నగదు రూపంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలుసు. వారే అప్పుడు కన్వీనర్. లెక్కల్ని బయట పెట్టండి . పంజాబ్ తరహాగా ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడం కోసం మీరు ముందుకు రండి. ఆ విధంగా చేయకపోతే కేంద్రప్రభుత్వాన్ని నిలదీయండి. పంజాబ్ కన్నా మనం ఏమైన తక్కువా? ఈ విషయంలో కేంద్రప్రభుత్వాన్ని నిలదీయవలసిన అవసరం ఉంది. దానిని వదలివేసి, కల్తీ పురుగు మందులు, కల్తీ విత్తనాలు మరొకటి మరొకటి అని ఒకవైపు రైతులు ఆత్మహత్యలు చేసుకొంటూ ఉంటే, నా ప్రాణం ఇస్తా, నా ప్రాణం ఇస్తా అంటున్న ముఖ్యమంత్రి, మహాప్రభో , వారి ప్రాణాలు కాపాడండి, వారికి మద్దతు ఇవ్వండి. వారికి వేరియేషన్ డబ్బులు ఇవ్వండి కాని, మీ ప్రాణం వద్దు. ప్రతిసారి వెస్ట్ బెంగాల్ గురించి ముఖ్యమంత్రిగారు చెపుతూ ఉంటారు కదా, వాళ్ల లాగా డబ్బులు ఇవ్వండి. మీరు కేవలం ట్రేడర్స్ మీద గుడ్లురిమితేనో, సెక్రటరీని సస్పెండ్ చేస్తేనో అది సరిపోదు. మద్దతు ధరల విషయంలో ప్రభుత్వం ఇప్పటి వరకు పెద్ద మార్కెట్స్‌ల్లో పూర్తిగా ఫేయిల్ అయింది. ట్రేడర్స్‌కు అనుకూలంగా ఏదయితే విధానం ఉందో, దానిని మార్చడం కోసం తగిన విధంగా చర్యలు తీసుకోండి ఇప్పటికైనా సరే ప్రభుత్వానికి భారం అయినప్పటికీ, వాళ్లకు విద్యుత్‌ను ఫ్రీగా ఇవ్వండి తప్పేమిటి? మీరు, నేను కూడ రైతు కుటుంబాల నుండి వచ్చిన వాళ్లమే. దాదాపు 5 వేల కోట్ల రూపాయాల పై చిలుకు పెద్దలందరికీ సబ్సిడీలు ఇచ్చాం . ఏ రైతుకు ఇస్తే తప్పా? నేనేమి విమర్శించడం లేదు. విషయం గురించి ఆలోచించండి. వెన్నెముక, అన్నదాత అయిన రైతులకు కనీస మద్దతు ధరలు ఇచ్చి, కాపాడవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మ.12.50

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చే సందర్భం వచ్చిందంటే ఈ రాష్ట్రంలో మనకు టిపికల్‌గా కనిపించే పిక్చర్ ఏమిటంటే, ముఖ్యమంత్రి గారి ఢిల్లీ ప్రయాణాల జోరు పెరుగుతుంది. ప్రధానమంత్రితో ఇంటర్వ్యూలు, టీవీలలో పేపర్లలో ఫ్రంట్ పేజీలలో ఫోటోలతో సహా వచ్చేస్తాయి. అక్కడ వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి చర్చలు జరిపినట్లు, మద్దతు ధర దొరకబోతున్నట్లు ప్రకటనలు వస్తాయి. ఇక్కడ మార్కెట్ యార్డులలో సివిల్ సప్లయిస్, వ్యవసాయం తదితర శాఖల వారి పర్యటనల జోరు పెరుగుతుంది . రైతులకు మాత్రం మద్దతు ధర రాదు. ఇది గత అనేక సంవత్సరాలుగా కంటిన్యూగా జరుగుతున్న ప్రక్రియ. ధరలు లభిస్తాయి అనే ఆశ కలిగించడమే తప్ప ప్రాక్టికల్‌గా అనగా మార్కెట్ యార్డులలో రావు. గిట్టుబాటు ధర సంగతి దేవుడెరుగు. ప్రభుత్వం ప్రకటించిన మినిమం సపోర్టు ప్రైస్ ఏ రకమైన ప్రొడ్యూస్‌కు రైతులకు లభించడం లేదు. రైతులకు మద్దతు ధర లభింపజేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా విఫలం అయింది . దీనికి శాసనసభ్యులు, మేధావులు, ఐఎఎస్ అధికార్ల విశ్లేషణలు అక్కర లేదు. ఈ రోజు రాష్ట్రంలో ఏ జిల్లాలో మారుమూల పల్లెలకు పోయి అడిగినా రైతులు కుండ బద్దలు కొట్టినట్లు చెబుతారు. రైతాంగం కళ్లనీళ్ల పర్యంతం అవుతుంది. శాసనసభలో సాంకేతికపరమైన రిపోర్టులు ఇచ్చి తప్పించుకోవచ్చు గాని ప్రజా క్షేత్రంలో ఉన్న అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను. ఈ మధ్య నేను అనేక పర్యటనలకు పోతే, సూర్యాపేట, మెదక్ ప్రాంతాలలో నెలల తరబడి ధాన్యం కొనే దిక్కు లేక, కళ్లాలలోనే అవి మురిగిపోయే పరిస్థితి వుంది . అధ్వాన్నం అయ్యే పరిస్థితి ఉంది.

పెద్దలు రాజశేఖరరెడ్డి గారు, నరసింహయ్య గారు లెక్కలు చెప్పారు. ఎన్ని కొంటున్నారు, ఎంత ప్రొడ్యూస్, ఎంత పర్సంటేజీ అనేవి. నేను స్పెసిఫిక్‌గా మంత్రి గారిని సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. ప్రభుత్వం మాటలే గాని, చేతలలో చేసేది తక్కువ. దీనికి ఒక నిదర్శనం ఏమిటంటే, మార్కెట్ ఇంటర్వెన్షన్ చేస్తామన్నారు. రూ. 100 కోట్ల నిధులు సమకూరుస్తామని అవసరమైతే ఇంకా ఎక్కువ ఖర్చు చేస్తామని అన్నారు. ఇంతకు ముందు నర్సింహయ్య గారు చెప్పినట్లు ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధం అన్నారు తప్ప వాస్తవంలో అది లేదు. మంత్రి గారు సమాధానంలో చెప్పాలి . మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.100 కోట్లు సమకూర్చిందా? సమకూరిస్తే ఫైనాన్సులో ఏ ఆర్డరు ద్వారా సమకూర్చారు? లేకపోతే దానికి కారణాలు ఏమిటి? మంత్రి గారు సూటిగా చెప్పాలి. తిప్పి తిప్పి చెప్పకూడదు. స్ట్రెయిట్‌గా చెప్పాలి. దీనితో ప్రభుత్వ నిజాయితీ ఏమిటో, రైతాంగం యెడల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ, ఆదరణ తెలి సిపోతుంది.

పెద్దలు రాజశేఖరరెడ్డి గారు చెప్పారు, రాష్ట్రానికి, రాష్ట్రానికి కంపేర్ చేసి. ఈ రాష్ట్రంలో చాలా విచిత్రమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. మినిమం సపోర్టు ప్రైస్‌కి పెట్టుబడులు, ఖర్చులు ఆధారం చేసుకుని నిర్ణయిస్తారు. ఈ రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో చేస్తున్న వ్యవసాయం చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. అక్కడ ఆంధ్ర ప్రాంతంలో ఇరిగేషను సోర్సెస్ కొరకు ప్రభుత్వమే వేల కోట్లు ఖర్చు చేసి ఇన్‌వెస్టు చేసి, రైతాంగానికి నీరు అందిస్తుంది. ఇక్కడ సుమారు 18 లేక 19 లక్షల పంపు సెట్సు 100 శాతం ఫార్మర్ ఇన్‌వెస్టెడ్ పంప్‌సెట్స్. ఇక్కడ బోరులు తవ్వాలన్నా, బావులు తవాలన్నా, పంపుసెట్లు పెట్టుకోవాలన్నా, వాటి మెయింటెనెన్సు చేయాలన్నా అన్నీ రైతే భరించాలి. అక్కడ సోర్సు గవర్నమెంటు క్రియేట్ చేస్తుంది. అక్కడ నీటి తీరువా ఇక్కడి కరెంటు బిల్లులో 4వ వంతు కాదు. కాని దురదృష్టవశాత్తు పంట లన్నింటికీ రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని, మినిమం సపోర్టు ప్రైస్ డిక్లేర్ చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయం. రాష్ట్రంలో ఉన్న 10 జిల్లాలు కలిగిన తెలంగాణా ప్రాంతం నిరంతరంగా ఈ అన్యాయానికి గురవుతోంది. మంత్రి శోభనాద్రీశ్వరరావు గారు వ్యవసాయంలో ఎక్స్‌పర్టు అన్నది వాస్తవం. ఈ వాస్తవాన్ని వారు కూడా అంగీకరిస్తారని అనుకుంటాను. తెలంగాణా ప్రాంతంలో పెట్టుబడులు ఎక్కువ, దిగుబడులు తక్కువ. కాటన్, మెయిజ్, ప్యాడీ వంటి ఏ పంట వేసినా ఆంధ్ర ప్రాంతం కంటే తెలంగాణా ప్రాంతంలో దిగుబడులు తక్కువ వస్తాయి. ఇది అందరకూ తెలిసిన విషయమే. ఏ అగ్రికల్చర్ అధికారిని అడిగినా చెబుతారు. ఈ

ప్రాంతానికి, ఆ ప్రాంతానికి ఒకే రకమైన మినిమం సపోర్టు ప్రైస్ పెట్టడం, అది ఇక్కడా ఎక్కడా రావడం లేదనుకోండి, ఈ రకమైన పరిస్థితులను అరికట్టడానికి తెలంగాణా ప్రాంతానికి సపరేట్‌గా మినిమం సపోర్టు ప్రైస్ ఫిక్సు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని, వాస్తవాలు ఆధారంగా రావాలని డిమాండు చేస్తున్నాను. కనీసం ప్రతిపక్షనాయకులు డిమాండు చేసినట్లు, ఒక వేళ మినిమం సపోర్టు ప్రైస్ తెలంగాణాకు సెపరేట్‌గా పెట్టలేని పరిస్థితి ఉంటే, కరెంటు బిల్లులను మాఫీ చేసుకోవాలి. ప్రభుత్వం తన నిజాయితీని చాటుకోవాలని డిమాండు చేస్తున్నాను. తెలంగాణాకు ఈ విధంగా ఎక్కువ వివక్ష జరుగుతోంది. లేటెస్టుగా జరుగుతున్నదిది. షుగర్ ప్రొడ్యూస్, షుగర్ కేన్ ధరలు మంత్రి గారు తమ జవాబులో చెప్పారు. మినిమం సపోర్టు ప్రైస్ కన్నా కొన్ని చోట్ల ఎక్కువ దొరుకుతోందని సంతోషం వారు వ్యక్తం చేశారు. ఒక పక్క రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వందల సంఖ్యలో చేసుకుంటున్నారు. దానికి కారణాలు మంత్రి గారు చెప్పాలి. వాటిని నిరోధించడానికి మార్గాలు ప్రభుత్వం చేపట్టాలి. షుగర్‌కేన్ ప్రైస్ గత 3 – 4 సంవత్సరాలుగా టన్ను ఒక్కింటికి రూ.836. ఈ రోజు అన్ని ప్రాంతాలలో మెదక్, మెట్‌పల్లి, జహీరాబాద్, షక్కర్‌నగర్‌లలో సుమారుగా రూ.46 నుంచి రూ.75 వరకూ గత 3 సంవత్సరాల నుంచి షుగర్‌కేన్‌కు తక్కువ ధర ప్రకటించారు ఎన్ఎస్ఎఫ్ వారు. మాకు అసూయ లేదు. తెలంగాణాలో 4 ఫ్యాక్టరీలలో ఎన్ఎస్ఎఫ్ వారు డిక్లేరు చేసిన ధర తక్కువగా ఉంటుంది. బొబ్బిలిలో రూ.814 గత సంవత్సరం ఉంటే, దానికి ప్లస్ రూ.19 చేసి రూ.833. ఇక్కడ అది మైనస్ రూ.50 ఉంటుంది. ఇదీ తెలంగాణాకు జరిగే వివక్ష. ఈ రకమైన వివక్షలు అనేక పరిస్థితులలో జరుగుతున్నాయి. ఇన్ని ప్రయాసలతో పెట్టుబడులు పెట్టి, కళ్లనీళ్ల పర్యంతమై వ్యవసాయం చేస్తున్నారు. ఇంకో దిక్కు లేదు. ఉదాహరణకు, నిజామాబాదు జిల్లాలోఒక్క ఇండస్ట్రీ కూడా లేదు. Neither in the Govt.sector, nor in the private sector. ఇక్కడ ఉంటే ఏవో చిన్న చిన్న రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు తప్ప. ఒక్క పరిశ్రమ లేదు వ్యవసాయం తప్ప. నిజామాబాదులో వ్యవసాయమే గత్యంతరం, మరో బ్రతుకు లేదు. ఆ విధంగా ప్రత్యామ్నాయ మార్గం లేని వ్యవసాయం చేస్తూ, కన్నీరు మున్నీరు అవుతూ అన్యాయానికి గురవుతున్నారు.

పెద్దలు ఇందాకా చెప్పారు. ఈ రోజు పంటలు చేతులకు రాలేదు. ట్రాన్స్‌కో విపరీతంగా దాడులు చేస్తూ రెండు రకాల వేదనలకు గురిచేస్తున్నారు. ఇంట్లో ఉన్న వస్తువులను తీసుకువెళ్లి ఊరికే ట్రాన్స్‌ఫార్మర్లను బంద్ చేయడం. కరెంటు పంపుసెట్టును తీసుకుపోవడం. ఈ విధంగా పండబోయే పంటలను పండకుండా చేస్తున్నారు. వరంగల్, నల్గొండ లలో విపరీతంగా దాడులు జరుగుతున్నాయని, నిన్న, మొన్న అనేక ఫోను కాల్సు, టెలిగ్రామ్సు వస్తున్నాయి. అదే విధంగా అక్రమ కనెక్షన్సును క్రమబద్ధీకరించడానికి డబ్బులు కట్టించుకున్నారు. గత 3 – 4 సంవత్సరాలుగా పెండింగు ఉన్న కనెక్షన్లకు లైను కాస్టును కూడా రైతులనే భరించమంటున్నారు ప్రభుత్వం. ఇది వివక్షత కాకపోతే మరేమిటి? ఆంధ్రలో వేలు, కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు కడుతున్నారు. అప్పులకు అందరూ సమానంగా భాగస్వాములం. తెలంగాణాలో మాత్రం ఇంతకు ముందు పద్ధతి కాకుండా లైను కాస్టు కూడా రైతు కట్టుకోవాలి. దళితులు, ఎస్‌టిలకు కూడా మినహాయింపు లేదు. అటువంటి సన్న, చిన్నకారు రైతులకు ఈ లైను కాస్టును భరించే శక్తి ఉందా? ఈ రకమైన వివక్ష కొనసాగుతోంది.

రైతాంగానికి కనీస మద్దతు ధర లభించడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. హరిబాబు గారు చెప్పారు. ఊరికే గోల జరుగుతోంది తప్ప డబ్ల్యుటిఓ నీడలు మన దేశం మీద పూర్తిగా పడలేదు, ఊరికే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రభావం పడితే మరి ఇంకా దారుణంగా ఉంటుంది. డబ్ల్యుటిఓ నీలినీడలు ప్రసరించకముందే అంతర్జాతీయ విపణి ప్రభావం చూపకముందే మన దేశంలో ఈ పరిస్థితులు వస్తే, రేపు పరిస్థితులు ఇంకెంత భయంకరంగా ఉండబోతున్నాయో ఊహించడానికే భయంగా ఉంది.

మ . 1 .00

ఇటువంటి పరిస్థితులలో ఈనాడు ముఖ్యమంత్రిగారికి కార్పొరేట్ కంపెనీలంటే చాలాప్రేమ . వారు వాటికి అనేక రాయితీలు ప్రకటిస్తూ ఉంటారు . ఒక విషయం ప్రభుత్వం దారుణ ంగా విస్మరిస్తున్నది . రాష్ట్రం ఒకప్పుడు దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందిన రాష్ట్రం . The economy of Andhra Pradesh is broadly based on agronomy. It is nothing but agronomy.

75 శాతం ప్రజలు ఈ రాష్ట్రంలో వ్యవసాయాధారగా, వ్యవసాయ కూలీలుగా, భూ ఆధారంగా, జీవించే రైతాంగం, రైతుకూలి వ్యవస్థ రాష్ట్రంలో నెలకొని ఉంది . ఆ వ్యవసవ్థ ఛిన్నాభిన్నం అవుతోంది . వారు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టనట్లు ప్రవర్తించి, కార్పొరేట్ కంపెనీలకు విపరీతంగా వందల వేల కోట్ల రూపాయల రాయితీలు ఇవ్వడం, ఇండియా సిమెంట్ కంపెనీకి 200 కోట్ల రూపాయల రాయితీలు ఇవ్వడం జరిగింది . ఏమి ? తెలంగాణా రైతాంగం రాయితీలు నోచుకోలేదా ? దీనికి ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుంది . రైతాంగం సమస్యలు విస్మరిస్తారా ? ఒక సామెత ఉంది . రైతు ఏడ్చిన రాజ్యం నిలబడలేదు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం నిలబడదు . రైతులను కన్నీరు మున్నీరుగా విలపింపజేయడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదు . వాస్తవాలు గుర్తించి రైతు లోకాన్ని ఆదుకోడానికి సరైన పద్ధతిలో ముందుకు రావాలనీ, ట్రాన్స్‌కో దాడులు, రైతులను హెరాస్ చేసే విధానం వెంటనే ఎత్తి చేయాలని తెలంగాణా రైతులకు గిట్టుబాటు ధర లభించపోయినా, కనీసం మినిమం సపోర్ట్ ప్రైస్ ఇప్పించాలనీ , ఉచితంగా కరంటు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ, నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ డి నరేంద్ర కుమార్ (పొన్నూరు) ః అధ్యక్షా, విమర్శించడమే వారి ధ్యేయం . మంచి చూడడమే మాకు తెలిసింది . ఎవరి విధానాలు వారివి . మేము కూడా వాస్తవాలు చెబుతాము . వాస్తవాలు, అవాస్తవాలు ఎక్కడ జరిగాయో కూడా చెబుతాము . మీరు కూడా వినవచ్చు . చూడవచ్చు . ఎవరికీ అభ్యంతరం లేదు . అందరం కలిసి చేసుకునే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను .

అధ్యక్షా, ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో 70 శాతం పైబడిన జనాభా వ్యవసాయరంగం పైన ఆధారపడిన విషయం మన అందరకీ తెలిసిందే . ఈ రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ వ్యవసాయరంగం బాగుంటేనే వాణిజ్యరంగం గానీ, పారిశ్రామిక రంగం గానీ ముందుకు వెళతాయని అందరికీ తెలిసిన సత్యాన్ని మరొకసారి గుర్తుచేస్తున్నాను . అటువంటి వ్యవసాయ రంగం రైతాంగం ఆర్థికంగా ముందుకు వెళ్లగలిగితేనే దేశం గాని, రాష్ట్రంగానీ సమాజం గానీ కళకళలాడుతూ ఉంటుంది . ఇందులో ఎటువంటి సందేహం లేదు . మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయింది ఇన్ని సంవత్సరాలలో రైతు ఏమేరకు ఆర్థికంగా ముందుకు వెళ్లగలిగారని ఒకసారి మనందరం ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నాను . ఇందాక పెద్దలు నర్సింహయ్యగారు చెప్పారు . మనకంటే ఒక సంవత్సరం వెనుక స్వతంత్రం పొందిన చైనా లాంటి దేశాలు ముందుకు వెళుతుంటే, మన భారతదేశ రైతాంగం ఎందుకు వెనుకబడి పోతున్నారో మనమందరం ఆలోచించాలి అన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను . ఏ రైతుకైనా, రైతు ఈనాడు మారిన పరిస్థితులు, ఆర్థిక పరిస్థితి, ఆర్థిక విధానాలు కానీ మారుతున్న పరిస్థితులలో ఈ ప్రభుత్వం రెండు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది . రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడమే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం . దానితోపాటు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం కూడా ప్రభుత్వ ధ్యేయమని తెలియజేస్తున్నాను . ప్రభుత్వం యొక్క కృషిని గుర్తించుకోవలసిన అవసరం ఉంది . ఎందుకంటే ఇన్ని సంవత్సరాల చరిత్రలో ఎవరూ కూడా ఈనాడు మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించే ప్రయత్నం చేయలేదని ఒకసారి గుర్తు చేస్తున్నాను . ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ రకాలైన కార్యక్రమాలు వ్యవసాయ శాఖద్వారా తీసుకుని రైతు క్షేత్ర ప్రదర్శన శాలలు, రైతు సదస్సులు వ్యవసాయ రంగంలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని '' ల్యాబ్ టు ల్యాండ్ '' అనే పాలసీతో యూనివర్సిటీలు , కొన్నిగ్రామాలను ఎడాప్ట్ చేసుకునేవిధంగా చూచి రైతు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడానికి ఉన్న అవకాశాలను అక్కడ ఉన్న క్షేత్ర పాఠశాలల్లో రైతులకు చూపిస్తున్నారు .

మేము కూడా ఈ మధ్యకాలంలో మా సోదర శాసనసభ్యుడు అనంతవర్మ రాజుగారి కాన్సిట్యుయెన్సీలోని అప్పికట్ల గ్రామంలోని రైతు క్షేత్ర పాఠశాలకు వెళ్లడం జరిగింది . సదస్సులో, రైతు క్లబ్ విషయంలో గానీ రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించిన రైతులు చాలా సంతోషంగా చెప్పారు . రైతు క్షేత్ర పాఠశాలల వలన ఖర్చు దాదాపు రు 800 నుండి రు 1200 వరకు తగ్గించుకోగాలిగామని రైతుల ముందుకు వచ్చి చెప్పిన పరిస్థితి ఉందని సభాముఖంగా తెలియజేస్తున్నాను .

మనమంతా ఆలోచించవలసిన విషయం ఇంకొకటి కూడా ఉంది . గతంలో రాష్ట్ర చరిత్రలో వాణజ్య పంటలైన పత్తి, మిర్చి గిట్టుబాటు ధరల కోసం పోరాటం చేసిన పరిస్థితి ఉంది కాని మొట్టమొదటి సారిగా గత సంవత్సరం మాగాణి పంట వరి గిట్టుబాటు ధర కోసం ఆందోళన చెందవలసిన పరిస్థితి వచ్చింది . దానికి కారణం ఆలోచించాల్సిన అవసరం ఉంది . వరి పంట గురించి గతంలో ఏనాడు, ఏ రైతు కూడా ఇటువంటి సంక్షోభాన్ని ఎదుర్కోలేదు . వరి పండించే రైతు కోస్తా కావచ్చు, తెలంగాణా కావచ్చు, రాయలసీమ కావచ్చు . రైతుకు ప్రాంతాలు లేవు . రాయలసీమలో వున్నా, తెలంగాణాలో వున్నా, కోస్తాలో వున్నా రైతు రెతే. రైతుకు ప్రాంతాలతో సంబంధం లేదు . ఏ రైతు కూడా వారు పండించే పంటకు గిట్టుబాటు లేని పరిస్థితి గత సంవత్సరం నుండి చూస్తున్నాము . ప్రతిదానికి కారణం ప్రభుత్వ వైఫల్యమే అని వేలెత్తి చూపడం ప్రతిపక్ష నాయకులకు గాని, ప్రతిపక్ష పార్టీలకు గాని సమంజసం కాదు . ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . వరి పంట గురించి గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రిగారి కృషి వలన ఎప్పుడూ చేయనంత లెవీ సేకరణ జరిగింది . 70 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రప్రభుత్వం సేకరించింది . గతంలో ఎప్పుడూ కూడా రైతులు ఎఫ్ సి ఐ మీద ఆధారపడిన పరిస్థితులు ఈ రాష్ట్రంలో లేవు . సోదరులు హరిబాబు గారు మాట్లాడుతూ చెప్పారు, చిన్న ప్పుడు ప్రభుత్వం లెవీ కోసం వస్తే రైతులు పురుల్లో ధాన్యం దాచుకుని పంట పండలేదని తప్పుకునే పరిస్థితి ఉండేది . ఈరోజు అలా కాదు . రైతు పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోడానికి ఇప్పుడున్న మార్గం ఎఫ్ సి ఐ గానీ , సివిల్ సప్లయిస్ గాని కొంటేనే తప్ప రైతు తన ఉత్పత్తులను అమ్ముకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందని తెలియజేస్తున్నాను .

మ.1.10

అలాగే గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎగుమతులు చేస్తోందని చెప్పారు. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ కాని, ప్రపంచ వ్యాప్త మార్కెట్ పరిస్థితులు కాని మనం గుర్తుంచుకోవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. ఇక్కడ మనం ఒకసారి ఆలోచిస్తే, ఈ దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను 1992వ సంవత్సరంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికాంలో వుండగా, శ్రీ పి.వి.నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా వుండగా, మన్మోహన్ సింగ్ గారి హయాం నుండి ప్రారంభమయ్యాయనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. దీనిని గౌరవ కాంగ్రెస్ నాయకులు మరచిపోకూడదు.

అలాగే వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనూ, దేశంలోనూ దిగుమతులు ఈ నాలుగైదు సంవత్సరాలలో బి.జె.పి.ని సపోర్ట్ చేసే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వుండగా జరిగాయి, గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పారు. ఈ దేశంలో వ్యయసాయోత్పత్తుల దిగుమతులు గతంలో కూడా వున్నాయి. అవి ఈనాడే కొత్తగా జరగడం లేదని వారు గుర్తు పెట్టుకోవాలి. ఈ రాష్ట్రంలో ఒక చరిత్ర వుంది. 1995వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని వారు చెప్పారు. 1995వ సంవత్సరంలో వాణిజ్య పంటలైన ప్రత్తికి గిట్టుబాటు ధర లేదని ప్రత్తి రైతులు ఈ రాష్ట్రంలో ఆందోళన చేసారు. ఆనాడు ప్రధాన మంత్రిగా వున్న పి.వి.నరసింహారావు గారిని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఎస్.టి.సి. 50,000 క్వింటాళ్ల పత్తిని ఎగుమతి చేయడానికి పర్మిషన్ ఇవ్వమంటే కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది.

కాని ఈనాడు వున్న ప్రభుత్వం వీలైనంతవరకు రైతుల సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం. వారి సంక్షేమం కోసం రకరకాలైన పథకాలను ప్రభుత్వం చేపడుతోంది. ఈ దేశ చరిత్రలో ఎన్నడూ ఏ రైతులూ చూపని విధంగా మన రాష్ట్ర పొగాకు

రైతులు ఉద్యమ స్ఫూర్తిని చూపించారు. పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేదని, క్రాప్ హాలిడే కావాలని సోదర శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు అందరూ పోరాటం చేస్తే, గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో రాష్ట్రంలో క్రాప్ హాలిడేని ఇచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కింది. తద్వారా పొగాకు పండించే రైతులందరూ ఇతర పంటలకు వెళ్లడంవల్ల శనగ, మినుము వంటి పంటలు వేయడంవల్ల ఆర్థికంగా వారికి కొంత లాభం చేకూరిన వాస్తవాన్ని మరచిపోకూడదు.

ఈనాడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ క్రింద ప్రభుత్వం రు.100.00 కోట్లు ఇస్తామని ప్రకటించింది. ధరలు ఎప్పుడైనా పడిపోయినపుడు ప్రభుత్వం కల్పించుకోవలసిన అవసరం ఎంతైనా వుందని ఈనాడు మనమందరమూ మాట్లాడుతున్నాము. వరి, ప్రత్తి, వేరు శనగ, మిరప, మొక్కజొన్న, ఇలా ఏ పంటైనా కావచ్చు, వాటికి గిట్టుబాటు ధర లేదని మనం మాట్లాడుతున్నాము. ప్రభుత్వం అటువంటి సందర్భాలలో రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతోనే గతంలో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కాని, నాఫెడ్ ద్వారా కాని, మార్కెట్‌లోకి ప్రవేశించి రాష్ట్రంలో వున్న మిర్చి, ప్రత్తి ఉత్పత్తులను కొన్న సందర్భాలు వున్నాయి.

మొక్కజొన్న గురించి ప్రతిపక్ష నాయకులు చెప్పారు. దాని మినిమమ్ సపోర్ట్ ప్రైస్ రు.445/- గా డిక్లేర్ చేస్తే, గత సంవత్సరం దానిని రు.300 నుంచి రు.350 లకు కూడా కొనని పరిస్థితి వుంది. మా నియోజక వర్గంలోనే మార్క్‌ఫెడ్ ద్వారా ఒక సెంటర్ ఓపెన్ చేయగా, ఎప్పుడైతే ప్రభుత్వం కొనడానికి ముందుకు వచ్చిందో, క్రమేణా మార్కెట్ రేటు కూడా రు.500/- వరకు వచ్చింది. దాని వల్ల ఆ ప్రాంత రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడింది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ప్రభుత్వ విధానంగా వుండకపోతే రైతులకు నష్టం జరిగేది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ప్రోగ్రామ్ క్రింద అవసరమైన ప్రతి చోటా ప్రభుత్వం ముందుకు వచ్చి కొన్న సందర్భాలు వున్నాయి.

అధ్యక్షా, ఈనాడు మనం ఒకసారి వరి గురించి ఆలోచిస్తే, ఈ సంవత్సరం దాదాపు 70 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించడం జరిగింది. గత సంవత్సరం పరిస్థితులు చూసుకుంటే, ఎఫ్.సి.ఐ. ద్వారా లెవీ చేస్తే తప్ప గత్యంతరం లేని పరిస్థితులు వున్నాయి. ఇక్కడ ఒకటి ఆలోచించాలి. వరి పండించే రైతులు ఎప్పుడూ తాను పండించిన ధాన్యం క్వాలిటీ గురించి కాని, కనీస మద్దతు ధర గురించి కాని ఆలోచించే పరిస్థితి లేదు. కాని ఈనాడు ఆలోచించవలసిన అవసరం ఎంతో వుంది. ఇందాక సోదరులు హరిబాబు గారు చెప్పారు, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పారు, ఒక కె.జి. బియ్యాన్ని అమ్ముకోలేకపోయారని. రైతులందరూ, తమ దగ్గర వున్న ధాన్యాన్ని ఫైన్ వెరైటీ కాని, కామన్ వెరైటీ కాని, అది ఏదైనా, ఎంత ధర వస్తే, అంతకే అమ్ముకున్న పరిస్థితులను చూసాము. రైతు ఎప్పుడైతే తన దగ్గర వున్న ధాన్యాన్ని అమ్ముకున్నాడో, దాదాపు రు.500 నుంచి రు.600/- వరకు ధరలు పెరిగాయి.

ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించింది. గౌరవ ముఖ్యమంత్రిగారు సమీక్షా సమావేశాలలో కాని, మాతో ఇంటరాక్షన్ జరిపినపుడు కాని, వారు అడిగారు. మనం ఎంతో కృషి చేసినా కూడా మనం రైతులకు సరియైన ధరను ఇవ్వలేకపోయాము, ఈ సంవత్సరం ఏదో ఒక విధంగా గిట్టుబాటు ధరను ఇవ్వాలని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని చెప్పారు. మేము ఇచ్చామని చెప్పడం లేదు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని కృషి జరుపుతోంది. ఆ కృషిని గుర్తించే పరిస్థితులలో ప్రతిపక్ష పార్టీలు లేకపోవడం బాధాకరం. మా ప్రాంతంలో గత సంవత్సరపు అనుభవాన్ని చూస్తే, తడిసిన ధాన్యం వున్నా సరే ఏదో ఒక విధంగా కొనిపించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, వారి సహాయంతో మనం అధిక లెవీని కూడా చేసాము. అటువంటి పరిస్థితులలో గత సంవత్సరం యొక్క అనుభవాలను దృష్టిలో పెట్టుకుని లెవీ విధానంలో కొన్ని మార్పులు చేసి, ఈ సంవత్సరం దాదాపు 80 నుంచి 85 లక్షలు లెవీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని మిల్లర్స్‌కు గతంలో టార్గెట్స్ ఇచ్చేవారు. ఈనాడు ఆ

విధంగా కాకుండా ఆ ప్రాంతంలో మిల్లర్లు సేకరించే ధాన్యాన్ని బట్టి లెవీ ఇవ్వాలనే ఒక విధానాన్ని పెట్టుకొని, మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ పర్యవేక్షించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

ప్రతిపక్ష నాయకులు ఇందాక చెప్పారు, దాహమేస్తూ వుంటే అప్పుడు బావిని త్రవ్వుతున్నారని అన్నారు. ఇక్కడ ఒకటి గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. రైతుకు తన ఉత్పత్తులకు సరియైన ధర లేనపుడు తన ధాన్యాన్ని అమ్ముకొనేందుకు సరియైన పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ఈనాడు రైతు బంధు పథకాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడం మొదటి విషయం. రెండోది, తన ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు కావలసిన గొడౌన్స్ సౌకర్యం కల్పించడం. తాము పండించిన పంటలను అయిన కాడికి అమ్ముకునే పరిస్థితి లేకుండా చేస్తే ప్రతిపక్షాల వారు ఆ విధంగా మాట్లాడడం చాలా బాధాకరం.

మౌలిక సదుపాయాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పై వుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తోంది. గ్రామాలలో రైతు క్లబ్‌లలో మెంబర్లుగా వున్న ప్రోగ్రెసివ్ రైతులు మిల్లర్లతో సంబంధం లేకుండా డైరక్ట్‌గా ఎఫ్.సి.ఐ.కు అధిక ధరకు లెవీ ఇచ్చే విధంగా మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. అలాగే ఎక్కడికక్కడ గిట్టుబాటు ధరల మీద అఖిల పక్ష సమావేశాలు కాని, కమిటీలు కాని వేయడం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నది. అలాగే ఎక్కడైతే రైతుకు గిట్టుబాటు ధర అవసరమో దానిని ఏర్పాటు చేయడానికి పర్చేజ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేసారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో కొన్ని కొన్ని సాంప్రదాయాలు వుంటాయి. తెలంగాణా ప్రాంతంలో రైతు ఏ పంట పండించినా మార్కెట్ యార్డ్‌కు తీసుకొచ్చే సాంప్రదాయం వుంది.
మ.1.20

కానీ కోస్తా ఏరియాకి వస్తే, రైతు పండించిన పంటలు కోస్తా ఏరియాలో ఎవరూ ఏ మార్కెట్‌యార్డ్‌కు తీసుకురారు. కాబట్టి ఇటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాలను అమలుచేయాలని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు ఒకసారి మన రాష్ట్రంలో, బయట ఈమార్కెట్ పరిస్థితులు చూసుకుంటే తెలుస్తుంది. తమిళనాడు, కర్ణాటక పరిసర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి అయ్యేది. ఈనాడు చుట్టుప్రక్కల రాష్ట్రాలు వారే స్వయంసమృద్ధిగా సాధించడంతో మన రాష్ట్రం నుండి వెళ్లే పరిస్థితి లేదు. ఎగుమతుల గురించి చెబుతాను. 1994-1995లో చూసినట్లయితే దాదాపు 3.6 లక్షల మెట్రిక్ టన్నులు ఎగుమతి జరిగింది. 1996-97లో 2.47 లక్షల మెట్రిక్ టన్నులు, 1997-98లో10.43 లక్షల మెట్రిక్ టన్నులు, 1998-99లో 4.49 లక్షల మెట్రిక్ టన్నులు ఎగుమతి చేశాము. 2000-2001లో ఇప్పటివరకూ చూసినట్లయితే ఒక్క క్వింటాల్ కూడా ఎగుమతి చేయలేదనే వాస్తవాన్ని మనందరం గుర్తు పెట్టుకోవాలని చెబుతున్నాను.

ప్రపంచమార్కెట్‌లో ఉన్న బియ్యం ధరలకన్నా ఎక్కువగా ఉండడంవల్ల వియత్నాం, బర్మా మనకన్నా తక్కువగా ఇస్తున్నారు. ఎఫ్‌సిఐ, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా టెండర్స్ పిలిచినా, ధరలు తగ్గించినా, మన ఎఫ్‌సిఐ బియ్యం కొని ఎగుమతి చేసే పరిస్థితిలో మనం లేము. వాస్తవాలు గుర్తించాలి. సభలో ఏ శాసన సభ్యుడయినా, అత్యధిక మంది ప్రతి ఒక్కరూ రైతు కుటుంబం నుండి వచ్చామని వేదిక మీద చెబుతూ ఉంటాము. కేవలం విమర్శలు కాకుండా, ఏ విధంగా రైతును ఆదుకోవాలని కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వవలసిన బాధ్యత ప్రతి సభ్యుడి మీద ఉంది. కేవలం ముఖ్యమంత్రిని, ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని విమర్శించడం కాదు. ప్రభుత్వ చిత్తశుద్ధిని విమర్శిస్తూ, రాజకీయ లబ్ధిని పొందాలనుకోవడం దురదృష్టకరము. అలా చేయడం ఎట్టి పరిస్థితిలోనూ రైతు సంక్షేమాన్ని కోరడం కాదు. అందరం మాట్లాడాము. రైతుల ఆత్మహత్యలను నివారించడానికి మనందరం ముందుకు నడవాలి. ఏ విధంగా చేస్తే ఈ ఆత్మహత్యలు ఆపే అవకాశం ఉందనేది ప్రభుత్వానికి మనం చెప్పాలి. రైతులకు అండదండలు అందించే పరిస్థితి రావాలి. రైతు మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా మనందరం మాట్లాడడం సరయిన విధానం

కాదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఎందుకంటే, అటువంటి పరిస్థితిలోఉన్న రైతును ఆదుకోవలసిన పరిస్థితి ప్రభుత్వానికి ఉంది.

ఈ విషయంలో ఒక సంఘటన గురించి చెబుతాను. గత సంవత్సరం, ఇదే అసెంబ్లీలో వరంగల్ జిల్లా విషయం ప్రస్తావనకు వచ్చింది. ప్రతిపక్షపార్టీ నాయకులు, సభ్యులు కూడా చాలా మంది మాట్లాడారు. ఆనాడు రైతుకు నష్టపరిహారం కొరకు ఒక యూనివర్సిటీ టీమ్‌ని పంపించి రైతులకు కావలసిన మందులను ఈ ప్రభుత్వం ఇప్పించింది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. రైతుకు అవగాహన కలిగే విధంగా, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చేటట్లు, ఎరువులు, పురుగుమందులు మొదలైనవి వాడడంలోఅవగాహన కలిగించే విధంగా కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను.

గౌరవ మంత్రిగారికి నేను ఒకటి, రెండు సూచనలు ఇవ్వదలచాను. 2067 గ్రేడ్1 వెరైటి ఉంది. 2067 వెరైటీని గతంలో ఎఫ్‌సిఐవారు ఫౌండేషన్ సీడ్‌గా 40 శాతం డీవియేషన్ ఇచ్చి గ్రేడ్1 క్రింద ఇచ్చారు. 40 శాతం డీవియేషన్‌ను తీసివేయడంవల్ల గ్రేడ్1 వెరైటీ కాకుండా కామన్ వెరైటీ క్రింద అది వచ్చింది. కాబట్టి ఈ విషయంలో గౌరవ మంత్రిగారు కేంద్ర ఎఫ్‌సిఐతో చర్చించి తిరిగి గత సంవత్సరం ఇచ్చిన 40 శాతం డీవియేషన్ అలా చేస్తే రైతుకు లాభం చేకూరే అవకాశం ఉంది. గత సంవత్సరం ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఉన్న పరిస్థితుల్లో ఇప్పుడు మధ్యదళారులు, మిల్లర్స్‌కు అవకాశం లేకుండా చేయాలి. ఎవరయితే అక్రమాలకు పాల్పడతారో వారిని ఖచ్చితంగా శిక్షించే విధంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎప్పటికప్పుడు సమీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రత్తి విషయానికి వచ్చినట్లయితే, ఇప్పుడు నేను చెప్పబోవు విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. ప్రత్తి ధరల గురించి అందరికి తెలిసిందే. 26 లక్షల బేళ్ల ప్రత్తి ఇంపోర్ట్ అయింది. దీనిని అత్యధిక శాతంగా పెంచాలని, అందుకుగాను గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి చేయాలని నేను సభా ముఖంగా వారిని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, రైతుకు గిట్టుబాటు ధర కల్పించి, పటిష్ఠంగా దానిని అమలుచేసే విధంగా చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఏ అధికారుల భాగస్వామ్యం ఉందో వారందరూ, ఖచ్చితంగా, అన్ని విధాలా సకల చర్యలు గైకొనాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, రైతు పండించిన పంటలకు కనీస మద్ధతు ధర లఘు చర్చ గత రెండు రోజులుగా వాయిదా పడుతోంది. ఈనాడు గౌరవ సభ్యులు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరడం, చర్చకు రావడం జరిగింది. సంతోషం. సమాజంలోని 70 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడింది వ్యవసాయం. అనేక ఓడిదుడుకులకు రైతులు గురవుతున్నారు. ఇది అందరికి తెలుసు. కష్టపడి అనేక కష్టనష్టాలను ఓర్చుకొని, ప్రకృతి విపత్తులకు గురయి పండించిన పంట మార్కెట్‌లోకి వస్తే లాభం కాదు కదా, పెట్టిన పెట్టుబడి అయినా వస్తుందాఅనే అనుమానంతో రైతులు ఉన్నారు. కాబట్టి ఈ అంశానికి ప్రాధాన్యత ఉంది. ఈ అంశం పైన గౌరవసభ్యులు ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు, హరిబాబుగారు, నర్సింహయ్యగారు, చంద్రశేఖరరావుగారు, నరేంద్రకుమార్‌గారు మాట్లాడారు. అందరూ అనేక అంశాలను ప్రస్తావించారు. అయితే నేను ఆశించింది ఏమంటే, జరుగుతున్న మంచిని గమనించి సూచనలు చేస్తారనుకున్నాను. రైతుకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము, మద్ధతుధర లభింపచేయడానికి సూచనలు చేద్దామని మాట్లాడలేదు. వారి ధోరణిలోవారు మాట్లాడారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లుగా వారి ధోరణి ఉంది.

మనం అసలు మూడు అంశాలు గమనించాలి. ఇంతవరకూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఏ ప్రభుత్వం కూడా, ఏ ముఖ్యమంత్రి కూడా రైతుకు ఈ కనీస మద్ధతు ధర అమలు చేయాలని, రైతు నష్టపోకుండా చూడాలని చేయలేదు. అయితే ఇప్పుడు కలెక్టర్ల సమావేశంలో, వీడియో కాన్ఫరెన్స్‌లో, రోజువారీ జరిగే అధికారుల టెలికాన్ఫరెన్సుల్లో, జిల్లా కలెక్టర్లు, అధికార యంత్రాంగం ఈ అంశాన్ని అతి ప్రాధాన్యత గల అంశంగా తీసుకుంది. ఇది అతి ప్రాధాన్యతను సంతరించుకున్న అంశం. ఈనాడు రికార్డ్ స్థాయిలో 80 లక్షల టన్నుల బియ్యం కొనుగోలు చేయించాలని, ముఖ్యంగా ఖరీఫ్ పంట కాలంలో 45 లక్షల టన్నులు, రబీ కాలంలో 35 లక్షల టన్నులు కొనుగోలు చేయించడం కోసం అనుమతి తీసుకురావడమే కాకుండా, ఎఫ్‌సిఐ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వీటిలో 25 లక్షల టన్నులు కొనుగోలు చేయాలనీ అందులోనూ ఖరీఫ్‌లో 10 లక్షల టన్నులకుగాను 7 లక్షల టన్నులు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, 3 లక్షల టన్నులు ఎఫ్‌సిఐ, రబీలో 15 లక్షల టన్నులకుగాను 10 లక్షల టన్నులు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, 5 లక్షల టన్నులు ఎఫ్‌సిఐ కొనుగోలు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మ.1.30

రైతులు నేరుగా మిల్లాడించి బియ్యం సరఫరా చేస్తే, 5 లక్షల టన్నుల వరకు కేటాయించి, దాంట్లో ఈ ఫుడ్ గ్రెయిన్స్ లైసెన్స్‌లు, కమర్షియల్ ట్యాక్స్ శాఖ పర్మిషన్స్ లేకుండా, నేరుగా సప్లయి చేస్తే, అందులో వచ్చే లాభం రైతులకే లభించేట్లు చర్యలు తీసుకొన్నాము. అంతేకాకుండా, ఇంతవరకు ఊడ్పుడు బియ్యం నిల్వలు ఎక్కువగా ఉండి, బాయల్డ్ వెరైటీ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఆటంకపరిస్తే, దాని వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రత్యేకముగా ఏడున్నర లక్షల టన్నుల, దాన్యాన్ని, భారత ప్రభుత్వం ఎఫ్.సి.ఐ. చేత కొనుగోలు చేయిం చడానికి అనుమతి తీసుకొచ్చాము. ఇది రైతాంగానికి చేసిన ఒక సేవని తెలియజేస్తున్నాను. ఈనాడు 45 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి, రాష్ట్రంలో ఉన్నటువంటి 222 మార్కెటు యార్డులద్వారా, 250 సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలద్వారా, ఎఫ్.సి.ఐ. ద్వారా 173 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతేకాకుండా, 4750 మిల్ పాయింట్లను, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 1141 గోడౌన్స్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని, అందులో నిలువ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కావాల్సిన ధ్యాన్యం నాణ్యతను నిర్ణయించడం కోసం క్యాలిపర్స్, తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్ తదితర పరికరాలను ఏర్పాటు చేసి, రైతాంగానికి గిట్టుబాటు ధర, మద్దతు ధర లభింపజేసేట్లు ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ యంత్రాల ద్వారా లాభము చేకూర్చడం ద్వారా ఈ క్లస్టర్ మిల్స్‌ని ఏర్పాటు చేసి వాటి ద్వారా సరైన మద్ధతుధర వచ్చేట్లు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మార్కెటు యార్డుల్లో ధాన్యము కొనుగోలు చేసేప్పుడు, మిల్లర్స్‌ద్వారా గాని, ట్రేడర్స్ ద్వారా గానీ, రెవెన్యూ అధికార్ల ద్వారా గానీ, రైతులకు నష్టం జరగకుండా ఉండేట్లు , రెవెన్యూ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు, మార్కెటింగ్ యార్డు అధికారులు, మిల్లర్స్, ఫార్మర్స్ తో కలిపి ఒక కమిటి వేశాము. అది ఎఫెక్టీవ్ ధాన్యానికి, నాన్ ఎఫెక్టీవ్ ధాన్యానికి, నాన్ ఎఫెక్టీవ్ ధాన్యమైతే, దానిని ఎఫెక్టీవ్ ధాన్యంగా మార్చడానికి, నాన్ ఎఫెక్టీవ్ ధాన్యమైతే ఎంత శాతం తగ్గుతాయి, తదితర విషయాలు రైతులకి కూలంకషంగా చెప్పి, వారి అనుమతితో ధ్యానము కొనుగోలుచేసే విధానాన్ని ఏర్పాటు చేశాము. ఈ విషయాలను చూడడానికై ప్రభుత్వం ఒక క్యాబినెట్ సబ్ కమిటిని ఏర్పాటు చేసింది. రాష్ట్రములో అనేక ప్రాంతాలు, అనేక రాష్ట్రాలను చూసొచ్చి మన విధానాలను ఏర్పాటు చేశాము. ఆపరేషనల్ గైడ్‌లైన్స్‌ని తెలుగులో రైతులకు, అధికారులకు ఇచ్చి, ఈ కనీస మద్దతు ధర రావాలంటే ఏమి చేయాలి, ఏ విధానాన్ని అనుసరించాలన్నది ఈ ప్రభుత్వమే చేసిందని తెలియజేస్తున్నాను. మార్కెటు యార్డులు, ప్లాట్‌ఫామ్స్‌లో వచ్చిన ధాన్యం నాన్ ఎఫెక్టీవ్ అయితే, సివిల్ సప్లయిస్ కానీయండి, ఎఫ్.సి.ఐ. కానీయండి, నాన్ ఎఫెక్టీవ్ ధాన్యము కొనడానికి అవకాశం లేనందువల్ల అక్కడ క్లీనింగ్ మిషన్స్ పెట్టి, వాటి ద్వారా ఈ నాన్ ఎఫెక్టీవ్ ధాన్యాన్ని కొనడానికి, ఎఫెక్టీవ్‌గా మార్చి కొనడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈనాడు, రైతు బంధు పథకం గురించి చెప్పారు. 17 కోట్ల రూపాయలతో మార్కెటు యార్డుల్లో రైతుల యొక్క ధాన్యంకి సరైన ధర లేకపోతే, రైతు అమ్మడానికి ఇష్టం లేకపోతే, ఇంకా మంచి ధర వస్తుందని ఆశిస్తే, మార్కెటు యార్డుల్లో లోన్స్ ఇచ్చి, కనీస మద్దతు ధర పై 75 శాతం లోన్స్ ఇచ్చి, మూడు నెలల్లో ఇంట్రస్ట్ లేకుండా, 80 వేలకు మించకుండా ఇచ్చి, వారి అవసరాలు వీరి అవసరాలు తీర్చేట్లు, ధాన్యం నిలువ ఉండేట్లు ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే

విధంగా,అంతకు ముందు చేశారు. మిల్లర్లు రైతుల ప్రయోజనాలను కాపాడి, రైతులకు కనీస మద్దతు ధర ఇస్తేనే లేవి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వారితో చెప్పాము. మా ప్రియారిటి రైతులని, మిల్లర్లు కాదని చెప్పాము. ఈ విషయాలన్నిటి గురించి పబ్లిసిటి ఇచ్చాము. కరపత్రాలు, వాల్ పోస్టర్లు, మీడియా ద్వారా రైతులకు తెలియజేశాము. ఎఫెక్టీవ్ ధాన్యం ఎలా ఉండాలి, నాన్ ఎఫెక్టీవ్ ధాన్యం ఎట్లా ఉండాలి, నాన్ ఎఫెక్టీ ధాన్యం పేరుతోధర తగ్గించినట్లయితే గమనించాల్సిన అంశాలు ఏమిటి? అనే విషయాలు స్పష్టముగా అందరికి తెలియజేయడం జరిగింది. అయినప్పటికి, ఎక్కడైనా అవకతవకలు జరిగితే, దాని వల్ల, రైతులకు నష్టము జిరిగితే, వాటిని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దాన్ని జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. సివిల్ సప్లయిస్ కార్పోరేషన్‌లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశాము. తప్పకుండా అన్యాయం చేసిన వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఒక వెబ్‌సైట్ ను ఓపెన్ చేసి, దీని ద్వారా రాష్ట్రములో కొనుగోలు విధానం, ఎంతకి కొంటున్నారు, రైతులకు ఏ ధర ఇస్తున్నారు, రైతులకు ఏ విధంగా మేలు జరగుతోంది అన్న సమాచారం ఎప్పటికప్పుడు ఈ సైట్‌లొ తెలియజేస్తున్నాము. ఈ విధంగా కొనుగోలు చేసే విధానంలో రైతులకు మేలు చేసే విధానం చూసినట్లయితే ఇంత వరకు సుమారు 14లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. సివిల్ సప్లయిస్ 32 లక్షల టన్నులు, ఎఫ్.సి.ఐ.10 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా రైతులను అనేక రకాలుగా ఆదుకోవడం జరుగుతోంది. నేను 8 జిల్లాలో పర్యటించాను. 15 కొనుగోలు కేంద్రాలను చూశాను. ఎక్కడైతే ముమ్మరంగా ఖరీఫ్ ధాన్యం వేస్తున్నారో అక్కడకి రాష్ట్రములో అదికారులు వెళ్లి చూడడం జరిగింది. రైతుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. తెలంగాణా జిల్లాలో ఎక్కువగా ఖరీఫ్ అరైవల్స్ ఉన్నాయి. కోస్తా జిల్లాల్లో ప్రారంభమయ్యాయి. ఎక్కడ సమస్యలు వచ్చినా పరిష్కారం చేయడం జరిగింది. సివిల్‌సప్లయిస్ శాఖలో ఒక విధానాన్ని తీసుకువచ్చి సమస్యలని పరిష్కరిస్తున్నామని తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఈ సంవత్సరంలో 45 లక్షల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకొన్నాము.

మొక్కజొన్న కి 445 రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తోంది. నేను సిద్ధిపేట, నిజామాబాద్ సెంటర్స్‌ని చూశాను. రంగు మారిన, నాశి రకమైన మొక్క జొన్న తప్పితే, మిగతా వాటికి కనీస మద్దతు ధర లభిస్తోంది. మార్క్‌ఫెడ్ ద్వారా 8 జిల్లాల్లో 25 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇంతవరకు 11,599 టన్నుల మొక్కజొన్న కొనడం జరిగింది. దీని నిమిత్తం రూ.6.78 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ప్రత్తి కనీస మద్దతు ధర రూ.1685 నుండి రూ.1785 ల వరకు ఉండగా, కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, మార్క్‌ఫెడ్ ద్వారా కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసి ఈనాడు కొనుగోలు చేస్తున్నాము. కాటన్‌కి సంబంధించి రైతులకి పెద్ద సమస్యలు లేవని తెలియజేస్తున్నాను.

వేరుశెనక్కాయ పంట మొదలైంది. రాష్ట్రములో ఆయిల్‌ఫెడ్ ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలో సెల్లింగ్ పర్సంటేజీ 68 శాతం కంటే తక్కువ ఉండడం వల్ల, రైతులకు సెల్లింగ్ ప్రైస్ రావడం లేదు. నాఫెడ్ వారు నిన్ననే రాష్ట్రానికి వచ్చి సమస్యను తెలుసుకొన్నారు. సెల్లింగ్ పర్సంటేజీని 68 కి కాకుండా 65కి రప్పించుకొంటే, రైతులకు కనీస మద్దతు ధర వస్తుందని చెప్పారు. దాని గురించి కృషి చేస్తున్నాము. ఇన్ని చేస్తున్నా, అంతా బ్రహ్మాండముగా ఉందని, ఎక్కడా అన్యాయం జరగడం లేదని నేను చెప్పడంలేదు. కొన్ని చోట్ల మిడిల్‌మెన్ కానీ, మిల్లర్లు కానీ మోసము చేసినట్లు సమాచారం వస్తునే ఉంది. మేము నిఘా విభాగం ద్వారా నిజామాబాద్‌లో ఒక రైస్ మిల్‌ని స్టాప్ చేయడం జరిగింది. ముగ్గురు రైస్ మిల్లర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడంజరిగింది. మెదక్‌లో ఇద్దరు కమీషన్ ఏజంట్లపైన, మెహబూబునగర్‌లో మరో ఇద్దరి పైన చర్యలు తీసుకోవడం జరిగింది. నల్గొండ జిల్లాలోని కోదాడ లో ఒక కేసు బుక్ చేసి ఆ పర్సన్‌ని అరస్టు చేశాము. చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ, తెలంగాణాలో ఉన్నన్ని సమస్యలు ఆంధ్రాలో లేవని చెప్పారు. ఆంధ్రా ప్రాంతములో చూసినట్లయితే ఇడిసెంబరు నెల వస్తే, రైతులు ప్రతి రోజూ భయముతో గడిపేస్తుంటారు. ఎప్పుడు తుఫాను వస్తుందో తెలియదు. తుఫాను వస్తే పంట పోవడమే కాదు, మొత్తం పెట్టుబడి పోయి పూర్తిగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని తెలియజేస్తున్నాను.

తెలంగాణాలో అయితే కరెంటుతో గ్రౌండు వాటరుతో పండించే విధానం. మీరన్నట్లు ఎక్కడ ఉండే సమస్యలు అక్కడున్నాయి. కాని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈనాడు రైతులకు కనీస మద్దతు ధర ప్రతి పంటకు రావాలని చూస్తున్నది. అందులో ఎటువంటి సందేహం లేదు.

రైతాంగానికి ఒక మనవి చేయాలి. ఈనాడు మనం పండించే కామన్ వెరైటీ పంటలకు మన రాష్ట్రంలో వినియోగం తక్కువ. మన పంటలను వేరే రాష్ట్రాలకు పంపించాలి. గతంలో డిమాండు ఉండడంతో వేరే రాష్ట్రాలకు పంపించేవాళ్లం. ఇప్పుడక్కడ సర్‌ప్లస్ కావడం వల్ల మన రాష్ట్రం నుంచి ఎగుమతి చేసే అవకాశాలు తగ్గాయి. కాబట్టి రైతాంగానికి మనవి చేస్తున్నాను. మనం పండించే పంటలు రబీ గాని, ఖరీఫ్ గాని ఫైన్ వెరైటీ అయినా, గ్రేడెడ్ వెరైటీ అయినా డిమాండు ఉంటుంది. మన ఏ జిల్లా చూసినా, అనగా నేను గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, మహబూబునగరు, నిజామాబాదు జిల్లాలు చూశాను. ఇక్కడ గ్రేడెడ్ వెరైటీ, ఫైన్ వెరైటీ కనీస మద్దతు ధర కన్నా రూ.20 లేక రూ.30 ఎక్కువగా రైతులు లాభం పొందుతున్నారు. అదే విధంగా, భవిష్యత్తులో ఈ వెరైటీ పంటలు వేసుకోవాలని రైతులు నిర్ణయం తీసుకునేటప్పుడు కామన్ వెరైటీ కాకుండా గ్రేడెడ్, ఫైన్ వెరైటీ తీసుకుంటే వారికి కనీస మద్దతు ధర సమస్య ఉండదు. కాబట్టి రైతాంగం అలాంటి వ్యవసాయ విధానానికి మార్చుకోవాలని చెబుతున్నాను. అంతే కాకుండా వరి కంటే ప్రత్యామ్నాయ పంటలకు వెడితే రైతాంగానికి మేలు జరుగుతుంది. ఈ ప్రభుత్వానికి రైతుల శ్రేయస్సే ప్రధానమని మీ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, మీ ద్వారా కొన్ని వివరణలు గౌరవ సభ్యులు ప్రస్తావించినవి క్లుప్తంగా సభ దృష్టికి తీసుకురావాలని ఈ అవకాశాన్ని కోరాను. గౌ. సివిల్ సప్లయి శాఖా మంత్రి గారు ధాన్యం, మేజ్, గ్రౌండ్‌నట్ కొనుగోళ్లకు సంబంధించిన విషయాలు చెప్పారు. ముఖ్యంగా ఈ సభ దృష్టికి తెచ్చేది, ప్రత్తి పంట విషయంలో ఇప్పుడు 5 శాతం ఇంపోర్టెడ్ డ్యూటీ వేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా 26 లక్షల బేళ్ల ప్రత్తి ఇతర దేశాల నుంచి మన దేశానికి దిగుమతి అయింది. అయితే ప్రత్తి ధరలు ఉండవలసినంత స్థాయిలో లేవు. అటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు సిసిఐ ఛెయిర్‌మన్‌ను పిలిచి వారితో మాట్లాడటం జరిగింది. 70 కొనుగోలు కేంద్రాలను తెరవడానికి వారు అంగీకరించారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గారు ఇంతకుముందున్న 5 శాతం కాకుండా, కనీసం దానిని 25 శాతం ఇంపోర్టెడ్ డ్యూటీ పెంచి, తద్వారా ఇతర దేశాల నుంచి మన దేశంలోకి దిగుమతి అయ్యే ప్రత్తి పరిమాణం తగ్గించి, దేశీయంగా ప్రత్తి రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరడం జరిగింది.

అలాగే ముఖ్యంగా గౌరవ సభ్యులు ఒక విషయం ప్రస్తావించారు. ప్రత్తితోబాటు గ్రౌండ్‌నట్ ఫార్మర్స్ ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న విషయం చెప్పారు. ఇది చాలా బాధాకరమైన విషయం. దానిలో కొద్దిగా అంకెలలో తేడా ఉన్నా, ఎక్కువమంది ఈ పంటలు పండిస్తున్నవారే ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో కూడా తెలంగాణా ప్రాంతాలలో రైతాంగం ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలకు పాల్పడుతున్నారు. అందువల్ల ఈ జిల్లాలలో తేలిక నేలలో హైబ్రిడ్ కాటన్ దయచేసి సాగు చేయవద్దు. నరసింహ వెరైటీ కాటన్ వేసుకోండి. తక్కువ ఖర్చుతో ఖచ్చితంగా ఎక్కువ దిగుబడి గణనీయంగా వచ్చి, రైతు నష్టపోయే పరిస్థితి ఉండదు. అనువు కాని భూమిలో బలం లేని తేలిక స్వభావం ఉన్న భూములలో వేస్తే, మాయిశ్చరైజ్ స్ట్రెస్ మూలంగా, అలాగే కొన్ని ఇతర కారణాల వల్ల తగినంత దిగుబడి రాక, రైతు తెచ్చుకున్న అప్పు తీర్చలేక కష్టాలు పడుతున్నాడు. క్రిందటి పర్యాయం రైతు జన్మభూమి కార్యక్రమంలో కరపత్రాలు వేసి, చాలా పెద్ద ఎత్తున ప్రచారం చేశాము. అలాగే గ్రౌండ్ నట్ గురించి గత కొన్ని సంవత్సరాలుగా చూస్తే దిగుబడులు గణనీయంగా పెరగడం లేదు. కొంత కాలం క్రితం గౌ.ముఖ్యమంత్రి గారు చెప్పారు. అలాగే నేను అక్కడకు వెళ్లినపుడు అపీల్ చేశాను. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో, దివాకరరెడ్డి గారితో చెప్పాను. ఎందుకో కొన్ని కారణాల వల్ల అనంతపురం జిల్లాలో వేరుసెనగ భూమిలో సొంతం గట్లు తీసివేశారు. 20,30,40,50 ఎకరాల

భూములలో గట్లు కనిపించడం లేదు. జైసల్మేర్ తర్వాత భారత దేశం మొత్తం మీద అతి తక్కువ వర్షపాతం పడే ప్రాంతం అనంతపురం జిల్లా. ఈ గట్లు తీసివేయడం మూలంగా వర్షం పడేదే అతి తక్కువ, పడిన వర్షం కూడా రన్ ఆఫ్‌గా వెళ్లిపోతోంది. భూమిలోకి తగినంతగా నీరు ఇంకక మాయిశ్చరైజ్డ్ స్ట్రెస్ కొద్ది కాలానికే వచ్చి, ఫైర్లలో దిగుబడి రావడం లేదు. దీనిని మనం పరిశీలించాలి. గ్రౌండ్‌నట్‌కు సంబంధించి పరిశీలిస్తే, ఇక్కడ చాలా ఫ్లక్చ్యుయేషను అవుతోంది. సుమారుగా 800 కేజీల నుంచి 1000 కేజీల మధ్యలో ఫ్లక్చ్యుయేట్ అవుతోంది. వాతావరణం అనుకూలంగా వుంటే 1000, 1015 కేజీలు వస్తున్నాయి, లేకపోతే 800 కేజీలు వస్తున్నాయి. మిగతా పంటల విషయంలో ప్రొడక్టివిటీ పెరిగినట్లు వీటిల్లో తగినంతగా పెరగడం లేదు. కాని మిగతా పంటలలో చూస్తే వరి పంట 1994-95లో 2609 కేజీలుంటే, ఇప్పుడు 2936 కేజీలు

అయింది. అదే రబీ పంట కాలం 2994 నుంచి 3409 కేజీలకు పెరిగింది. అలాగే మేజ్ పంట విషయంలో అప్పట్లో 2678 కేజీలు ఉంటే ఇప్పుడు 2994కేజీలకు పెరిగింది. అలాగే రెడ్ గ్రామ్ అపుడు 330 కేజీలు ఉంటే, ఇప్పుడు 425 కేజీలకు పెరిగింది. ఈ విధంగా చాలా పంటల విషయంలో పెరిగాయి. కాని కాటన్ మరియు గ్రౌండ్‌నట్ విషయంలో తగినంతగా పెరగనటువంటి పరిస్థితి ఉంది. 1994-95లో సుమారుగా కాటన్ 287 కేజీలు ఉంటే ఇప్పుడు 275 కేజీలు ఉంటోంది. మధ్య మధ్యలో కొద్దిగా ఫ్లక్చ్యుయట్ అయింది. మన ఆంధ్రప్రదేశ్‌లో కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ చాలా పంటల విషయంలో చాలా ఎక్కువ ఉంది. దానిని తగ్గించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది. ఇందాకా గౌరవ సభ్యులు నరేంద్ర చెప్పారు. దాదాపు నూటికి 90 చోట్ల ఫార్మర్సు ఫీ స్కూల్సు ద్వారా అనుభవం కనిపించిందని, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, సమగ్ర న్యూట్రియెంట్ మేనేజిమెంటు పద్ధతులు పాటించినపుడు వరి పంట మీద ఎకరానికి రూ.800 నుంచి రూ.1200 వరకూ కూడా తక్కువ ఖర్చు, అదే విధంగా పంట దిగుబడి పొందగలుగుతున్నాము. అలాగే ప్రతి పంటకు రూ.1500 నుంచి రూ.2500 వరకు కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ఉన్నట్లు ఖచ్చితంగా తెలుస్తోంది. చాలా కాలంగా ఇనార్గానిక్ ఫెర్టి లైజర్సు, అలాగే పెస్టిసైడ్సు యూసేజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హయ్యస్టుగా ఉండటం మూలంగా సాయిల్ హెల్త్ డిఫీట్ అయి, దిగుబడి తగినంత లేదు. అందువల్ల గౌ.ముఖ్యమంత్రి గారు దీని మీద చాలా స్ట్రెస్ ఇచ్చారు. గ్రీన్‌మెన్యూర్ సీడ్సుని పెద్ద ఎత్తున ఇస్తున్నారు. లక్షలాది హెక్టార్లలో గ్రీన్ మెన్యూర్ సీడ్సు ఇచ్చారు. దానితో ఈ సాయిల్ ఫెర్టిలిటీ ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

అలాగే ఎక్స్‌టెన్షన్ గురించి చెప్పారు. అది తగినంత లేని మాట వాస్తవం. అయినప్పటికీ కూడా నూతనంగా వచ్చే ఇన్‌ఫర్మేషను టెక్నాలజీ పద్ధతులను పాటించాలని లక్షలాది మంది రైతులకు సైమల్టేనియస్‌గా వ్యవసాయం గురించి విస్తృతంగా తెలియజేయాలని, 'రైతు మిత్ర' ఛానల్ పెట్టి, తేజ టీవీలో సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకూ ఒక గంట పాటు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలియజేస్తున్నాను. ఇందాకా చెప్పినట్లు మధ్యప్రదేశ్ గవర్నమెంటు, అక్కడ ప్రైవేటు సెక్టారు ఇద్దరి సంయుక్త కృషితో ఎక్స్‌టెన్షన్ మరింత పటిష్టంగా తీసుకువెళ్లడానికి కృషి చేయడం జరుగుతున్నది.
మ. 1.50

ఆ తరువాత ప్రభుత్వ ం ఆలోచన చేస్తున్నది, పరిశీలన చేస్తున్నది. అల్టిమేట్‌గా ఫార్మర్సుని మనం విస్తరణ దిశకు తీసుకొని వెళ్లాలి. ప్రయిసెస్ స్టెబలైజేషన్ ఫండ్సు గురించి కూడా ప్రస్తావించారు. ఈరోజు బడ్జెటు ఎలాట్‌మెంటు ఆ విధకంగా చేసి వుండకపోయినా పంటలయొక్క గిట్టుబాటు ధరకు సంబంధించినంతవరకు ఎప్పుడు కూడా వెనుకాడకుండా 5,10, 20 కోట్ల రూపాయులు రైతుబందు పథకం క్రింద ఇచ్చాము. ఇంతకు ముందే శివప్రసాదరావుగారు చెప్పినట్లు రైతుబంధం పథకం క్రింద 17 కోట్ల రూపాయలు ఉపయోగించుకున్నాము. రైతుబంధు పథకం క్రింద 100 కోట్లరూపాయాలు ఎలాట్ అయినది. మార్కెటు కమిటీల ద్వారా పరికరాలను పెడతానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెడతం జరుగుతున్నది. షుగర్‌కేన్‌కు సంబంధించి మనం రాష్ట్రంలో కూడ గత 4,5 సంవత్సరాలు హెక్టారుకు సగటున 70 లక్షల టన్నుల నుంచి 80 లక్షల టన్నులకు పెరిగింది. కర్నాటకలో కూడా సుమారుగా అంతే ఉన్నది. తమిళనాడులో 110 లక్షల టన్నులు ఉన్నది. అక్కడ దాదాపు సంవత్సరంలో 9 మాసాలు క్రషింగ్ జరుగుతున్నది. మన రాష్ట్రంలో సర్వసాధారణంగా 4 మాసాలలో క్రషింగ్ పూర్తి

చేసుకుంటాము. డబ్ల్యూ. టి.ఓ. గురించి హరిబాబుగారు ప్రస్తావించారు. మన దేశంలోకి బియ్యం దిగుమతి కాలేదు. మన దేశం నుంచి బియ్యం ఎగుమతి కాలేదు. అంతకుముందు సంవత్సరాలలో 40,45 లక్షల టన్నులు బియ్యం ఇతర దేశాలకు ఎగుమతి అయ్యేవి. అందులో మన రాష్ట్రం నుంచి 20,25 లక్షల టన్నులు బియ్యం ఎగుమతి అవుతూ వుండేవి. గత కొంత కాలంగా అంతర్జాతీయంగా ధరలు తగ్గి గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు 20 లక్షల టన్నుల బియ్యాన్ని మన రాష్ట్రం నుంచి పంపించాలని తీవ్రమైన కృషి చేశారు. కేంద్ర ప్రభుత్వం బియ్యం ధర బాగా తగ్గించినప్పటికి కూడా వియత్నాం, థాయిలాండ్ మనకన్నా తగ్గించి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇస్తూ వుండడం వల్ల అసలు భారత దేశం నుంచి కేవలం 6 లక్షల టన్నులు మాత్రమే వెళ్లింది. అందువల్ల మన రాష్ట్రం నుంచి గణనీయంగా మనం పంపలేకపోయాము . గత సంవత్సరం ఆయిల్‌పామ్ విషయంలో కాని, కాటన్ విషయంలో కాని అన్నిటిలో కూడా మన రాష్ట్రం కేంద్ర ప్రభుత్వంతో చెప్పి వీలైనంతవరకు మన దేశంలోకి రావలసిన అవసరం లేని వ్యవసాయోత్పుత్తుల మీద ఇంపోర్టు డ్యూటీ పెంచి ఇక్కడ సరైన ధరలు ఉండి రైతుల యొక్క ప్రయోజనాలు కాపాడుతూ కావలసిన విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరుగుతున్నది. అంతే కాకుండా గత సంవత్సరం చైనా నుంచి రైస్ దిగుమతి అవుతున్నాయని కొన్ని ప్రముఖ దిన పత్రికల్లో ఫ్రంట్ పేజీలలో కూడా రావడంతో రైతులలో కొద్దిగా అపోహలు కలిగిన మాట వాస్తవం . దోహ సదస్సుకు ముందు మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో దోహ సదస్సులో మనం అక్కడ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటామో దానికి ముందే మన రైతాంగం యొక్క ప్రయోజనాలు కాపాడువచ్చే అటువంటి దృక్పథంతో సూచనలు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మున్సోరినిమారన్ ప్రయత్నాలు చేశారు. అయితే దానియొక్క ఫలితాలు సంపూర్ణంగా రాలేదు. కాని ప్రస్తావించిన అంశాలు మీద ఇబ్బందులు చెప్పి వాటి గురించి చర్చిండానికి వాళ్లు స్థూలంగా అంగీకరించడం జరిగిందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులు అందరికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య(ఎల్లందు): అధ్యక్షా, ఇప్పటిదాకా రైతులకు సంబంధించిన ధాన్యానికి మద్దతు ధర విషయంలో మాట్లాడడం జరిగింది. నేను మాట్లాడడానికి అనుమతి అడిగితే క్లారిఫికేషన్సులో ఇస్తామని చెప్పారు. ఆ విధంగానే ఇచ్చారు. ఇప్పటిదాక రైతుల దగ్గర నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారు? కొనుగోలలో జరిగిన నష్టం ఎంత అన్నీ వివరాలు నేను మిమ్ములనుకోరుతున్నాను. 20.12.01 వరకు ప్రభుత్వ సంస్థలైనటువంటి ఎఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయిస్ కొన్నటువంటి ధాన్యం 45 వేల లక్షల టన్నులు మాత్రమే, వ్యాపారస్థులు 1292 లక్షల టన్నులు మాత్రమే కొన్నారు. దీనికి మద్దతు ధర దొరకలేదు అది వాస్తవం . మాకు తెలిసిన సమాచారం ఇప్పటికే 1300 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. ఒక క్వింటాల్ ధాన్యానికి వంద రూపాయలు, మొక్కజొన్నకు వంద రూపాయలు, వేరుశనగకు 200 నుంచి 300 రూపాయల వరకు నష్టం వచ్చింది. దీనీ మీద ఎక్కడ ఏమి జరుగుతున్నాయో తెలుసుకోవడం కోసం అఖిలపక్ష కమిటీలు వేసే అంశాన్ని ప్రభుత్వ దృష్టిలో వుందా లేదా తెలియదు. ఏమైనా కమిటీలు వేస్తే ఎక్కడెక్కడ కమిటిలు వేశారు ఎన్ని కమిటీలు వేశారు చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనీస మద్దతు ధర గురించి ప్రభుత్వం ఒకవైపు బ్రహ్మాండంగా జరుగుతూన్నదని చెబుతున్నారు, కొనుగోలు బాగా జరుగుతూన్నదని చెబుతున్నారు. కాని 5 శాతం కన్నా ఎక్కువ కొనడంలేదు,రైతులు నష్టపోతున్నారు. ఈ సవంత్సరం సరైనటువంటి కాలం లేక పండిన దగ్గర ప్రత్యేకంగా పంటలు చేతికి రాక పెట్టుబడులు ఎక్కువ అయ్యాయి పంటలు తగ్గిపోయాయి. ఈ పంట తగ్గడానికి తగ్గట్టుగా రైతుకు అంతంత మాత్రంగానే వున్నది. కేంద్ర పౌరసరఫరాల మంత్రి శాంతకుమార్ ధాన్యాన్ని ప్రభుత్వం కొనడం లేదు ఒక ప్రకటన చేశారు. మన ప్రభుత్వం ఏ వైఖరి అవలంభిస్తుందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్ .పాపారావు (సిరిసిల్ల) : అధ్యక్షా, పౌరసరఫరాల మంత్రివర్యులు, వ్యవసాయశాఖ మంత్రివర్యులు రైతల గిట్టుబాటు ధరల గురించి లెక్కలు చెప్పారు. ప్రభుత్వ మార్కెట్ ఇంటర్ వెన్షన్ గురించి దాదాపుగా వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లుగా చెబుతున్నారు. ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పడం జరగలేదు. రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడం,

పెట్టుబడి ఎక్కువ అవుతున్న విషయం మీకు తెలిసిందే. ఇక్కడ ఉన్న సభ్యులు నూటికి తొంబైతొమ్మిది మంది రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే ఉన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతుల గురించి బడ్జెటు కేటాయించలేకపోవడం, చెప్పిన దానికి చేసే దానికి వ్యత్యాసం ఉండడంవల్లనే రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. రీసర్చి మీద ప్రభుత్వం బడ్జెటు తక్కువ చేస్తోంది. వెరైటీస్‌లో ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న చైనా లాంటి దేశాలలో ఒక ఎకరానకి వంద క్వింటాళ్లు పంట పండిస్తున్నారు. ఇక్కడ ఎకరానికి 20 క్వింటాళ్లు పండిస్తున్నారు. రీసెర్చి మీద ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టవలసిన అవసరం ఉన్నది. ఈ దిశలో నేను బడ్జెటు సమావేశాల్లో వివరంగా చెప్పడం జరిగింది. 185 కోట్లరూపాయలు బడ్జెటు వ్యవసాయ శాఖకు కేటాయించడం జరిగింది.విజన్ – 2020 బుక్ చూపెట్టి 2 సంవత్సరాలు గడిచిపోయింది. ఇప్పుడైనా కనీసం వ్యవసాయ శాఖకు ప్రత్యేకంగా రీసెర్చి మీద డబ్బు కేటాయించాలి. దానికి తగిన వంగడాలు పెస్టిసైడ్సు తట్టుకొనే వెరైటీస్ కాని లేకపోతే బయలాజికల్ కంట్రోల్ కాని ఇంకా ఎక్కువ సీడ్సును ఉత్పత్తి చేసే అవకాశం వున్నది. మ.2.00

సిమెంట్ కంపెనీలకు దయతో రూ.200 కోట్లు మాఫీచేస్తున్నారుగాని మార్కెట్ ఇంటర్‌వెన్షన్ క్రింద వ్యవసాయం కొరకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు పెంపుదల చేయటం జరగటంలేదు. కనుక రైతుకు గిట్టుబాటుధర రాకపోవటం అనేది ప్రభుత్వంయొక్క వైఫల్యమే తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో ప్రజలు బావులపైన ఆధారపడి వ్యవసాయం చేసుకునేవారు ఎక్కువ. అక్టోబర్ 1 నాటికి ధాన్యం మార్కెట్‌కు వస్తోంటే ప్రభుత్వం నవంబర్ 1 నాటికి మార్కెట్‌లో ఇంటర్‌వెన్షన్ కావటం భావ్యం కాదు. అప్పటికే ఉత్పత్తిలో సుమారు 70% ధాన్యం ప్రైవేటు మిల్లర్ల చేతికి పోతుంది. తెలంగాణాలో ఖరీఫ్ సీజన్‌లో అక్టోబర్ 1 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలుపెడితే రైతుకు గిట్టుబాటుధర వస్తుంది. రబీ సీజన్‌లో మార్చ్ 1 నుండి కొనుగోలు కేంద్రాలు తెరిస్తే తప్ప మరోవిధంగా రైతును ఆదుకోలేరు. ధాన్యం దళారీల చేతుల్లో పడిన తరువాత ప్రభుత్వం మార్కెట్‌లో ఇంటర్‌వెన్షన్ కావటం భావ్యం కాదు. ఇలాంటి చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలి. గౌరవ మంత్రివర్యులు ఖరీఫ్‌లో మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు ఎంత డబ్బు ఖర్చుచేశారో తెలియచెప్పాలి.

డా. కోడెల శివప్రసాదరావు: పాపారావుగారు మాట్లాడుతూ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ క్రింద రూ.100 కోట్లు ఖర్చుపెట్టాలని చెప్పారు. రూ.100 కోట్లు కాదు, అంతకంటే ఎక్కువే ఖర్చుపెట్టాము. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ తరపున 7 లక్షల టన్నుల ధాన్యం ప్రొక్యూర్‌చేసేందుకు రూ.64 లక్షలు ఖర్చుపెడుతున్నాము. మార్కెఫెడ్ ద్వారా ప్రత్తి కొనుగోలుకు రూ.10 కోట్లు, రైతుబంధు పథకం క్రింద రూ.17 కోట్లు, మొక్కజొన్నకు రూ.8 కోట్లు, ఆయిల్‌ఫెడ్ మరియు నాఫెడ్‌ల ద్వారా సుమారు రూ.48 కోట్లు ఖర్చుచేస్తున్నాము. గౌరవసభ్యులు రూ.100 కోట్లని అంటున్నారు, రైతుకు కనీస మద్దతుధర అందించటానికి ఎంత ఖర్చుపెట్టటానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణా ప్రాంతంలో ఇప్పటివరకు ప్రొక్యూర్ చేసిన ధాన్యం మొత్తం 48%. నర్సయ్యగారు మాట్లాడుతూ అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేయాలని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో నెలకు రెండుసార్లు, జిల్లాస్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో నెలకు రెండుసార్లు అఖిలపక్ష సమావేశాలు జరుగుతున్నాయి. మొన్న జరిగిన అఖిల పక్ష సమావేశంలో పెద్దలు మండల స్థాయిలో కూడా ఈ అఖిల పక్ష సమావేశాలు ఏర్పాటుచేయాలని అడిగారు. అందుకు వెంటనే ఆదేశాలు ఇవ్వటం జరిగింది. రాబోయే రోజుల్లో మండల స్థాయిలో కూడా అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేస్తాము. We are only for the farmers. ఎక్కడైనా చిన్నచిన్న ఇర్రెగ్యులారిటీస్ జరిగినట్లయితే, రైతుకు నష్టం జరిగితే, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: రైతాంగం కనీస మద్దతుధరకు సంబంధించి సభలో చర్చ జరిగే ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవటం బాధాకరంగా అన్పిస్తోంది. మంత్రులు కాదు, ముఖ్యమంత్రిగారు కూడా ఉంటే బాగుండేది. ఈ చర్చ రైతులపట్ల వారికి ఎంత ప్రేమ ఉన్నదో సూచిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ధాన్య సేకరణకు సంబంధించి గత సంవత్సరం

రైతాంగం ఎదుర్కొన్న ఇబ్బందుల దృష్ట్యా పంజాబ్ రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుని రైతులుపండించిన పంటలను అన్నింటినీ సేకరించటానికి చర్యలు చేపట్టబోతున్నామన్నారు. కనీసం 10% ధాన్యాన్ని కూడా ఎఫ్.సి.ఐ., సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లు సేకరించలేకపోతున్నాయంటే రైతు మిల్లర్ల వద్ద ఏవిధంగా దగాచేయబడుతున్నాడో మన కళ్లకు కట్టినట్లు కన్పిస్తుంది.

తెలంగాణా ప్రాంతంలో ధాన్యం ఒక నెల రోజుల ముందుగా వస్తుంది. కొనుగోలు కేంద్రాలు నవంబర్ 15వ తేదీన ప్రారంభించటం జరిగింది. అంతకుముందే 50% పైన ధాన్యం ఉత్పత్తులు రైస్ మిల్లర్స్‌కు వెళ్లిపోయాయి. రైతులు ప్రతి క్వింటాళుకు రూ.50 నుండి రూ.100 వరకు తక్కువకు రైస్‌మిల్లర్స్‌కు అమ్ముకోవటం జరిగింది. కరీంనగర్ జిల్లాలో ఎఫ్.సి.ఐ., సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌వారు కేవలం 20,000 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే సేకరించారు. రైస్ మిల్లర్స్ 2 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరిగింది. అంటే కేవలం 10% ధాన్యం మాత్రమే ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోలు చేయగా మిగిలిన 90%ను రైస్ మిల్లర్స్ కొనుగోలు చేయటం జరిగింది. మార్కెట్ రికార్డ్స్‌లో రైస్ మిల్లర్స్ కొన్న ధరను మెన్షన్ చేశారు. రూ.560, రూ.530 పెట్టి కొన్న ధాన్యాన్ని రైస్‌మిల్లర్స్ రూ.450 నుండి రూ.470 కంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేయలేదు. ప్రభుత్వరంగ సంస్థలైన ఎఫ్.సి.ఐ., సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లు అక్టోబర్ 15 నాటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెలంగాణాలో ప్రారంభించినట్లయితే రైతును కొంతవరకు ఆదుకోవటానికి అవకాశం ఉంటుంది. కనీసం రబీ సీజన్‌లోనైనా మార్చ్ ఒకటవ తేదీకల్లా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేవిధంగా చర్యలు చేపట్టినట్లయితే తెలంగాణా ప్రాంత రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. దానికితోడు రబీలో బియ్యం నూక అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో ఐ.ఆర్.64ను ఎక్కువగా పండిస్తున్నారు. ఇది నూక అవుతుంది కాబట్టి ఉప్పుడు బియ్యంగా ఉపయోగిస్తే బాగుంటుంది. ఎఫ్.సి.ఐ. బాయిల్డ్ రైస్ సేకరణను నిలిపివేయటం జరిగింది. ఐ.ఆర్.64 ధాన్యాన్ని పండించకూడదని వ్యవసాయ అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఇందులో పంట దిగుబడి ఎక్కువగా వస్తోంది. దీనిని పండించవద్దనటంవల్ల ఆ ప్రాంత రైతు తీవ్ర ఆందోళన చెందుతున్నాడు. క నుక కనీసం రబీ సీజన్‌లోపలనైనా ఎఫ్.సి.ఐ. బాయిల్డ్ రైస్ సేకరించేవిధంగా చర్యలు చేపట్టండి. దానివల్ల తెలంగాణా రైతాంగానికి కొంత ఊరట కలిగించినవారు అవుతారు.

ఈరోజు రైతు మావద్ద పూర్తిగా విద్యుత్ మోటార్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాడు. రెడ్యానాయక్‌గారు కూడా మాట్లాడుతూ ఈ విషయం ప్రస్తావించారు. మాట్లాడితే విద్యుత్ అధికారులు గ్రామాలలో దాడులు చేస్తున్నారు. సహకారబ్యాంక్ అధికారులు కట్టగలిగే రైతులవద్ద మాత్రమే ఋణాలను వసూలుచేస్తున్నారు. దానికి విరుద్ధంగా విద్యుత్ అధికారులు గ్రామాలకు గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారు. రైతులకు సంబంధించిన సమస్య కాబట్టి మంత్రి శివప్రసాదరావుగారు బాధ్యత తీసుకుని బిల్లు కట్టనివారిపై చర్యలు తీసుకోండి. ఆవిధంగా చేయకుండా ట్రాన్స్‌ఫార్మర్లు తీసివేయటం, విద్యుత్ నిలిపివేయటం, పంట మధ్యలో ఉన్నప్పుడు దాడులు జరిపి కరెంట్ సరఫరా లేకుండా చేయటంవలన రైతులు తీవ్రంగా నష్టపోతారు. మీరు పంజాబ్ రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుంటున్నారు. వారు రూ.550 కోట్లు రైతాంగం మీద ఖర్చుపెట్టారు. కర్ణాటకలో రూ.400 కోట్లు ఖర్చుపెట్టగా మన రాష్ట్రంలో కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టి ప్రచారం మాత్రం అధికంగా చేస్తున్నారు. అందువల్ల మీరిచ్చే కనీస మద్దతుధర కూడా రైతుకు గిట్టుబాటు కావటంలేదు. కనీసం ఆ ధర అయినా రైతుకు సక్రమంగా అందేట్లు చూడాలి. తెలంగాణా ప్రజల సమస్యలను ప్రత్యేకంగా చూడండి. గ్ఫిజూజూ ఙ్బీచ్ఛీర్చిఛ్చిగా తెలంగాణాలో పర్చేజింగ్ సెంటర్స్ ప్రారంభించాలి, ఉప్పుడు బియ్యంకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలి.

మ.2.10

శ్రీ జె.సి.దివాకర రెడ్డి(తాడిపత్రి)ః అధ్యక్షా, గౌ.మంత్రి గారు చాలా వేగ్‌గా చెప్పారు. మా అనంతపురం జిల్లా పరిస్థితి అందరికీ తెలిసింగదే.కాని దురదృష్టకరమైన విషయమేమంటే మా జిల్లాలోని రైతులకు సహాయం చేయలేని పరిస్థితిలో ప్రభుత్వముంది. వేరు సెనగకు కనీస మద్ధతు ధరగా క్వింటాలుకు రు.1340/-లు నిర్ణయించారు. కాని ఈ రోజున శాస్త్రజ్ఞులు

వేసిన లెక్క ప్రకారం చూసినా క్వింటాలు వేరుసెనగకు రు.1350/- మినిమమ్ అవుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో క్వింటాలు వేరుసెనగకు కనీస మద్ధతు ధర రు.1340/-గా నిర్ణయించడంలో న్యాయం ఏమిటో మీరే చెప్పాలని కోరుతున్నాను. మరొక దయనీయమైన పరిస్థితి ఏమిటంటే మా జిల్లాలో గొర్రెలను భూముల్లో ఒరిగిస్తారు. ఆ విధంగా ఒరిగించడం వల్ల ఆ భూమికి అది మెన్యూర్‌గా ఉపయోగపడుతుంది. వారం పది రోజుల పాటు ఆ విధంగా గొర్రెలను తమ భూముల్లో ఒరిగించుకున్నందువల్ల రైతులు కొంత డబ్బును ఆ గొర్రెల కాపరులకు చెల్లిస్తారు. అలాంటి పరిస్థితుల్లో ఉన్న మా జిల్లాలో వేరు సెనగకు పోయిన సంవత్సరం 70 శాతం అన్నారు. ఈ సంవత్సరం 65 శాతం అన్నారు. 65 శాతం అన్నప్పటికి ఇప్పటికి ఈ రోజుకు 50 శాతం వస్తే కూడా గొప్ప అనే సరిస్థితి ఉంది. ఈ ఆయిల్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు అక్కడొకటి ఇక్కడొకటి తెరిస్తే రైతులు జిల్లాల నుండి ఎంతో కష్టపడి నాలుగయిదు వందలు ఖర్చు పెట్టుకొని తీసుకువచ్చినా అవి నాసిరకంగా ఉన్నాయని వెనక్కు తిప్పి పంపిస్తున్నారు. తిరిగి వాటిని వెనక్కు తీసుకువెళ్లడానికి రైతులు మళ్లీ ఎంతో డబ్బు ఖర్చుపెట్టుకోవలసి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా రైతుల నుండి సరుకుఎంత వచ్చినప్పటికీ, ఎలా ఉన్నప్పటికీ కొనే పరిస్థితి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, మా వరంగల్ జిల్లాలో విద్యుత్ బిల్లులను నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. బిల్లులు కట్టకపోతే మోటార్లు తీసుకుపోతున్నారు. స్టార్టర్లు తీసుకుపోతున్నారు. ఇంకా టీవీలు తీసుకుపోతున్నారు. గ్రామాలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను బంద్ చేసి కరెంట్ బంద్ పెట్టడం జరిగింది. బిల్లులు కట్టినా సరఫరా రావడం లేదు. దాని గురించి దయచేసి సంబంధిత మంత్రి గారితో చెప్పి తగిన చర్య తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఈ రాష్ట్రంలో రెండు లక్షల మంది రైతులు ఒక హార్స్ పవర్‌కు రు.1100 చొప్పున, మూడుహార్స్ పవర్‌కు రు.3300 చొప్పున ఐదుహార్స్ పవర్‌కు రు.5500 చొప్పున మూడు సంవత్సరాల క్రితమే డబ్బు చెల్లించడం జరిగింది. బిల్లులు కూడా కడుతున్నారు.అయినా ఇంతవరకు పోల్స్ వేయలేదు. వైర్స్ వేయ లేదు. అసలు మెటీరియలే ఇవ్వలేదు. మా వరంగల్ జిల్లాలోనే భారత దేశంలో ఎక్కడా లేని విధంగా పత్తి రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినా రైతులకు కనీస మద్ధతు ధరలు రావడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జి.కుతూహలమ్మః అధ్యక్షా, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తమ కిడ్నీలను కూడా అమ్ముకుంటున్నారన్న విషయం వాస్తవమని ప్రభుత్వమే ఒప్పుకున్నది. అందువల్ల ఆ రైతు కుటుంబాలలోని ఆడవాళ్లకు, పిల్లలకు లక్షరూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. అదేవిధంగా పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి రు.15 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. లోవోల్టేజి సమస్యతో కాలిపోయిన రైతుల మోటార్లను ఉచితంగా రిపేర్లు చేయించాలి. రైతులకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తామని మా పార్టీ వాగ్దానం చేసింది. కాబట్టి ప్రభుత్వం కనీసం రైతులకు రోజుకు12,13 గంటల పాటైనా కరెంట్ సరఫరా చేయాలని కోరుతున్నాను. వ్యవసాయదార్ల పరిస్థితి ప్రస్తుతం వ్యవసాయ కూలీలకంటే అధ్వాన్నంగా ఉంది. అన్నదాత అనిపించుకున్న రైతు పరిస్థితి ప్రస్తుతం అడుక్కునే వానికన్నా నికృష్టంగా ఉంది. అటువంటి రైతుల ఉత్పత్తులకు కనీస మద్ధతు ధర అయినా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.గడ్డెన్న (మథోల్)ః అధ్యక్షా, ఒకనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణంగా పేరు పొందింది. అటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు రైతుల పరిస్థితి ఏవిధంగా ఉందో ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు పూర్తిగా వివరించారు. నేను వారి మాటలను పూర్తిగా ఏకీభవిస్తూ ఒకటి రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. నేడు రైతులు వడ్లు తదితర తమ ఉత్పత్తులను అమ్మడానికి వెళితే శాంపిల్ చూసిన తరువాత వడ్లు కొనడానికి నెల రోజుల నుండి 40 రోజుల వరకు టైమ్ ఇచ్చి అప్పుడు

రమ్మంటున్నారు. దీనల్ల అనవసర కాలయాపన జరిగి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అట్లు కాకుండా కేవలం రెండు, మూడు రోజుల లోపల వాటిని కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఒకవైపు కరెంట్ డిపార్ట్‌మెంట్ వారు వచ్చి రైతులకు సంబంధించిన కరెంట్ మొత్తం కోత పెడుతున్నారు. తిరిగి కరెంట్ పొందడానికి చెల్లించవలసిన డబ్బు కూడా రైతు దగ్గర లేని పరిస్థితి ఉంది. ఈనాడు 20, 30 ఎకరాలున్న రైతుకు సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుందో సరియైన సర్వే చేసి ఖచ్చితంగా నిర్థారించవలసిన అవసరముంది. ఈనాడు నాలుగవ తరగతి ఉద్యోగి నెలకు నాలుగైదు వేల చొప్పున సంపాదిస్తున్నాడు. ఈ డబ్బు కూడా తక్కువే. అయినప్పటికీ 20, 30 ఎకరాల రైతుకు సంవత్సరానికి కనీసం రు.50 వేల ఆదాయం కూడా రావడం లేదు. ఇక్కడ ఉన్న వారందరిలో 90 శాతం రైతు కుటుంబాల నుండి వచ్చిన వారమే. గౌ.ముఖ్యమంత్రి గారు కూడా రైతు బిడ్డనే కనుక కనీసం వారైనా ఈనాడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఆ రైతుల నుండి మంచిపేరు పొందాలని ఆశిస్తున్నాను. అందుకే ఈనాడు20, 30 ఎకరాల రైతుకు సంవత్సరానికి కనీసం ఎంత ఆదాయం వస్తుందో సర్వే చేయించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

కాబట్టి అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారు కూడా ఒక రైతు కుటుంబం నుండే వచ్చారు. ఆయనకు రైతుల కష్టాలు తెలుసు.

మ 2.20

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా ఆదర్శవంతమైన రైతు బిడ్డ. అయితే రైతు బిడ్డ అయిన ముఖ్యమంత్రిగారు, ఆయన కాలంలో తోటి రైతులు ఎన్ని బాధలు పడ్డారనే విషయానికి సంబంధించి ఒక చరిత్ర సృష్టించుకోవాలని ప్రార్థిస్తున్నాను. రైతుల పరిస్థితిని బాగు చేయవలసిన బాధ్యత ఆయన మీదే వుంది. ఒక రైతు సంవత్సరానికి ఎంత సంపాదిస్తున్నాడనే దానిపై సర్వే చేసి పరిస్థితులను సరిదిద్దాలని కాంక్షిస్తున్నాను. ఆపద్బంధువు స్కీమును వారికి వర్తింపజేస్తున్నామా అంటే అదీ చేయడం లేదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, Proof of pudding lies in eating అని అంటారు. కోడెల శివప్రసాద్‌గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు చాలా చాలా కష్టపడుతున్నారని అన్నారు. మాకు అభ్యంతరం లేదు, ఆయన కష్టపడ వలసిందే. రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని అంటున్నారు. ఆయన ఎంత ఎక్కువ కష్టపడితే అన్ని ఎక్కువ కష్టాలు ప్రజలకు వస్తాయని మా బాధ . ఆయన తక్కువ కష్టపడితే తక్కువ ఇబ్బందులు వస్తాయి. ఆయన గారికి రైతుల సమస్యల పట్ల ఎంత ఆసక్తి వుందనే విషయాన్ని గడచిన రెండు గంటల నుంచి ఈ సభ, రాష్ట్ర ప్రజలు చూశారు, దాని గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అసలు ముఖ్యమంత్రిగారికి వ్యవసాయం, సేద్యపు నీరు గురించి ఇంట్రస్ట్ వుంటే ఈ పరిస్థితి ఈ రాష్ట్రంలో వుండేదే కాదు. మిగిలిన రాష్ట్రాల కంటె ఈ రాష్ట్రంలో కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పెరిగిందని ప్రభుత్వం వైపు నుంచి వడ్డే శోభనాద్రీశ్వర రావుగారు ఒప్పుకున్నారు. I am thankful to him.

అన్నిటికంటె ముఖ్యంగా కాటన్, గ్రౌండ్‌నట్ ఈ రెండు పంటలకు సంబంధించి రైతులు విపరీతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ రెండు పంటలకు ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న ధరలు సరిపోవడం లేదు, మేలైన ధరలు ఇవ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమైనా వుందా? గ్రౌండ్‌నట్‌కు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ రూ.1350 వుంది. దాన్ని కనీసం రూ.1600 లకు పెంచే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి వుందా? మీ గవర్నమెంటు లెక్కల ప్రకారమే కాస్ట్ ఆఫ్ కల్టివేషనే రూ.1400 వస్తోంది. కాబట్టి దాని కంటె కనీసం రూ.200 ఎక్కువ వుండవలసిన అవసరం వుందా? లేదా? ధరను ఎక్కువ చేసే పని చేస్తారా? లేదా? కాటన్‌కు సంబంధించి మాగ్జిమమ్ ప్రైస్ ఇక్కడ రూ. 1800 వుంది. ప్రక్కన వున్న మహారాష్ట్ర, కర్ణాటకలలో రూ. 2300 వస్తోంది. డిఫరెన్స్

అమౌంట్ రూ. 500 లను అక్కడ ప్రభుత్వాలు భరిస్తున్నాయి. అదే పద్ధతిలో మీరు చేస్తారా? లేదా? నేను చాలా స్పెసిఫిక్ క్వశ్చన్స్ అడుగుతున్నాను, వాటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

20లక్షల టన్నుల బియ్యాన్ని ఎక్స్‌పోర్ట్ చేసే విషయం గురించి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు కూడా ఇచ్చారు. అందులో పది శాతం అంటే 1.8లక్షల టన్నులు కూడా ఎక్స్‌పోర్ట్ జరుగలేదు. 20లక్షల టన్నుల బియ్యాన్ని ఎక్స్‌పోర్ట్ చేస్తే సెంట్రల్ గవర్నమెంటు నుంచి సబ్సిడీ క్రింద రూ.700కోట్లు వచ్చే అవకాశం వుంది. కాని మనం చేయలేదు కాబట్టి కేవలం రూ.65కోట్లు మాత్రమే వాడుకోగలిగాము. ఈ విషయంపై ఏమైనా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారా?

ఇకపోతే షుగర్‌కేన్ కు బోధన్‌లో మాగ్జిమమ్ రూ.700 కూడా రావడం లేదు. అక్కడి కి 20 కిలో మీటర్ల దూరంలో వున్న మహారాష్ట్రలో రూ. 1300 వస్తోంది. కాబట్టి చెరకుకు బెటర్ ప్రైస్ ఇవ్వడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? ఇంతకు ముందు దివాకర్ రెడ్డి గారు చెప్పినట్లు సీజన్ చివరలో కురిసిన అధిక వర్షాల మూలంగా శనగకాయల్లో విత్తన శాతం 68శాతం మాత్రమే వుంది. 65, 60,55,50 శాతం కూడా వుంది కొన్ని చోట్ల . విత్తనం శాతం తక్కువగా వుంది కాబట్టి తిరస్కరించకుండా అంతో ఇంతో రేటు తగ్గించి వాటిని కూడా ఆయిల్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే ఏర్పాటు చేస్తారా? లేదా? ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్న రైతుల పంపుసెట్లు, మోటార్లు కరెంటు వాళ్లు ఎత్తుకుని పోతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం . రైతుల పరిస్థితి సరిగా లేదు కాబట్టి వారికి చెందిన కరెంటు బకాయిలను ఎత్తేసే కార్యక్రమం చేస్తారా? లేదా? రైతులకు ఉచిత కరెంటును ఇచ్చే విషయం ఇప్పటికైనా ఒప్పుకుంటారా? లేదా? ఈ ఏడు క్వశ్చన్స్‌కు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఎఫ్‌సిఐ, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ వారు తక్కువగా కొంటున్నారన్నారు. ఇంటర్‌వెన్షన్ ప్రోగ్రాం తప్పితే , మొత్తం కొనడం మొదలు పెడితే మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కంటె ఎక్కువ ఇచ్చే అవకాశం లేదు. ఫైన్ వెరైటీస్, గ్రేడ్ వెరైటీస్‌ను మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కన్నా ఇరవై, ముప్పై ఎక్కువే ఇచ్చి మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఎఫ్‌సిఐ గాని, సివిల్ సప్లైస్ గాని మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కన్నా ఎక్కువ ఇచ్చి కొనడానికి అవకాశం లేదు. ఫైన్, గ్రేడ్ వెరైటీస్ కు అయితే మార్కెట్‌లో ఎక్కువ ధర లభ్యం అవుతోంది.

రబీలో వేసే ఐఆర్-64 గురించి చెప్పారు. అది వేస్తే మీరు చెప్పినట్లుగా నూకలు అవుతాయి. మనం పండించిన బియ్యాన్ని, ధాన్యాన్ని మనం తినం . ఎక్స్‌పోర్ట్ చేయాలని, అవుట్‌సైడ్ అమ్మాలని అంటున్నారు. మనం పండించిన ధాన్యాన్ని మనమే తినకుంటే, అవతలివాళ్లు ఎలా తింటారండీ? బాయిలర్ వెరైటీని తినే వాళ్లు ఎవరున్నారు? ఇంతకు ముందు అయితే కేరళకు, తమిళనాడుకు పంపేవాళ్లం . బ్రహ్మాండంగా ఉపయోగం వుండేది, మంచి రేటు వచ్చేది. ఇప్పుడు వాళ్లకు కూడా సర్‌ప్లస్‌గా అయింది. మన దగ్గర వాళ్లు కొనే పరిస్థితుల్లో లేరు. వాటిని మనం తినం, అందుకే రేటు తగ్గుతోంది. ఫైన్ వెరైటీ, గ్రేడ్ రకాలను వేయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశాం, దానివల్ల వాళ్లకు మంచిది, మనకూ మంచిది. రేట్లు రాకపోతే రైతు బాధపడడం, గవర్నమెంటు సబ్సిడీ ఇవ్వాలంటారు, గవర్నమెంటు మాత్రం ఎంత కాలం సబ్సిడీ ఇస్తుంది? ఈ విషయాన్ని ఆలోచించాలి, రైతుకు ప్రత్యామ్నాయంగా ఏదైనా చేయవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

గ్రౌండ్‌నట్ గురించి దివాకర్ రెడ్డిగారు కొన్ని గైడ్‌లైన్స్ చెప్పారు. ఒకప్పుడు షెల్లింగ్ శాతం 70 వుంటేనే కొన్నారు. కాని అంత రావడం లేదు, తక్కువ వచ్చినా కొనమని రైతాంగం కోరితే 68శాతం వున్నా కొనాలని ట్రేడర్స్‌ను ఒప్పించడం జరిగింది. ఇప్పుడు అది కూడా రావడం లేదంటున్నారు. ఒక్క కర్నూలు తప్ప కడప తదితర ప్రాంతాలలో 65 నుంచి 68 శాతం షెల్లింగ్

వస్తున్న పరిస్థితులు ఎక్కువగా వున్నాయి. నిన్న నాఫెడ్ కమిటీ వారు వచ్చారు. 65శాతం షెల్లింగ్ వున్నా కొనాలని వారిని ఒప్పించడం జరుగుతోంది. దానివల్ల రైతాంగానికి లాభం చేకూరుతుంది.

గౌరవ సభ్యులు గడ్డన్న గారు మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని మార్కెట్‌లోకి తెచ్చిన వెంటనే కొనడం లేదని, అదేవిధంగా డబ్బులు కూడా వెంటనే ఇవ్వడం లేదని చెప్పారు. రైతు మార్కెట్‌లోకి ధాన్యాన్ని తెచ్చిన 48 గంటలలోపు కొనుగోలు చేయాలి, అదే విధంగా కొన్న తర్వాత 24గంటలలో వారికి డబ్బులు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు మేము ఇవ్వడం జరిగింది. ఇటువంటి సంఘటనలు నేను సిద్ధిపేటలో గమనించాను.

మ. 2.30

వార్నింగ్ ఇచ్చి చర్య తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రం గురించి ఇన్ని విమర్శలు చేశారు. తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, కేరళలలో చూశాము. కేరళలో తప్ప ఇతర రాష్ట్రాలలో మన రాష్ట్రంలో ఇచ్చే ధర కంటే , ఎమ్ఎస్‌పి కంటే తక్కువ ధరకు కొంటున్నారు. మనం చాలా నష్టాన్ని భరిస్తున్నాము. రాజశేఖర్ రెడ్డిగారు 50 లేక 60 అయినా ఒప్పుకోండి అని అన్నారు. ఎమ్ఎస్‌పి గైడ్‌లైన్స్ ఫిక్స్ చేసేటప్పుడు శ్రమను, కన్స్యూమర్ ఇంట్రస్టును దృష్టిలో పెట్టుకొని ఫిక్స్ చేస్తారు. 50 శాతం సెల్లింగ్ ప్రైస్‌వి కొంటే నూనె వస్తుందా? మీరే ఆలోచించి చెప్పండి. ఎమ్ఎస్‌పి కంటే మంచి రేటు వస్తే మనకు సంతోషం . రైతు దోపిడీకి, నష్టానికి గురి కాకుండా పంటను సరిగా అమ్మేట్టు చేయాలని చూస్తున్నాము.

(అంతరాయం )

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా, షుగర్‌కేన్ గురించి మీఅందరికీ తెలుసు. హైకోర్టు తీర్పువల్ల అడ్వయిజరీ ప్రైస్ ఇవ్వడానికి అడ్డంకి ఏర్పడింది. మన ప్రక్కనున్న కర్నాటకలో 98-99 నుండి స్టేట్ అడ్వయిజరీ ప్రైస్ అండ్ ఫ్యాక్టరీ రైతులు పరస్పరం చర్చించుకొని వారంతా ఒక అంగీకారం ప్రకారం చేస్తారు. అక్కడ రు.812 ఉంటే ఇక్కడ రు.804 సగటున వచ్చింది. ఈ సంవత్సరం కోర్టు తీర్పు వల్ల రైతుకు మంచి ధర లభించడానికి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మొత్తం షుగర్‌కేన్ పర్చేజెస్ టాక్సు పన్నులో రు.60లు మొత్తం , ప్రభుత్వం ఒక రూపాయి కుండా ఉంచుకోకుండా రైతులకు ఇవ్వడం జరుగుతుంది. శివప్రసాదుగారు చెప్పినట్లుగా ఒక్క షుగర్‌కేన్‌లో రు.36కోట్లు అదనపు ధర రూపంలో చెల్లించడానికి చర్య తీసుకుంటున్నాము. మహారాష్ట్రలో స్టేట్ అడ్వయిజరీ ప్రైస్ ఉండదు. అక్కడ వేరే సిస్టమ్ ఉంది. మినిమమ్ ప్రైస్ ఇచ్చి, మధ్యలో, లాస్ట్‌లో ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తారు. ఆ విధంగా ఎక్కువ తక్కువలుంటాయి. కాని మన రాష్ట్రంలో మాగ్జిమమ్ రైతుల ప్రయోజనాలు కాపాడాలని చూస్తున్నాము.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, అనంతపురంలో ఉన్న రైతులు గ్రౌండ్‌నట్ విషయంలో ఏ రేటైనా రాజీ పడే పరిస్థితిలో ఉన్నారు. లాస్ట్ ఇయర్ 75 నుండి, ఈ సంవత్సరం 65కు వచ్చారు. రైతు సోదరునికి నష్టం లేకుండా తక్కువ రేటు ఇచ్చినా ఎంతకో అంతకు కొనుక్కుంటే, రు.500 లేక రు.600 ల భారం తగ్గించిన వారౌతారు. నష్టం రాకుండా మాకు పండిన పంటను కొనండి. కొనకుంటే దిబ్బలో వేయవలసి వస్తుంది. ప్రత్యేకంగా అనంతపురంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా వచ్చిన గ్రౌండ్‌నట్‌ను కొనే పరిస్థితి చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ అఖిల పక్ష రైతు నాయకులను నిన్న మంత్రిగారు పిలిచారు. దివాకర్ రెడ్డిగారు చెప్పిన విషయానికి సంబంధించి ధర విషయంలో ఏమైనా చేయండి. తక్కువ చేయకపోతే వారు అమ్ముకోలేక చాలా ఇబ్బందులు పడతారు. అందువల్ల వారు ఇబ్బందులకు గురి కాకుండా దానిని కొనే ఏర్పాటు చేయండి.

డా.కోడెల శివ ప్రసాదరావు ః 65 శాతం కమిటీ ఆమోదించిన తరువాత ఆ పరిధిలోకి ఎంత వస్తుందో చూసి, మిగిలిన దానిని తరువాత పరిశీలిస్తాము. రైతుకు మంచి జరిగితే మాకంటే ముందుండే వారెవరూ లేరని తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఎన్ని రకాలుగా చెప్పినా కనీస మద్దతు ధర పెంచే విషయంలో ప్రభుత్వం ఏ కొంచెం కూడా పెంచడానికి ప్రయత్నం చేయడం లేదు. వారికి కనీస మద్ధతు ధరను ఇవ్వడానికి కూడా ప్రయత్నం చేయండ ం లేదు. దీనికి నిరసనగా ఎక్స్‌టెన్షన్ వర్క్ ఏ కొంచెం కూడా పెంచే ప్రయత్నం చేయనందున, రాష్ట్రంలో ప్రొడక్టివిటీ పూర్తిగా తగ్గడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కారణం అవుతున్నందున, 20 లక్షల టన్నులు ఎక్స్‌పోర్టు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌పోర్ట్ చేయకుండా ఉన్నందుకు నిరసనగా , ఇన్ని రకాలుగా రైతులు ఇబ్బందులు పడుతుంటే, కరెంటు బకాయిలను మాఫీ చేయకుండా కరెంటు దాడులకు దిగుతున్నదానికి నిరసనగా, అటువంటి పరిస్థితులలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే పరిస్థితి ఏర్పాటు చేయనందున నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసు సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ విషయమై ప్రభుత్వం వైపు నుంచి ఆలోచించాలని కోరుతున్నాను. పంట నష్టం జరిగింది. సెప్టెంబరు మాసంలో దాని విషయం ఏది లేదు. మంత్రిగారు డాక్టరు అన్ని విషయాలు తెలుసు. జ్వరం బాగా వస్తే తలనొప్పి వస్తుంది, రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నాడు. 95 నుండి విద్యుత్ హెచ్‌పి రు.5000లు వసూలు చేశారు. త్రీ హెచ్‌పి మోటరుకు రు.3,800 లపైన ఇచ్చారు. కనీస మద్దతు ధర రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మంత్రిగారు అది చేస్తున్నాము, ఇది చేస్తున్నామంటే ఎలా? గవర్నమెంట్ రిలేటెడ్ సమస్యలున్నాయి. రైతుకు గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడం వల్ల , దాని గురించి ఎంత చెప్పినా పెడ చెవినపెడుతున్నందున వాటన్నిటికి నిరసనగా మా పార్టీ వారము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎమ్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 AM on Monday, the 24th December, 2001.

(The House then adjourned at 2.38 PM to meet again at 8.30 AM on Monday,the 24th December, 2001.)